

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :112 గురువారం , ఆగష్టు 07, 2025, పేజీలు -20 వెల :5/-


## బిసి రిజర్వేషన్లపై మోకెందుకు కక్ష

- తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఆగస్ట్6: బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని.ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన - మిగతా2లో

## ఫ్రాన్స్‌లో కార్చిచ్చు



-ఇద్దరు వ్యక్తులు మంటల్లో గాయపడ్డారు.

## RBI వడ్డీరేట్లు యథాతథం



హైదరాబాద్: RBI వడ్డీరేట్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీరేట్లను యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. ఈమేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ద్రవ్యోల్బణం అంచనాలకు మించి తగ్గినప్పటికీ.. అమెరికా టారిఫ్‌లపై అనిశ్చితులు ఇంకా తొలగలేదని ఆర్‌బీఐ గవర్నర్ ఈసందర్భంగా పేర్కొన్నారు. అందువల్ల రెపో రేటును యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇక, స్థిర విధాన వైఖరిని కమిటీ మరింత కాలం కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు.



## 14 మంది తమిళనాడు జాలర్లను అరెస్ట్ చేసిన శ్రీలంక నేవీ

-శ్రీలంక చెరలో 68 మంది భారత జాలర్లు, 235 పడవలు

## బిసి బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

-ఎక్స్ వేదికగా రాహుల్ వెల్లడి



న్యూఢిలీ,ఆగస్ట్6: కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో డికె శివకుమార్

2లో



-మర్యాదపూర్వకంగా కలిసిన రాజగోపాల్

## ఉపాధి హామీకి నిధులు పెంచాలి

వివరాలు2లో

## నాపై వచ్చే రాజకీయ విమర్శలను పట్టించుకోను

-చిరంజీవి-



2

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి ఈసీకి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు6 : బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. - మిగతా2లో




## బీసీల రిజర్వేషన్ల బిల్లును సాధించి తీరుతాం

: సీఎం రేవంత్



న్యూఢిల్లీ, ఆగస్టు6 : బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించటానికి ఇండియా కూటమి కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అంత కదం తొక్కారు. ఈ మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలుకు ధర్నా చేపట్టారు. బీసీ రిజర్వేషన్లు ఇచ్చే వరకు వదలము అని నినదాలు చేశారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి.. రాష్ట్రపతికి పంపినట్లు తెలిపారు. ఇంతవరకు రాష్ట్రపతి బిల్లును ఆమోదించలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇండియా కూటమి మద్దుతు ఇస్తుందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతిని అపాయింట్‌మెంట్ అడిగాం.. కానీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ తరహాలో దేశంలోనూ జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని మోదీ, అమిత్‌షా చెప్పి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ధర్నా చేస్తున్నా కేంద్రానికి కనువిప్పు కలగడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధాని చేసి రిజర్వేషన్లు సాధించుకుంటామని ప్రతిఘటించారు. రిజర్వేషన్లు ముస్లింల కోసం కాదు.. బలహీన వర్గాల కోసం ఆయన స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని రేవంత్ రెడ్డి విమర్శించారు.

## బాంబే హైకోర్టు జడ్జీగా బీజేపీ అధికార ప్రతినిధి



హైదరాబాద్: బాంబే హైకోర్టు జడ్జీగా బీజేపీ అధికార ప్రతినిధిగా పనిచేసిన లాయర్ ఆర్తీ సాథేను నియమించడం పట్ల కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ) నేతలు అభ్యంతరం తెలిపారు. మహారాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధిగా ఆమె పనిచేసిన నేపథ్యంలో, ఆమెను జడ్జీగా నియమించడంమ వల్ల న్యాయవ్యవస్థ నిష్పాక్షితపై ప్రభావం చూపుతుందని వారు పేర్కొన్నారు. 'బీజేపీ అధికార ప్రతినిధిగా పనిచేసిన వ్యక్తి న్యాయమూర్తి అయితే, ప్రజలకు న్యాయం జరుగుతుందా? రాజ్యాంగ పరిరక్షణ జరుగుతుందా?' అని సీఎల్పీ నేత విజయ్ వాడెట్టివర్ ప్రశ్నించారు. ఆమె పదోన్నతి న్యాయవ్యవస్థ నిష్పాక్షితపై ప్రభావం చూపుతుందని ఎన్సీపీ (ఎస్పీ) ఎంఎల్ఏ రోహిత్ పవార్ పేర్కొన్నారు. కాగా, విపక్షాల విమర్శలను అర్థం లేనివిగా పేర్కొన్న బీజేపీ చీఫ్ కేశవ్ ఉపాధ్యాయ్.. ఆమె గత ఏడాదే పార్టీకి రాజీనామా చేశారని తెలిపారు.

## సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన

తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు

హైదరాబాద్,ఆగస్ట్6: అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటు-ంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు-డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.

## పెళ్లైన ఐదునెలలకే నవ వధువు ఆత్మహత్య

న్యూఢిల్లీ, ఆగస్టు6: కోటి ఆశలతో అత్తింట్లో అడుగుపెట్టిన ఓ మహిళ.. పెళ్లైన ఐదు నెలలకే తనువు చాలించింది. భర్త వేధింపులు తాళలేక బలవన్మరణానికి పాల్పడింది. అయితే, భర్త మాత్రం తన భార్య ఆత్మహత్య చేసుకుందని చెప్తుండగా.. యువతి కుటుంబం మాత్రం కట్నం కోసం తమ బిడ్డను హింసించి హత్య చేశారని ఆరోపిస్తున్నారు. - మిగతా2లో

## ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

-ఆగస్టు 31 నుంచి రెండ్రోజుల పర్యటన



న్యూఢిల్లీ,ఆగస్ట్6: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళు తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## ధరాలీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



- మిగతా2లో

## పంద్రాగస్టు తర్వాత అసెంబ్లీ సమావేశాలు!

-మాగంటి గోపినాథ్‌కు సంతాపం

-'కాళేశ్వరం' నివేదికపై చర్చ, చర్యలే ప్రధాన చర్చనీయాంశం



# ఫ్రాన్స్‌లో కార్చిచ్చు

హైదరాబాద్:
కార్చిచ్చు యూరప్ దేశాల్లో అలజడి సృష్టించింది. గిఫోర్టు అనే కార్చిచ్చు శరవేగంగా విస్తరిస్తూ యూఎస్‌ను బెంబేలెత్తిస్తుంది. తాజాగాదక్షిణ ఫ్రాన్స్‌లోని స్పానిష్ సరిహద్దుకు సమీపంలోని ఆడ్ ప్రాంతంలో జరిగిన కార్చిచ్చు దాదాపు 4,500 హెక్టార్ల (11,100 ఎకరాలు) అడవిని దగ్ధం చేసిందని మంగళవారం ఆలస్యంగా అగ్నిమాపక దళం తెలిపింది. వందలాది మంది అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. 1,250 మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారని పౌర రక్షణ సంస్థ ప్రతినిధి కల్నల్ అలెగ్జాండర్ జౌసార్డ్ మీడియాకి తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఎక్స్ లో ఈ ఘటనపై స్పందించారు. మంటలు పెరుగుతున్నాయని, అదుపు చేసేందుకు దేశంలోని అన్ని వనరులను సమీకరించామని ఆయన తెలిపారు. ఇద్దరు వ్యక్తులు మంటల్లో గాయపడ్డారు. వారిలో ఒకరి ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉఉందని ఆడ్ డిప్యూటీ ప్రిఫెక్ట్ లూసీ రోసెచ్ మీడియాకి తెలిపారు.

## 14 మంది తమిళనాడు జాలర్లను అరెస్ట్ చేసిన శ్రీలంక నేవీ

హైదరాబాద్:
భారత మత్స్యకారుల పట్ల శ్రీలంక నేవీ మరోసారి కఠినంగా వ్యవహరించింది. అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ దాటి తమ జలాల్లో చేపలు పడుతున్నారనే ఆరోపణలతో తమిళనాడుకు చెందిన 14 మంది జాలర్లను అదుపులోకి తీసుకుంది. సోమవారం రాత్రి శ్రీలంక ఉత్తర ప్రావిన్స్‌లోని మన్నార్ సమీపంలో ఈ ఘటన జరిగింది. జాలర్లతో పాటు వారి రెండు మర పడవలను కూడా శ్రీలంక అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రామేశ్వరం, పాంబన్‌కు చెందిన ఈ మత్స్యకారులను అరెస్ట్ చేసిన అనంతరం మన్నార్‌లోని ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించారు. చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు అక్కడి అధికారులు తెలిపారు. విదేశీ పడవల అక్రమ చొరబాట్లను అడ్డుకునేందుకే నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నామని, స్థానిక మత్స్యకారుల జీవనోపాధిని కాపాడటానికే ఈ చర్యలు తీసుకుంటున్నామని శ్రీలంక నేవీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ ఘటనపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. జాలర్లను, వారి పడవలను తక్షణమే విడిపించేందుకు దౌత్య మార్గాల ద్వారా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు లేఖ రాశారు. ఈ సమస్య పదేపదే పునరావృతం అవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం శ్రీలంక చెరలో 68 మంది భారత జాలర్లు, 235 పడవలు ఉన్నాయని స్టాలిన్ తన లేఖలో గుర్తుచేశారు. 2025 జనవరి నుంచి ఇప్పటివరకు 185 మంది భారత జాలర్లను శ్రీలంక అరెస్ట్ చేసిందని, 25 పడవలను స్వాధీనం చేసుకుందని సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. అరెస్ట్ అయిన జాలర్లను వెంటనే విడుదల చేయాలని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తమిళనాడు మత్స్యకార సంఘాలు కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

## నాపై వచ్చే రాజకీయ విమర్శలను పట్టించుకోను: చిరంజీవి

హైదరాబాద్:
తాను రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నానని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. అయినప్పటికీ.. కొంతమంది నేతలను తనను విమర్శిస్తూనే ఉంటారని, సోషల్‌మీడియాలో తనపై అవాకులు చవాకులు పేలుస్తుంటారని అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఫీనిక్స్ ఫౌండేషన్ నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా వచ్చే విమర్శలపై తాను పెద్దగా స్పందించను అని తేల్చి చెప్పారు. తాను చేసిన సేవా కార్యక్రమాలు, పంచిన ప్రేమాభిమానాలే తనకు రక్షణ అని అన్నారు. "నేను మాట్లాడక్కర్లేదు.. నేను చేసిన మంచే మాట్లాడుతుంది. నాపై ఓ నేత విమర్శలు చేస్తే రాజమండ్రిలో ఓ మహిళ అడ్డుకొని నిలదీసింది. నాపై చెడు రాతలు, మాటలకు నేను చేసే మంచే సమాధానం. మంచి చేస్తూ.. మంచి చేసే తమ్ముళ్లకు సహకారించడమే నాకు తెలుసు" అని చిరంజీవి అన్నారు. చిరంజీవి (%జఫ్త్రఉతీఖఅయవవజఱ%) ప్రస్తుతం 'విశ్వంభర' అనే సినిమా చేస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. ఫాంటసీ యాక్షన్ చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమాకి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో యువి క్రియేషన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తుంది.

# హైదరాబాద్‌లో డికె శివకుమార్

-మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్,ఆగస్ట్6:
కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని-కై-నా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ- ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గురువారం డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు- సమాచారం.

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి : ఈసీకి సుప్రీం ఆదేశం

-మొదటిపేజీ తరువాయి
బిహార్‌లో చేపట్టిన ఎస్‌ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.ం

## భీమారం లో తెలంగాణ సిద్ధార్థ కర్త జయంతి వేడుకలు



భీమారం ఆగస్టు 6 తెలంగాణ పత్రిక:
భీమారం మండల కేంద్రం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఎంపీ ఓ సతీష్ రెడ్డి ఎంపీడీవో మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలు లో గ్రామపంచాయతీ మరియు మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లపై మోడీకెందుకు కక్ష

-మొదటిపేజీ తరువాయి
బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు.



మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు



రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు- ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

## ధరాలీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

-మొదటిపేజీ తరువాయి
న్యూఢిల్లీ, ఆగస్టు6 :
ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలీ గ్రామంలో సంభవించిన జలప్రళయంలో ఇండ్లకు ఇండ్లే కొట్టుకుపోయాయి. ఆ ఇండ్ల స్థానంలో భారీగా బురద పేరుకుపోయింది. ప్రళయంలో ఇప్పటికే నలుగురు మరణించారు. దాదాపు 60 మంది గల్లంతయ్యారు. దాంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ఇండియన్ ఆర్మీ గాలిస్తోంది. మంగళవారం క్లౌడ్‌బస్ట్ కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగింది. దాంతో నది పక్కనే ఉన్న ధరాలీ గ్రామాన్ని వరద ముంచెత్తింది. అకస్మాత్తుగా వచ్చిన వరదతో ఆ గ్రామంలో ఇళ్లకుఇళ్లే కొట్టుకుపోయాయి. పలు ఇళ్లను బురద కప్పేసింది. భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తువల్ల ధరాలీ గ్రామానికి చెందిన దాదాపు 60 మంది గల్లంతయ్యారు. నలుగురు మృతిచెందారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. బుధవారం కూడా రెస్క్యూ టీమ్స్ గాలింపులు కొనసాగిస్తున్నాయి.

## పెళ్లైన ఐదునెలలకే నవ వధువు ఆత్మహత్య

-మొదటిపేజీ తరువాయి
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్నోకు చెందిన అనురాగ్ సింగ్ హాంకాంగ్‌కు చెందిన షిప్ మేనేజ్‌మెంట్ సంస్థలో సెకండ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి మధు (32) అనే మహిళతో ఈ ఏడాది ఫిబ్రవరి 25న వివాహం జరిగింది. అయితే, వివాహం సమయంలో రూ.15 లక్షలు కట్నం డిమాండ్ చేసినట్లు యువతి తల్లిదండ్రులు ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా యువతి ఫ్యామిలీ చూపించింది. పెళ్లి సమయంలో రూ.5 లక్షలు ఇవ్వగలిగినట్లు చెప్పారు. అయితే, పెళ్లైన తర్వాత అనురాగ్ తనకు కట్నం కోసం పదేపదే ఫోన్ చేసి ఒత్తిడి చేశాడని మధు తండ్రి ఫతే బహదూర్ సింగ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెళ్లైన నెలలోపే తొలిసారి తన కూతురు మధుపై అల్లుడు అనురాగ్ దాడి చేశాడని, దీంతో ఆమె పుట్టింటికి తిరిగి వచ్చినట్లు చెప్పారు. అడిగిన కట్నం చెల్లించామని.. దీంతో బిడ్డను తిరిగి తీసుకెళ్లినట్లు వివరించారు. అయితే, తన కూతురిని హింసించడం మాత్రం ఆపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు అనురాగ్ వేరే అమ్మాయితో వివాహేతర సంబంధంలో ఉన్నాడని ఆరోపించారు. ఇటీవలే ఓ హోటల్‌లో తన మాజీ ప్రియురాలితో ఓ రాత్రి గడిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జులై 31న హోటల్ బుకింగ్‌కు సంబంధించిన వివరాలను కూడా ఫిర్యాదులో పంచుకున్నారు. ఆగస్టు 3 ఆదివారం నాడు అనురాగ్ తనపై దాడి చేసినట్లు మధు తన అక్క ప్రియతో చెప్పినట్లు యువతి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురు గర్భవతి అని, తనను కడుపు తీయించుకోమని ఒత్తిడి చేసినట్లు చెప్పారు. 'ఆగస్టు 4న సాయంత్రం 4:32 గంటలకు అతను ఫోన్ చేసి నా కూతురు ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని చెప్పాడు. అతడే నా కూతురిని చంపాడని నేను అనుకుంటున్నాను' అని మధు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు మధు అక్క ప్రియ మాట్లాడుతూ.. 'నా చెల్లి చాలా లైవ్‌లీ పర్సన్. కానీ అనురాగ్ మాత్రం ఆమె ఎవరితోనూ మాట్లాడటం ఇష్టపడేవాడు కాదు. స్నేహితులతో కూడా మాట్లాడనిచ్చే వాడు కాదు. ఆఖరికి మాతో కూడా మాట్లాడొద్దని చెప్పేవాడు. అతను ఊర్లో లేనప్పుడు మాత్రమే మేము మాట్లాడుకునే వాళ్లం. ఆమె ఫోన్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసేవాడు. ఎటువంటి కారణం లేకుండానే మా చెల్లిని కొట్టేవాడు. తనతో కలిసి డ్రింక్ చేయమని ఒత్తిడి తెచ్చేవాడు. చివరి సారిగా తనతో మాట్లాడినప్పుడు.. అనురాగ్ కొట్టినట్లు చెప్పింది. అప్పుడు తనని ఇంటికి తీసుకురావాలని అనుకున్నాను. కానీ మళ్లీ గొడవ జరుగుతుందనే భయంతో ఆగిపోయాను' అంటూ చెప్పుకొచ్చింది.

# ఉపాధి హామీకి నిధులు పెంచాలి

-మొదటిపేజీ తరువాయి
-కేంద్ర నిధుల కోతలతో గ్రామీణాభివృద్ధికి ఆటంకం
-కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో
-మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకం

హైదరాబాద్
ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) డిమాండ్ చేశారు. కేంద్రమిచ్చే నిధుల్లో కోత పెట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నదని ఎత్తిచూపారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శాఖపరమైన అంశాలపై మంత్రులు చర్చించారు. తెలంగాణకు గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నిధులను పెంచాలని సీతక్క విజ్ఞప్తి చేశారు. గతేడాది కేంద్రం తెలంగాణకు 12 కోట్ల పని దినాలు మంజూరు చేసిందనీ, ఈ ఏడాది 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేసిందని ఎత్తిచూపారు. దీనివల్ల కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదముందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తదనంతరం ఉపాధి హామీ చట్టంపై ఆంక్షలు విధించకుండా నిధులు పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. సీతక్క విజ్ఞప్తికి కేంద్ర మంత్రి పి.చంద్రశేఖర్ సానుకూలంగా స్పందిస్తూ న్యాయం చేసేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

## పంద్రాగస్టు తర్వాత అసెంబ్లీ సమావేశాలు!

-మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈనెల మూడో వారంలో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సాధారణంగా వర్షాకాల సమావేశాలను నిర్వహించాల్సి ఉంది. పంద్రాగస్టు తర్వాత ఎప్పుడైనా అసెంబ్లీ, మండలి భేటి జరగనుంది. ఇందుకోసం ప్రభుత్వంలో సమాలోచనలు సాగుతున్నాయి. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభాపతి జి ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, అసెంబ్లీ కార్యదర్శి సిహెచ్.నరసింహచార్యులు మధ్య అసెంబ్లీ సమావేశాల విషయంలో చర్చలు సాగుతున్నట్టు తెలిసింది. వర్షాకాల సమావేశాలకు సంబంధించిన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వ అవసరాలు, భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించి మండలి చైర్మెన్, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి తరచూ అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. పోలీసు అధికారులతోనూ మంతనాలు జరుపుతున్నట్టు సమాచారం. ఇదిలావుండగా జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఇటీవల మరణించిన నేపథ్యంలో సంతాప తీర్మానం పెట్టనున్నారు. తొలి రోజు సంతాపం తర్వాత సభ వాయిదా పడనుంది. అనంతరం ప్రధానంగా కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీ, మండలిలో చర్చకు పెట్టాలని సర్కారు భావిస్తున్నది. పంద్రాగస్టు తర్వాత జరిగే ఈ సమావేశాలు మొత్తం వారం రోజులలోపే ఉంటాయని సమాచారం. ఈనెల మూడో వారంలో అసెంబ్లీ భేటీ ఉండొచ్చని శాసనసభవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మూడు నుంచి ఐదు రోజుల పాటు సమావేశాలు నిర్వహించే అవకాశాలు లేకపోలేదు. ఈనెల 18న సమావేశాలు ప్రారంభించనున్నట్టు తెలిసింది. సభా సలహామండలి(బీఏసీ) నిర్ణయం మేరకు సభ ఎన్నిరోజులు నడపాలనే విషయమై స్పష్టత రానుంది. రెండు, మూడు రోజుల్లో ఈ విషయం తేలనుంది.

## మల్లాపూర్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



మల్లాపూర్ ఆగస్టు 6 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో
అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ ఆధ్వర్యంలో ప్రో. జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. జయశంకర్ జ్ఞాపకార్థం జయశంకర్ జిల్లా ను ఏర్పాటు చేశారు.అని వారు కొనియాడారు.

# గల్లీ నుండి ఢిల్లీ కి తరలిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాంకిడి ఆగష్టు 6(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి మరియు టీ.పీ.సీ.సీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నాకు వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ.బి.సి మండల అధ్యక్షులు జాబోరే గణేష్ మాట్లాడుతూ..బీసీ లకు 42 % స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ బిల్లు ఆమోదం కొరకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాకు మద్దతుగా సమావేశానికి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి కేంద్ర మంత్రులు బండి సంజయ్ మరియు



కిషన్ రెడ్డి ఎంపీలు మరియు ఎమ్మెల్యేలు ప్రధానమంత్రి మోదీ మోదీపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం అయ్యే విధముగా కృషి చేయాలని,లేక పోతే రాజీనామా చేయాలని బీజేపీ పార్టీ ఎంపీ ఎంఎల్ఏ లను




ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నికురే సంతోష్, ప్రవీణ్, కొట్రంగే దేవ్ రావ్ ఉన్నారు.

# జయశంకర్ సార్ గొప్ప పోరాట యోధుడు

-ఆయన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేశారు..
-కోట్లాదిమందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు..
-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
-జయశంకర్ సార్ కు ఘన నివాళి..

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 6:

తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ గొప్ప పోరాటయోధుడు అనీ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బుధవారం జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆ మహనీయుడి చిత్రపటం వద్ద వెలిచాల రాజేందర్ రావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా



తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన కృషిని రాజేందర్ రావు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ శ్వాసగా ధ్యాసగా లక్ష్యంగా జీవించి కోట్లాదిమంది ప్రజల్లో సార్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ ను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. స్వరాష్ట్ర కలల జెండాను భవిష్యత్తు ఎజెండాను ఆయన ఎప్పటికీ వదిలిపెట్టలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ కర్త కర్మ క్రియగా వ్యవహరించారనీ, ఆయన సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. స్వరాష్ట్రం కోసం ప్రజలు కన్న కలలు నిజం చేసిన చేసిన మహనీయులు జయశంకర్ సార్ అనీ, తెలంగాణ ఉద్యమంలో అందరికీ మార్గదర్శకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. మా తండ్రి జగపతిరావుతో జయశంకర్ సార్ కు ప్రత్యేక ఆత్మీయత.. అనుబంధం ఉందనీ, అనేకమార్లు మా ఇంటికి సార్ వచ్చారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఆయన మార్గదర్శకంగా నిలిచారని రాజేందర్ రావు గుర్తు చేశారు. జయశంకర్ సార్ ఆశయాల సాధనకు కృషి చేయాలని రాజేందర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్స్ నేతి కుంట యాదయ్య, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల నర్మదా నర్సన్న, కోటగిరి భూమా గౌడ్, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తాంద్ర శంకర్, అనంతల రమేష్ పటేల్ గుమ్మడి రాజు కుమార్ తదితరులు ఉన్నారు.

## మొబైల్ సెకండ్ అండ్ ఫోన్ కొంటే రసీదు తప్పనిసరి జిల్లా ఎస్పీ.

సంగారెడ్డి ఆగష్టు 06, న్యూస్ ,ప్రతినిధి. (తెలంగాణ పత్రిక)



సంగారెడ్డి జిల్లాలో మొబైల్ యజమానులకు జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ కీలక సూచనలు చేశారు. ఎవరైనా వినియోగదారులు సెకండ్హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసినట్లయితే ఆ షాప్ యజమాని నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొంగలు దొంగలించిన ఫోన్లను, మొబైల్ షాప్ లలో తక్కువ ధరకు అమ్ముతున్నారని సమాచారం అందింది కాబట్టి అట్టి ఫోన్లకు తప్పకుండా రసీదు తీసుకొని కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. తక్కువ ధరకు వస్తుందని దొంగలించబడిన ఫోను అని తెలియదు కాబట్టి వినియోగదారులు తప్పకుండా ఆ యొక్క షాపు యజమాని రసీదును ఆయన ఒక మొబైల్ నెంబర్ తో సహా తీసుకొని ఆ యజమాని ఎవరు అనేది ఎక్కడ కొన్నమనేది రసీత్తో సహా ఉండాలని ఆయన సూచించారు. దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులు కూడా ఈ యొక్క సూచనలు పాటించాలని ఆయన తెలిపారు.

## ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, జయంతి



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 06)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, జయంతిని పురస్కరించుకొని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి జయశీల,ఆయన చిత్ర పటానికి పూలమాలను అలంకరించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ యం సి చైర్మన్ ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు వెన్నెల రమణారెడ్డి , ఏ యం సి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, ఏ ఇ (పి ఆర్) సాయి తేజ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య అకాలమరణం సిపిఐ పార్టీకి తీవ్ర నష్టం

-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 06, తెలంగాణ పత్రిక..

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అయోధ్య రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించడం విప్లవ ఉద్యమానికి తీవ్రమైన నష్టమని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం నాడు శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ చిన్ననాటి నుండే విప్లవద్యమానికి ఆకర్షితులై విద్యార్థి



ఉద్యమం నుండి తన రాజకీయ జీవితం ప్రారంభం చేసి అనేక పోరాటాలలో పాల్గొని జైలుకు వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయని ఒక మంచి నిబద్ధత కలిగిన నాయకుడిని విప్లవ పార్టీ కోల్పోవడం బాధాకరమని ఆయన తెలిపారు. అయోధ్య లాంటి నాయకుడిని సిపిఐ పార్టీ కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆయన ఆవేదన చెందారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ఓరుగంటి యాదయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం ప్రభు లింగం, బుద్దుల జంగయ్య, టి రామకృష్ణ,పల్నాటి యాదయ్య, బాతరాజు నరసింహ,ఆర్ యాదగిరి,కే నరసింహారెడ్డి, ఎంఏ రియాజ్ మండల కార్యదర్శి నర్రగిరి, కందుకూరు మండల కార్యదర్శి కే రాజు జిల్లా సమితి సభ్యులు స్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి క్రాంతి నాయకులు వినోద్, శివ తేజ నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు అందరము కలిసి కృషి చేద్దాం

# సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

-కోట్లాదిమంది కి ఉద్యమ స్ఫూర్తిని నేర్పినటువంటి నాయకుడు.
-ఆఖరుకు ఆయన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేశారు.

సంగారెడ్డి ఆగస్టు 06 న్యూస్ ప్రతినిధి. (తెలంగాణ పత్రిక)

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్ కృషి ఎనలినిది తెలంగాణకు ఆయన చేసిన కృషి ఎంతో ఆశయ సాధనకు పాటుపడిందని ఆయన తెలిపారు. తెలంగాణ జాతిపిత అయినటువంటి జయశంకర్ సార్ గారి త్యాగాన్ని మర్చిపోకుండా మనందరం కలిసి కృషి చేద్దామని ఆయన తెలిపారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా ఆయన చేసిన త్యాగాలను తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశాడని రాష్ట్ర సాధన కోసం పట్టుబడినటువంటి ముందుండి నడిపినటువంటి జయశంకర్ గారు జయంతిని మనందరం ఈరోజు జ్ఞాపకం చేసుకుంటూ జయంతి వేడుకలను చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. మనందరం కలిసి జయశంకర్ సార్ సాధనకు కృషిచేసి ఆయన నడకలు నడిచి ఇలాంటి అప్పుడు



ఎవరి కోసం కాకుండా తెలంగాణ కోసం కృషి చేసినటువంటి జయశంకర్ సార్ ని అభినందించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ బుచ్చిరెడ్డి, మరియు విజేందర్ రెడ్డి, రామ్ రెడ్డి పార్టీ నాయకులు అందరూ పాల్గొనడం జరిగినది.

## జిల్లా పాలనాధికారిని కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

వాంకిడి ఆగష్టు 6 (తెలంగాణ పత్రిక) :-

వాంకిడి మండలానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంగళవారం కొమురం భీమ్ కలెక్టరేట్ జిల్లా పాలనాధికారి ఛాంబర్ లో వెంకటేష్ దోత్రేని మర్యాద పూర్వకంగా కలిశారు. సంపూర్ణ అభియాన్ సమర్థవంతంగా నిర్వహించి నందుకు గాను నీతి అయోగ్ ప్రతిపాదించిన అస్పిరేషన్ బ్లాక్ లలో తిర్యాని బ్లాక్ కు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు రావడానికి కృషి చేసినందుకు పురస్కారం అందుకున్నా సందర్భంగా అభినందనలు తెలుపుతూ వెంకటేష్ దోత్రే ని ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం వాంకిడి మండలం లోని కమ్యూనిటీ భవనాలకు సంబంధించి కమిషనర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కు చెందిన ఈ.ఈ మరియు ఈ.డి అధికారులతో కలవడానికి ఆగష్టు8 తేదీ నాడు సమయం ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దీపక్ ముండే, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రె, సమాజ అధ్యక్షులు లహుజి శ్యామ్ రావు దుర్గె, సంఘం నాయకులు ఖొబ్రగడే విలాస్ మరియు ఉప్రె నాగసేన్ లు పాల్గొన్నారు.

## గద్దర్ పాట ప్రజా ఉద్యమాలకు పునాది పల్లెల లక్ష్మణ్

నూతనకల్, ఆగష్టు 6,(తెలంగాణ పత్రిక )



నూతనకల్ మండలంలో జరిగిన కార్యక్రమం లో గద్దర్ పాట తో ప్రజా ఉద్యమాలకు జీవం పోసుకున్నాయని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు బుధవారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామం లో ఏర్పాటు చేసిన గద్దర్ అన్న 2వ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం సాగిన నక్సల్ బరి ఉద్యమాలను గద్దరన్న పాటలతో ప్రభావితం చేసిన మహనీయుడని కొనియాడారు శ్రామిక జన విముక్తి కి సామ్రాజ్య వాదం పై ఎక్కు పెట్టిన తుపాకీ తూటా కంటే తన పాట మాట ఆటలు పదునైనది గా పని చేయడం జరిగిందని చెప్పారు తన జీవితాన్ని ప్రజల కోసం ప్రజా చైతన్యానికి త్యాగం చేసిన ఘనుడు గా చెప్పుకోవాలని కోరారు గద్దరన్న భావితరాలకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన గొప్ప కవి విప్లవ కారుడు నీ కోల్పోయామని తెలిపారు ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా కారులు పాలకుర్తి శ్రీకాంత్,పల్లెల రాము,గంట భిక్ష పతి, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, మాగి శంకర్, కుందమల్ల నాగలక్ష్మి,గజ్జి మంజుల,సిరి పంగి రాధ,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సుందరగిరిలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

చిగురుమామిడి,ఆగస్టు06 (తెలంగాణ పత్రిక):



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ హాజరై జయశంకర్ ఫోటోకు పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఆద్యం పోసిన మహానుభావుడు,మూడు తరాలకు తెలంగాణ ఉద్యమాన్ని దిశా నిర్దేశం చేసిన గొప్ప జ్ఞాని జయశంకర్ సార్ అని కొనియాడారు.కానీ తెలంగాణ ఆవిర్భావ సమయంలో అతను లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. జయశంకర్ జీవిత చరిత్రను యువత ఆదర్శంగా తీసుకొని భావితరాలకు దిశా నిర్దేశం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్ అఖిల భారత విశ్వకర్మ పరిషత్ బాధ్యులు కొత్తపల్లి సత్యనారాయణ,విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షులు కందుకూరు సత్యనారాయణ,ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాములు,సంఘ సభ్యులు రాంపల్లి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై కొడిమ్యాలలో బిసి యువ నాయకుల నిరసన





కొడిమ్యాల ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని కోరుతూ బిసి యువ నాయకులు శాంతియుతంగా ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ నిరాహార దీక్షను ప్రముఖ సామాజిక కార్యకర్త బింగి మనోజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.దీక్షలో బల్ల చిన్న అంజయ్య,మచ్చ రాజు,భోగ రాకేష్,సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.దీక్ష ప్రారంభ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వివిధ కులాల సంఘాల పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,పాత్రికేయ మిత్రులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొంటున్న యువ నాయకులకు పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు.బీసీ సమాజానికి న్యాయం కలగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.బీసీల సాధికారత కోసం కొనసాగుతున్న ఈ ఉద్యమానికి మరింత మద్దతుగా స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించడం గమనార్హం.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించడానికి కృషి చేద్దాం



జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక)

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల కోసం చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడానికి కృషి చేద్దామని పంచాయతీ సెక్రెటరీ విశ్వ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కవ్వాల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీనివాస్ నాయక్, కవ్వాల్ అంగన్వాడీ-1 కార్యకర్త చంద్రలీల,పారమ్మ పల్లె అంగన్వాడీ -2 కార్యకర్త రజిత, ఆశా వర్కర్లు సువర్ణ,రాజేశ్వరి, రంగు రాకేష్,జానే రాజేష్ , పబ్బతి రాజేష్, నేరెళ్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 6

కథలాపూర్ మండలంలోని దులూరు గ్రామంలో బుధవారం రోజున రజక సంఘ నూతన భవన నిర్మాణానికి సంఘ సభ్యులు భూమిపూజ చేసారు. రజక సంఘానికి పార్లమెంట్ సభ్యులు లాడ్స్ నుండి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు 3 లక్షల రూపాయలు మంజూరు చేసారని తెలిపారు ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, సహకారాన్ని అందించిన వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు లకు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,నరెడ్ల రవి,కాసోజీ ప్రతాప్,లక్ష్మి నర్సయ్య,రాజేష్,జెలందర్,మీన్ రెడ్డి, రాజారెడ్డి,వెంకటేష్,శ్రీమాన్,శ్రీకాంత్, రాజు,గంగారాం పాల్గొన్నారు.

## సీపీఐ నేత బొల్లోజు అయోధ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేసిన నాయకుడు అయోధ్య అని ఆయన మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సీపీఐ పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన బొల్లోజు అయోధ్య ప్రజల మదిలో నిలిచిపోయే నాయకుడని నామ అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి తన ప్రగాఢ సానుభూతిని నామ తెలియజేశారు.

## మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షుడు గణేష్ ముందస్తు అరెస్ట్

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 06,తెలంగాణ పత్రిక..



సిఐటియు అనుబంధ సంఘమైన మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాల కోసం ఇతర సంస్థలకు అప్పగించవద్దని చలో హైదరాబాద్ కు వెళుతున్న సందర్భంగా శంషాబాద్ మండల మధ్యాహ్న భోజన కార్మిక అధ్యక్షుడు గణేష్ ను ముందస్తు హౌస్ అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని మా సమస్యలపై పెండింగ్ వేతనాలు 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న మమ్ములను వేరే ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పకూడదని మేము ప్రభుత్వానికి వెళ్లే సందర్భంగా పోలీసులు అక్రమ అరెస్టులను చేయడం ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నిజాయితీగా ఉంటే ప్రజల పక్షపాతి అయితే ఇచ్చిన హామీలను నెరవేర్చుఐ పద్ధతిలో ఉంటే ఇప్పుడే మాకు పెండింగ్ వేతనాలు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ అరెస్టులు మమ్మల్ని ఏమి చేయలేవని అన్నారు.రాబోయే కాలంలో ఇలాగే ప్రవర్తిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని మండిపడ్డారు.

## ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 6:



జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సూచనల మేరకు ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా అడిషనల్ ఎస్పీ రమేష్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త,తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేశాడని అన్నారు.ఆయన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి చేసిన కృషి సేవలు మరువలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ రవి,ఏ.ఆర్.ఎస్.ఐ చిన్న బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

-మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి...

-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 6( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని, మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని, జూనియర్ కళాశాలకు హాస్టల్ వసతి కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. బుధవారం అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలనుసందర్శించి, విద్యార్థులసమస్యలుతెలుసుకున్నారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లను నిర్మించాలని అలాగే ఇంటర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్, ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్స్ లాంటి పరికరాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోని ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఉండేలా చర్యలు




తీసుకోవాలని అన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ మండల నాయకులు పవణ్ కళ్యాణ్, లక్కీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాల గోడ పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల: ఆగస్టు 6 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల తాసిల్దార్ సురగి సైదులు గౌడ్ చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి గోడ పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మార్వో సురగి సైదులు గౌడ్ ని ముఖ్యఅతిథి గా ఆహ్వానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జై గౌడ్ సంఘం జాతీయ ఉప అధ్యక్షులు నారగోని శంకర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ గోడ పోస్టర్ని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ కళు ్ళ గీస్తే ఏమొస్తుంది కొడితే గోల్కొండ కిల్లాని కొట్టాల నే లక్ష్యంతో కేవలం 12 మంది సైన్యంతో మొదలుపెట్టి 12వేల సైన్యాన్ని తయారు చేసుకొని మొగులు సామ్రాజ్యాన్ని అష్టగతం చేసుకొని గోల్కొండ కిల్లాని 7 నర నెలల పాటు ఏలి 21 కోటల్ని కట్టించి ఘనత సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ అని కొనియాడారు జై గౌడ్ జాతీయ అధ్యక్షుడు



డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తారీకున హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న మన్నారు నీ ఉత్సవాలకి అన్ని రాష్ట్రాల గౌడ ప్రజా ప్రతినిధుల తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు గౌడ బంధువులందరూ తప్పకుండాహాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ జై గౌడ్ సంగం సూర్యాపేట జిల్లా



వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు రామకృష్ణ గౌడ్ జై గౌడ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్ జై గౌడ సంఘం హుజూర్నగర్ టౌన్ యూత్ అధ్యక్షులు నారగోని రఘురామకృష్ణ గౌడ్ నేరేడుచర్ల మండలయూత్ అధ్యక్షులు కాసాని నాగరాజ్ గౌడ్ భరత్ గౌడ్ వీరయ్య గౌడ్ నాగభూషణ్ గౌడ్ నరేష్ గౌడ్ విజయ్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి మాజీ ఎంపీ నామ

తెలంగాణ పత్రిక ఆగస్టు 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఆచార్య జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుంటూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన నివాళ్లు అర్పించారు అ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ గారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమైనవిగా ఎప్పటికీ నిలుస్తాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన సేవలకు గౌరవంగా ఒక విశ్వవిద్యాలయానికి, ఒక జిల్లాకు ఆచార్య జయశంకర్ పేరు పెట్టిన సందర్భాన్ని గుర్తు చేశారు. నేటి తరం యువత ఆయన ఆశయాలను తెలుసుకొని ఆ దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. ఆచార్య జయశంకర్ తన విద్యా జీవితం మొత్తాన్ని తెలంగాణ హక్కుల కోసం అంకితం చేసారని విద్యావేత్తగా, పరిశోధకుడిగా, ఉద్యమ నాయకుడిగా ఆయన చేసిన సేవలు ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా కలిసి నడవాలని అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని నామ తన సందేశంలో తెలిపారు.



# రాష్ట్రపతి కలాం మెచ్చిన గోపిక రాఖీలు

-రాఖీల తయారీలో మహిళలు నిమగ్నం

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక)

రాష్ట్రపతి అబ్దుల్ కలాం నిజామాబాద్ నుంచి వెళ్లిన రాఖీలు చూసి మెచ్చుకున్నారు.. ఎవరు తయారు చేశారనీ అడిగి తెలుసుకున్నారు.. అప్పుడు కలాంను కలిసిన ప్రభుత్వ టీచర్లు నిజామాబాద్ లోని కపిల మహిళా సొసైటీ గురించి చెప్పారు.. సొసైటీ అధ్యక్షురాలు గోపిక ఆధ్వర్యంలో తాము అంతా శిక్షణ పొందామని పిల్లలు కూడా మెర్చుకున్నారని టీచర్లు చెప్పారు.. దీంతో గోపికను అభినందించారు కలాం సర్.. నిజామాబాద్ లోని కపిల మహిళా సొసైటీలో అన్ని రకాల స్కిల్స్ పై ఏళ్లుగా శిక్షణ ఇస్తున్నారు అధ్యక్షురాలు గోపిక.. ఏ పండుగ వచ్చినా ఏ సందర్భం ఉన్నా నైపుణ్యాలు ముఖ్యం అంటారు గోపిక.. రాఖీల తయారీలో నిమగ్నం రాఖీ పండుగ వస్తుండటంతో పండుగకు మందు 15 రోజుల ముందు నుంచే ఈ సొసైటీలో రాఖీలు తయారు చేస్తున్నారు.. గోపిక ఆధ్వర్యంలో 50 మంది మహిళలు అమ్మాయిలు ఒక గ్రూప్ గా ఏర్పడి రాఖీలు తయారు చేస్తున్నారు.. రాఖీల తయారీతో ఉపాధి పొందు తున్నారు. వివిధ రకాల రాఖీలను తయారు చేసి విక్రయిస్తున్నారు. పూసలు, జ్యూట్, ఉన్ని, కుందన్, డోరీ, సాటిన్ రిబ్బన్, స్టోన్స్, స్పంజ్లన్ ఉపయోగిస్తూ ఆకర్షణీయమైన రాఖీలను తయారు చేస్తున్నారు.. పర్యావరణానికి హాని చేయని జూట్ తోనూ వీరు రాఖీలను



రూపొందిస్తున్నారు.. తమ సోదరుడికి కట్టే రాఖీలను తామే స్వయంగా తయారు చేసుకుంటున్నందుకు ఆనందంగా ఉందంటున్నారు.. గ్రూప్ సభ్యులు రాఖీ పండుగకు శిక్షణ పొందుతూ రాఖీలను స్వతహాగా తయారు చేసే స్థాయికి ఎదుగుతారు. నేర్చుకున్న మెలకువలతో ఆర్థికంగా తమ వంతు సంపాదన ఆర్జిస్తున్నారు.. హైదరాబాద్ బేగం బజార్ నుంచి ముడి సరకులు రాఖీలకు అవసరమైన ముడిసరకు దారం, పూసలు వంటి మెటీరియల్ ను గోపిక హైదరాబాద్ బేగం బజార్ నుంచి తెప్పిస్తారు.. తక్కువ ధరలో నాణ్యమైన సరకులు లభిస్తున్నాయనే ఆసక్తి చూపుతారు.. అనంతరం ఆ సరుకుతో మహిళలు అందమైన ఆకృతులు గల రాఖీలను తయారు చేస్తున్నారు.. మహిళలకు స్కిల్స్ ఆర్థిక స్వావలంబన ముఖ్యం - గోపిక మహిళలకు గృహిణులకు నైపుణ్యాలు ఎంతో అవసరం అని కపిల మహిళా సొసైటీ అధ్యక్షురాలు గోపిక సూచిస్తున్నారు.. తనకు 20 రకాల కళలు వచ్చని ఎన్నో కొన్ని నేర్చుకుంటే ఆర్థిక స్వావలంబన సాధ్యం అవుతుందని దానివల్ల సంఘంలో ఇంట్లో గౌరవం లభిస్తుందని చెబుతున్నారు.. తాను 20 ఏళ్లుగా మహిళలకు తన మెటీరియల్ తోనే ఉచితంగా రాఖీ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 32 మండలాలకు చెందిన ప్రభుత్వ టీచర్లకు తాను శిక్షణ ఇచ్చానని కలాం తనను మెచ్చుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు గోపికమ్మ.. ఏటా వెయ్యి రాఖీలు అమ్ముతాం.. సుమలత 5 ఏళ్ల నుంచి తాను ఇక్కడికి వచ్చి రాఖీలు తయారు చేస్తున్నాను.. ఏటా తాను వెయ్యి రాఖీలు తయారు చేసి అమ్ముతాము.. శాప్ లకు కూడా పంపిస్తాను.. బయట 50 రూపాయలు దొరికేవి తమ దగ్గర హోల్ సేల్ లో 10 కి ఒక రాఖీ ఇస్తాం.. మేము తయారు చేసినవి బ్రదర్స్ కు కడతాం.. జమున మేము తయారు చేసిన రాఖీలు అన్నదమ్ములకు కట్టుకుంటాం.. మా చేతుల్లో తయారైన రాఖీలు బ్రదర్స్ కు కట్టడం ఆనందంగా అనిపిస్తుంది.. 15 ఏళ్లుగా ఏటా ఇక్కడికి వచ్చి రాఖీలు తయారు చేయడంలో తన వంతుగా సమయం కేటాయిస్తాను 4 ఏళ్లుగా తయారు చేస్తున్నా - స్రవంతి గృహిణి అయిన తాను నాలుగేళ్లుగా రాఖీలు తయారు చేయడానికి వస్తున్నాను.. పండుగకు ముందు 15 రోజుల నుంచి చేస్తాం.. ఉపాధి సంతృప్తి రెండూ ఉంటాయి.. 50 మంది గ్రూప్ గా ఏర్పడి రాఖీలు తయారు చేస్తాం..

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ కోసం జంతర్ మంతర్ వద్ద ధర్నా

-ధర్నాకు మద్దతు ప్రకటించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్ష హన్మాండ్లు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 6

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేయాలని రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజున తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించింది,ఈ ధర్నా లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్ష హన్మాండ్లు పాల్గొని మద్దతు ప్రకటించారు,ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ల పెంపు అంశం ఒక ఉద్యమం గా మారిందన్నారు 42 శాతం రిజర్వేషన్ల ఉద్యమం గల్లీ నుండి ఢిల్లీ వరకు



వ్యాపించిందని సాధించుకొని తీరుతామని పర్ష హన్మాండ్లు అన్నారు,బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వాలని లేనిచో ఆపార్టీ లోని బీసీ నాయకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పర్ష హన్మాండ్లు హెచ్చరించారు,ఈ ధర్నాలో పాల్గొనేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి భారీగా నాయకులు తరలి వెళ్లారు.

## మానసిక వికలాంగ పిల్లల కోసం అన్నదానం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం జిల్లా సహకార నగర్‌లో గాయత్రి మానసిక వ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస సంస్థ ఆధ్వర్యంలో మానసిక వికలాంగులైన పిల్లల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి చుట్టూ నందిని, ట్రెజరర్ శ్రీమతి లలిత, ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు శ్రీ దొనవన్ నాగరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ సైదులు, శ్రీమతి లక్ష్మీదేవి, శ్రీ దేవ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంస్థకు అభినందనలు వెల్లువెత్తాయి. మానవతా దృక్పథంతో ఇలా సేవా కార్యక్రమాలు చేపడుతూ మానసిక వికలాంగుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయం అని హాజరైన ప్రతి ఒక్కరూ ప్రశంసించారు.

# వల్బాపూర్ లో ఘనంగా సాగిన తల్లిపాల వారోత్సవాలు

-తల్లిపాలే పుట్టిన బిడ్డకు పరమ ఔషధం..
-అంగన్వాడి టీచర్లు.. శ్యామల, వాణిశ్రీ..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 6( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వల్బాపూర్ గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలు కలిసి బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలను, బాలింతలను, తల్లులను ఉద్దేశించి అంగన్వాడి టీచర్లు శ్యామల, వాణిశ్రీ లు మాట్లాడుతూ..పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ముర్రు పాలు పిల్లలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు కొనసాగించవచ్చునని, పిల్లలు ముర్రుపాలలో వ్యాధి



నిరోధక శక్తి అధికంగా ఉంటుందని, ముర్రుపాలు తాగిన పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, తల్లులు సౌందర్యం పోతుందని పిల్లలకు పాలు ఇవ్వడం మానేయ వద్దని, పాలు ఇచ్చే తల్లులు, గర్భిణీలు పోషకాలు కలిగిన ఆహారలైన పాలు,గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, మాంసం, చేపలు వంటి ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం గర్భిణీల, బాలింతల, పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అంగన్వాడి కేంద్రాలలో పాలు, గుడ్లు, పప్పు, కురుకురేలు, బాలామృతం అధిక పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను వినియోగించుకోవాలని, గర్భిణీలకు, తల్లులకు వివరించారు. ఏఎన్ఎం మాట్లాడుతూ..మహిళలలో ఎక్కువగా రక్తహీనత కలుగుతుందని, గర్భిణీ సమయంలో జాగ్రత్తతో ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలను కన్నుల పండుగ జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది, ఆశాలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలి

-ఆసుపత్రి డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదు
-ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
-ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 06 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ప్రతి వార్డు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు.ఔట్ పేషెంట్ విభాగంలో ఉదయం 9.30 తర్వాత ఆరుగురు వైద్యులు ఆలస్యంగా రావడం గమనించి ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని మరియు అవసరం అయితే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంట్ మరియు ఆర్. ఎం.ఓ లను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని, ఆసుపత్రి వైద్యులు



సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యుల హాజరు పై సరైన పర్యవేక్షణ ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పెంచుకోవాలని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రీమియం రేంజ్ లో సేవలు మరియు పారిశుద్ధ్య సేవలు కూడా ఉండాలని, దీనికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యులు డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే విదంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే సిబ్బంది పేషెంట్లతో



మర్యాద పూర్వకంగా ఉండాలని ఆదేశించారు.ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆయూష్ ఆసుపత్రి విభాగం పరిశీలించిన కలెక్టర్ రోగులతో అందుతున్న వైద్య సేవలు గురించి చర్చించారు. ఆయూష్ ఆసుపత్రిలో నెల రోజులకు అవసరమైన మందులు కొనుగోలు చేసి అందుబాటులో పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాగులో గుర్రపు డెక్క స్పందించి పరిశీలించి ఎర్నేని బాబు

-కాలనీవాసుల సమస్యలకు పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ తో చరవాణిలో సంప్రదించిన ఎర్నేని -

కోదాడ : ఆగస్టు 06 ( తెలంగాణ పత్రిక)

షిరిడి సాయి నగర్ నందు వాగులో అర కిలోమీటర్ దూరం మేరా ఉన్న గుర్రపు డెక్కతో నిండి ఉన్న వాగును పరిశీలించి సందర్శించిన కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు. గత సంవత్సరం కురిసిన వర్షాల వరదలను దృష్టిలో ఉంచుకొని చెత్త వ్యర్థ పదార్థాలతో నిండి ఉండటంతో నీళ్లు ఎటుపోలేని స్థితిలో కాలనీలో నీరు చేరి వరద ప్రభావంతో కట్టుబట్టలతో నిద్రాహారాలు మానేసి భయభ్రాంతులకు గురైన విషయం తెలిసినదే ఈ సందర్భంగా ఎర్నేని బాబు స్పందించి శిరిడి సాయి నగర్ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కోదాడ పట్టణ పరిధిలోని షిరిడి నగర్ 18, వ వార్డు ఆనుకొని ప్రవహిస్తున్న వాగును పరిశీలించి సందర్శించి మాట్లాడారు.



తమ్మర వాగు లో ఉన్న గుర్రపు డెక్కను తొలగించిన దానిని బయటికి వేయకుండా అదే వాగులో నెట్టివేయడం మూలంగానే అర కిలోమీటర్ మేరా ఆగిపోయి ఉండటంతో వర్షాలు పడి మరోసారి ముప్పుకు గురి అవ్వడానికి అవకాశం ఉన్నందున ఆ గుర్రపు డెక్కన్ తొలగించాలని మున్సిపల్ కమిషనర్ రమాదేవి తో చరవాణిలో సమస్యను వివరించారు. మున్సిపల్ అధికారి రాజయ్య కు గుర్రపు డెక్కను తొలగించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. గుర్రపు డెక్క కారణంగా కాలనీ వాసులకు దోమలు, దుర్వాసన వల్ల పలు అనారోగ్య సమస్యలు కలుగుతాయని దానిని వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యర్రవరం పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, కర్రీ సుబ్బారావు, చావా హరినాథ్, నజీర్, లోకనాథం, మట్టపల్లి నాగేశ్వరరావు, అనిల్ గౌడ్, నాగరాజు రామారావు తదితరులు స్థానిక కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 06 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ



సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన



జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

-కోట్లాది మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు
-విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు కొలనూరి వేణుగోపాల చారి

గంబీరావుపేట తెలంగాణ వత్రిక ఆగస్టు 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు కొలనూరి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ శ్వాసగా ధ్యాసగా లక్ష్యంగా జీవించి కోట్లాదిమంది ప్రజల్లో జయశంకర్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత



జయశంకర్ ను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. స్వరాష్ట్ర కలల జెండాను భవిష్యత్తు ఎజెండాను ఆయన ఎప్పటికీ వదిలిపెట్టలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ కర్త కర్మ క్రియగా వ్యవహరించారనీ, ఆయన సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. స్వరాష్ట్రం కోసం ప్రజలు కన్న కలలు నిజం చేసిన చేసిన మహానీయులు జయశంకర్ అనీ, తెలంగాణ ఉద్యమంలో అందరికీ మార్గదర్శకంగా వ్యవహరించారని గుర్తు చేశారు ప్రతి ఒక్కరికి ఆయన మార్గదర్శకంగా నిలిచారని వారు గుర్తు చేశారు. జయశంకర్ సార్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు కొలనూరి వేణుగోపాల చారి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం, నాయకులు ఎగదండి స్వామి, గంట అశోక్ తోపాటు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సామాజిక న్యాయం అనేది కాంగ్రెస్ తోనే సాధ్యం

-సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,



సత్తుపల్లి, ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)

సామాజిక న్యాయం అనేది కాంగ్రెస్ తోనే సాధ్యం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అనేది కాంగ్రెస్ తోనే సాధ్యం అని, బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రం పై ఒత్తిడి తెచ్చి 42% రిజర్వేషన్లు సాధించుకుందాం అన్నారు. దేశంలో బీసీల రాజకీయ శక్తినీ గుర్తించింది జాతీయ నాయకులు రాహుల్ గాంధీ అనీ, దేశంలోనే తొలిసారి బీసీ కుల గణన చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ షేక్ జమాల్, కల్లూరు మండల కాంగ్రెస్ యూత్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మట్టా దయానంద్



పెనుబల్లి, ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం పెనుబల్లి మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లంకాసాగర్ అడ్డ రోడ్ లో రాజబోయిన చెన్నారావు నూతన ప్రియా మెడికల్ స్టోర్ ను ప్రారంభించారు. లంకాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆనందరావు కి ఇటీవల ప్రమాదంలో గాయాలు కాగా వారిని కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు. సూరయ్య బంజర్ తండా గ్రామంలో కెలవత్ కృష్ణ కుమార్తె వధువు సైది, వరుడు రవి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతా రాములు, చిన్న స్వామి,చీకటి రామారావు, కరీముల్ల, పెనుబల్లి మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి, ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణ పరిధిలోని పాత సెంటర్ యుపిఎస్ స్కూల్ లో బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య ప్రో. జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంగన్వాడీ భవనం లో పాఠశాల చిన్నారులకు స్వీట్స్ పంపిణి చేసి, యుపిఎస్ స్కూల్ లో మధ్యాహ భోజనం ను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి, యుపిఎస్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల చిన్నారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణా రావు, కమల్ పాషా, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మొరిశెట్టి సాంబశివరావు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు..

## అడ్డగోలుగా మైనింగ్..

-పర్మిషన్ ఒక్క దగ్గర తవ్వకాలు మరో దగ్గర...

తల్లాడ. తెలంగాణ పత్రిక ఆగస్టు6



తల్లాడ మరియు ఏన్కూర్ మండల లో మైనింగ్ మాఫియా రెచ్చిపోతోంది అనుమతులు జన్నారం గుట్ట కి తీసుకుని నరసింహారావుపేట. గార్లోడ్డు. ఏన్కూర్ గుట్టలు అక్రమంగా తవ్వకాలు జరుపుతూ సొమ్ము చేసు కుంటున్న కొందరు వ్యక్తులు.మట్టి మాఫియా ఇంతల నడుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు .గతం లోమండలలో ఆకర్షణీయమైన అందమైన గుట్టలు కనిపించేవి యిప్పుడు మాత్రం అలగా లేదు క్రషర్లు .మైనింగ్ వల్ల అవి కనుమరుగు అవ్వడం చేర్చంశ నీయంగా మారింది .దీని వెనుక కొందరి రాజకీయ నాయకుల పాత్ర ఉండడం వల్ల అధికారులు చూసి చూడనట్లు ఉండడం. జరుగుంది .10 నుంచి 15 రోజులకు పర్మిషన్ తీసుకొని నెలలు వారిగా తవ్వకాలు జరుపుతున్నారని దీనిపై స్పందించాల్సిన సంబంధిత అది కారులకు మామూలు వెళ్ళడం తో వారుకూడా ప్రభుత్వ ఆస్తికి గండి కొడుతున్నారు అని వాదనలు తల్లాడ, ఏన్కూర్ మండలాల ప్రజలలో వినిపిస్తూనే ఉన్నాయి.గతం లో ఇందిరమ్మ ఇండ్ల ముసుగులో తవ్వకాలు జరిగాయి యిప్పుడు కూడా బయటికి అమ్మకాలు జరుగుతున్న పట్టించుకోని మైనింగ్ శాఖ .దీని పై ప్రభుత్వం స్పందించి తక్షణమే అక్రమ తవ్వకాలు నిలిపివేయడం ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ఉంటుంది అనే వాదనలు ఏన్కూర్ మండల కేంద్రంలో వినిపిస్తున్నాయి.

# వాహన దారుల పట్ల స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన తల్లాడ పోలీసులు.

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్టు6



మండలం లోగల పలు ప్రాంతాలలో ఎస్ ఐ వెంకటకృష్ణ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఇందులో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా, వాహనాల పేపర్లు లేకుండా బైక్‌లపై కేవలం పోలీస్, ఆర్మీ, ,ప్రెస్, సర్పంచ్, డాక్టర్, అడ్వొకేట్.. అని స్టిక్కర్లు పెట్టుకొని రోడ్లపైకి వచ్చే నకిలీగాళ్లకు చెక్ పెట్టాలని తల్లాడ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్ణయించారు. ఇలాంటి వాహనాలు మండల పరిధిలో ఎక్కడ కనిపించినా ఆపి మరీ ప్రత్యేకంగా తనిఖీలు చేయబోతున్నట్లుగా ప్రకటించారు. ప్రముఖ వ్యక్తుల పేర్లతో, సమాజంలో గౌరవ హోదా కలిగిన వ్యక్తులు, సంస్థల పేర్లను అడ్డుపెట్టుకొని విచ్చలవిడిగా వాహనాలపై తిరిగే వాళ్లకు గట్టి వార్నింగ్ ఇస్తున్నారు. ఎవరైనా వాహనంపై స్టిక్కర్ అంటించుకుంటే దానికి సంబంధించిన వ్యక్తిగత లేదంటే ప్రొఫెషనల్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా చూపిస్తేనే వదులుతామని . తెలిపారు లేనిపక్షంలో వాహనంపై ఎలాంటి స్టిక్కర్ అంటించినప్పటికి సరైన ఐడీ కార్డు, లేకపోతే అలాంటి వాహనాల్ని సీజ్ చేశాము అని తెలిపారు. ఈరోజు నిర్వహించిన డ్రైవ్ లో నెంబర్ ప్లేట్ లేని51వాహనాలను సీజ్ చేసి కేసు చేసినట్లు తల్లాడ పోలీసులు తెలిపారు

# జోరుగా సాగుతున్న డీజల్ దందా

తల్లాడ తెలంగాణ పత్రిక ఆగస్ట్6



తల్లాడ మండలం లోని మిట్టపల్లి సమీపం లో ఉన్న డాబా హోటల్ పక్కన ఉన్న కూల్ డ్రింక్ షాప్ లలో డీజల్ దందా భారీగా నడుస్తున్న పట్టించుకోని సంబంధిత శాఖా డాబా దగ్గర ఆగి ఉండే లారీ డ్రైవర్స్ వద్ద నుంచి వారితో బేరం కుదుర్చుకుని లారీ ల నుంచి డీజిల్ తీసి అమ్ముకుంటున్నారు కొందరు లారీ డ్రైవర్లు 20 లీటర్ల డీజిల్ కి 1000 చొప్పున బేరం కుదుర్చుకుని లారీ ఓనర్ లను మోసగిస్తున్న కొందరు లారీ డ్రైవర్స్ ఇలా జరుగుతున్న విషయం ఓ శాఖకు తెలిసి జరుగుతుంది అని వారికి నెలల వారిగా డీజిల్ మాఫియా ముతా ముడుపులు అందిస్తుందని కొందరి దగ్గర వాదనలు వినిపించడం జరుగుతుంది దీని పై సంబంధిత సిబ్బంది స్పందించి మోసం జరగకుండా చూడాలి అని సదరు లారీ ఓనర్స్ కోరడం జరుగుతుంది

# ఆర్టీఏ ఆఫీసు లో ఏసిబి అధికారుల దాడులు

-లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 6



జగిత్యాల జిల్లా తాటిపల్లి ఆర్‌టీఏ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు చేసారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,ఆర్టీఏ అధికారి బద్రు నాయక్ ఒక వ్యక్తి నుంచి 22,000 రూపాయలు లంచం తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. ఈ వ్యవహారాన్ని గమనించిన అవినీతి నిరోధక శాఖ అధికారులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. లంచం పర్సనల్ డ్రైవర్ ద్వారా తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు సాక్ష్యాలతో సహా పట్టుకున్నారు.బద్రు నాయక్‌ను ప్రశ్నించి,డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రజలు డ్రైవింగ్ లైసెన్సులు ,రిజిస్ట్రేషన్ల కోసం వరుసలో నిలబడే వారు అధికారుల అవినీతి మాయాజాలంలో చిక్కుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏసీబి అధికారులు పూర్తి విచారణ కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. మరిన్ని వివరాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# అంగరంగ వైభవంగా జరిగిన వనమహోత్సవ వేడుకలు..



తల్లాడ తెలంగాణ పత్రిక ఆగస్ట్ 6

మండల పరిధిలో నారాయణపురం లూర్దుమాత హై స్కూల్ నందు,రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ రాష్ట్రం చెయ్యాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ వేడుకలు లూర్దుమాత పాఠశాలలో అంగరంగ వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు, డిస్టిక్ క్యాబినెట కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జోన్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు , లయన్స్ క్లబ్ సభ్యులు మరియు లూర్దుమాత పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సత్య , ప్రధానోపాధ్యాయులు సిస్టర్ ప్రసన్న , ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనమహోత్సవం ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రసంగించారు. పాఠశాల విద్యార్థులు చెట్లను నరకడం వల్ల వచ్చే నష్టాలను నాటిక రూపంలో,డాన్స్ రూపంలో ప్రదర్శించి ప్రేక్షకుల మనసును ఆకట్టుకున్నారు. విద్యార్థులందరూ రకరకాల మొక్కలు తెచ్చి నాటారు. స్కూలు ప్రాంగణం అంతా పచ్చదనంతో కలకల్లాడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# నిరుపేదలైన ఇందిరమ్మ లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా 1 లక్ష రూ... ఋణం

-ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మండలాధికారులతో సమీక్ష సమావేశం

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక ,నల్లగొండ, ఆగస్టు 6:



నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలో ఈనెల 13 నాటికి ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహశీల్దార్లు,ఏపిఎంలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువ శాతం ఉన్న మండలాలు ఈ నెల 13 నాటికి కనీసం 20 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు. పురోగతి తక్కువగా ఉండడానికి గల కారణాలను విశ్లేషించగా ఇసుక సమస్య ఉందని,ఎం పి డి వోలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక ,మెటల్, రా మెటీరియల్ సమస్యలు రాకుండా తహసిల్దార్లు పరిష్కరించాలని చెప్పారు. “మన ఇసుక మన వాహనం” ద్వారా ఇసుకను ఇచ్చే విధంగా చూడాలని, ఏ రీచ్ నుండి ఎంత ఇసుకని ఇస్తున్నారో మ్యాపింగ్ చేయాలని, ఈ విషయంలో ఆర్డీవో ఏ మండలం నుండి ఎక్కడ ఇసుక ఇవ్వాలో నిర్ణయించాలని చెప్పారు. ఇండ్లు మంజూరై నిర్మాణం చేసుకోలేని అతి బీదవారిని గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల ఋణం ఇచ్చేందుకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను ఈ నెల 8లోగా బ్యాంకులకు పంపించే బాధ్యత ఏపీఎంలపై ఉందని అన్నారు. ఎవరైనా స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యత్వం లేని వారు ఉంటే వారిని వెంటనే సభ్యులుగా నమోదు చేసుకుని వారికి లోన్ వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత అందరిదని, ఈ విషయంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలని, ముఖ్యంగా లక్ష రూపాయల ఋణం ఇప్పించే విషయంలో కచ్చితంగా పురోగతి తీసుకువచ్చేలా ఏపిఎంలు పనిచేయాలన్నారు. వన మహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ,భూభారతి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎరువుల విక్రయాలను ఖచ్చితంగా నమోదు చేయాలి

-నంచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.

పెగడపల్లి మండలం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 6



పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా,ఇతర ఎరువుల స్టాక్ వివరాలను,ఎరువుల సరఫరాపై ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా రైతులకు సంబంధించిన భూమి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. రికార్డులు పరిశీలించి స్టాక్ ఎంత వచ్చింది, ఎంత సరఫరా చేసాం అన్నది తప్పనిసరి రికార్డ్ చేసుకోగలరని అధికారులను కలెక్టర్ ఆదేశించించారు. రైతులకు ఎవరికైనా ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బందిపై,వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధుసూధన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాబురావును సన్మానిస్తున్న రామ్ నారాయణ , వత్సవాయి రవి

-ఐ జె యు టియుడబ్ల్యూజే ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బాబురావును సన్మానించిన ప్రముఖులు.

(తెలంగాణ పత్రిక ఆగస్టు 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్,మదర్ తెరెసా,మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు గ్రహీత,ఐజేయుటీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మోటపోతుల బాబురావును మంగళవారం ప్రముఖులు దుస్సాల్వాతో సన్మానించారు. ఖమ్మం పట్టణంలోని శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ గ్రూప్ ఆఫ్ సంస్థల ప్రధాన కార్యాలయంలో ప్రముఖులు ఐజేయుటీయూడబ్ల్యూజే తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె రామనారాయణ,బాలాజీ గ్రూప్ ఆఫ్ సంస్థల చైర్మన్ శ్రీ వత్సవాయి రవి లో బాబురావును దుస్సాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅనేక సంవత్సరాలుగా జర్నలిస్టుగా సేవలందిస్తూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడంతోపాటు మంచి గుర్తింపు పొందినటువంటి బాబురావు సన్మానించటం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. జర్నలిస్టుల ఐజేయు యూనియన్ లో అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్న బాబురావును ఇటీవల జరిగినటువంటి జిల్లా నాలుగో మహాసభల సందర్భంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేయటం మంచి పరిణామం అని వారు తెలియజేశారు. రానున్న కాలంలో మరిన్ని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని వారు దీవెనలను అందించారు. వారితోపాటు పలువురు శ్రీ బాలాజీ గ్రూప్ ఆఫ్ సంస్థలసీనియర్ డైరెక్టర్స్ ఎస్కే తాజుద్దీన్,శ్రీశైలం,వసీం,ఖమ్మం పట్టణ ఐజయునేత సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 6



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై స్టేట్ ఫంక్షన్ లాగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్త గా పేరు పొందారని,ప్రొఫెసర్ జయశంకర్ 1934 ఆగస్టు 6న జన్మించారని, 2011 జూన్ 21న మరణించారని, ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటారని వివిధ కార్యక్రమాలు,సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రణాళికలు సైతం రూపొందించారని,ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా కలిసి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, కలెక్టరేట్ ఏఓ హకీం, బీసీ సంక్షేమశాఖ అధికారి సునీత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్,మైనారిటి సంక్షేమ శాఖ అధికారి చిత్రు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, జిల్లా అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ గారి 91వ జయంతి ఉత్సవాలు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగస్టు 06 :-



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్చి శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సరస్వతి సాంస్కృతిక సమన్వయకర్త శ్రీ నరసయ్య గారు మరియు కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆచి శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ గారు తెలంగాణ అస్తిత్వం కోసం తన జీవితాంతం రాజీలేని పోరాటం చేశారని ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వ్యాస రచన పోటీ. గెలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం జయశంకర్ సార్‌కు పుష్పాంజలి ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడలో “తెలంగాణ అవిర్భావంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర” అనే అంశంపై వ్యాస రచన పోటీని నిర్వహించారు. పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో ప్రొఫెసర్ జయశంకర్ కి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలను ఎదుర్కొంటూ ప్రొఫెసర్ జయశంకర్ రాజీలేని పోరాటం చేశారని కొనియాడారు. , తెలంగాణ సాధనలో ముఖ్య పాత్ర వహించిన నాయకుల కృషిని స్ఫూర్తిని విద్యార్థులు తీసుకొని చక్కగ ఎదగాలని కోరారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డా. సరస్వతి గారు ప్రొఫెసర్ జయశంకర్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఆయన విద్యా ప్రస్థానం, ఉద్యమ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త టి. నర్సయ్య, అధ్యాపకులు దయాకర్, డాక్టర్ అనిత, జె. విజయకుమార్ తిరుపతి, ప్రభాస్, సుభాష్, బాలకృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

మందమర్రి టౌన్ ఆగస్టు0 6 (తెలంగాణ పత్రిక)



మందమర్రి పట్టణంలోని టీబీజీకేస్, యూనియన్ కార్యాలయం యందు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ! ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాజరమేష్,మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు, టీబీజీకేస్ యూనియన్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు

# ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 6



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవిఎం భద్రతకు సంబంధించి ప్రతి నెల తనిఖీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, కలెక్టరెట్ ఏఓ హకీం,ఎలక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు- యువత అప్రమత్తంగా ఉండాలి








**-సైబర్ జాగారుకత దివాస్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు**

**-డీఎస్పీ లక్ష్మీనారాయణ**

**తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 6:**

ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా విద్యావంతులే సైబర్ నేరగాళ్లు బారిన పడి అనేక మోసాలకు గురవుతున్న తరుణంలో వారి బారిన పడకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే ఉత్తమ మార్గం అని సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సైబర్ జాగారుకత దివాస్ సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణం పోలీసు ఆడిటోరియం లో ప్రగతి కళాశాల విద్యార్థుల కు, సైబర్ అవేర్నెస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవచ్చునని, సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ ఏపీకే ఫైల్స్ ఫార్వర్డ్ చేస్తున్నారు, వాట్సాప్ లో ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మన ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని, డబ్బులు ఎవ్వరు ఉరికే ఇవ్వరు అనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు. అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు ఆని అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి NCRP portal (www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమ0 లో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి సైబర్ క్రైమ్ ఎస్.ఐ విష్ణు,, టూ టౌన్ ఎస్.ఐ సైదులు, సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ రియాజ్,కానిస్టేబుల్ మోక్షిద్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యను కలిసిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు.



**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 06, తెలంగాణ పత్రిక.**

భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలో మూడవసారి ఏకగ్రీవంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పాలమాకుల జంగయ్య ను, ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు పానుగంటి పర్వతాలును సిపిఐ శంషాబాద్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కలిసి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమ0లో జిల్లా నాయకులు శివ వినోద్ ,తేజ ,నితీష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యరూపం దాల్చిన ఏరియా స్ట్రక్చర్ మీటింగ్ అంశాలు

**మందమర్రి టౌన్ ఆగస్టు0 6 (తెలంగాణ పత్రిక)**



మందమర్రి ఏరియా స్థానిక ఫిల్టర్ బెడ్ ల లో లైటింగ్ సరిగా లేదని గత నెల జరిగిన ఏరియా స్థాయి స్ట్రక్చర్ మీటింగ్ లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి,శైలేంద్ర సత్యనారాయణ, విన్నవించగా స్పందించిన యాజమాన్యం, మొదటి విడత లో భాగంగా కేకే -3 ఫిల్టర్ బెడ్ నందు స్నాన ఘట్టాలకు, ఫిల్టర్బెడ్ వెనక వైపు లైటింగ్ ఏర్పాటు జరిగినది.. ఈ ఏర్పాటు వలన కెకె -3 ఫిల్టర్ బెడ్ పంప్ ఆపరేటర్ ల ఇబ్బందులు తగ్గించడం జరిగింది, సమస్య ను విన్నవించినా వెంటనే స్ట్రక్చర్ మీటింగ్ లో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించిన ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి, శైలేంద్ర సత్యనారాయణ,కి బ్రాంచి ఉపాధ్యక్షులు, భీమనాధుని సుదర్శన్,కి లైటింగ్ ఏర్పాటు ను వేగవంతం చేస్తున్న వర్క్ షాప్ పిట్ కార్యదర్శి,శర్మ,కి సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మందమర్రి ఏరియా పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్ మరియు పిట్ కమిటీ సభ్యుల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# కాంగ్రెస్ పోరుబాట కార్యక్రమానికి ఢిల్లీ బయలుదేరిన బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 06 :-**






బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశంతో నేడు ఢిల్లీ లో జంతర్ మంథర్ వద్ద మహా ధర్నాలో పాల్గొనన్న సోనాల మండల కాంగ్రెస్ నాయకులు తామెంతో తమకంతా అన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42% బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తే కేంద్ర ప్రభుత్వం బిల్లు పాస్ చేయకుండా బీసీలను మోసం చేస్తున్నందుకుగాను అధిష్టానం పిలుపుమేరకు నేడు ఢిల్లీ నడిగడ్డ పైన జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ నేతృత్వంలో ఢిల్లీ కి బయలుదేరిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, పట్టణ అధ్యక్షులు అనిల్ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, కసిరి పోతన్న, మాజీ సర్పంచ్ వినోద్ మల్లెపూల నర్సయ్య, బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి లు...తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి ఇలాకలో ముందుకు కదలనంటున్న వైకుంఠ రథం

**-మందమర్రి మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి**

**-బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**

**మందమర్రి టౌన్ ఆగస్ట్ 06 (తెలంగాణ పత్రిక)**



గత కొన్ని నెలలుగా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో గల వైకుంఠ రథం లు ముందుకు కదలనంటున్నాయి. ఆఖరి మజిలీకి అందుబాటులో ఉండాల్సిన వైకుంఠ రథం లు అందుబాటులో లేక మందమర్రి పట్టణ వాసులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందనీ, తుది శ్వాస విడిచిన వారి దేహాలను భద్రపరచడానికి వాడే ఫ్రీజర్స్ పనిచేయడం లేదన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. మున్సిపాలిటీ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని వైకుంఠ రథం లు ఫ్రీజర్స్ ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు, బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.

# కొడిమ్యాల మండలంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమం

**కోడిమ్యాల ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)**





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. నల్లగొండ,నమిలికొండ,తుర్కాశినగర్ గ్రామాల్లో ఈ కార్యక్రమం భాగంగా కాంగ్రెస్ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 16 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువెరి నారాయణ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నర్సయ్య,రాజేందర్,సయ్యద్ అబ్దుల్లా,నాయకులు మ్యాకల మల్లేశం,మహేష్,శోభన్,సయ్యద్ హుస్సేన్,నాగరాజు,గంగుల మల్లేశం,మల్లారెడ్డి,పాశపు కిషన్ రెడ్డి,రాజమల్లు,నవీన్,గోల్కొండ రాజు,నాగార్జున,తోకల శ్రవణ్,రమణ రెడ్డి,విజయ్,మ్యాక్ శ్రీకాంత్,రామిడి శేఖర్,గంగయ్య,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**కోదాడ : ఆగస్టు 06 ( తెలంగాణ పత్రిక )**

కోదాడ పట్టణంలో పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం ఎండి సలీం షరీఫ్ మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ రూపకల్పనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కృషి ని కొనియాడినారు. వారి స్ఫూర్తిగా ఆశయ సాధన కోసం, విద్యార్థులు ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు కె .రామకృష్ణ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.ం

# శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు

**హుస్నాబాద్ 06. తెలంగాణ పత్రిక.**






ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణం గాంధీ నగర్ గ్రామ శివారులోగల పాలిటెక్నిక్ కళాశాల మొదటి అంతస్తులో కొనసాగుతున్న శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి విడత కౌన్సిలింగ్ లో ఇంజనీరింగ్ కాలేజీలో 160 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని డిపార్ట్మెంటాల్ అటాచ్డ్ హాస్టల్ సౌకర్యం లేని కారణంగా హాస్టల్ వసతి లేకనే చాలా మంది 2 వ విడత కౌన్సిలింగ్ లో వేరే కళాశాల కి వెళ్ళారనీ ఇప్పటివరకు మొదటి సంవత్సరం అన్ని బ్రాంచ్ లలో 91 అడ్మిషన్ తీసుకున్నారని కాలేజ్ ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ కి తెలిపారు. 3 వ విడత కౌన్సిలింగ్ లో ఇంజనీరింగ్ కళాశాల మరియు డిపార్ట్మెంటాల్ అటాచ్డ్ హాస్టల్ లని పెడితే అడ్మిషన్ లు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్మిషన్ మాత్రం పోకుండా చూడాలని అన్నారు. అలాగే బాలుర, బాలికలకు వేరుగా తాత్కాలిక హాస్టల్ వసతి కొరకు అన్వేషణ చెయ్యాలని తహసిల్దార్ కి తెలిపారు. 250 పాలిటెక్నిక్ కళాశాల లో విద్యార్థులు మరియు ఇంజనీర్ విద్యార్థులు లకు సరిపడా నీటి కొరత రాకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ డిఈ తో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ఐఓసి రోడ్ నుండి కళాశాల ప్రాంగణం వరకు సీసీ రోడ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ అధికారులు కొలతలు వేసి ఎస్టిమేట్ వెయ్యాలని తెలిపారు. కళాశాల ప్రాంగణం మొత్తం చెట్ల పొదలు తొలగించి శుభ్రం చేయించాలని డిపిఓ కి ఫోన్ ద్వారా తెలిపారు. హుస్నాబాద్ పట్టణం నుండి కళాశాల వరకు ఉదయం, సాయంత్ర వేళల్లో బస్సు సౌకర్యం కల్పిస్తానని అడ్మిషన్ పొందిన విద్యార్థులకు చదువు, మౌలిక వసతులు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీదేవి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో తనిఖీలు

**-రెండు కిలోల ఎండు గంజాయి స్వాదీనం**



**నిజామాబాద్ బ్యూరో - ఆగస్టు 6, (తెలంగాణ పత్రిక)**

ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు సీఐ స్వప్న, ఏ సి ఎన్ఫోర్స్మెంట్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిజామాబాద్ శివారులో తనిఖీలు చేశారు. అర్సపల్లి ప్రాంతంలో గల ఎన్ఎన్ ప్యాలెస్ వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బంది తో కలిసి తనిఖీలు చేపట్టారు.. గంజాయి అక్రమ రవాణా పై రూట్ వాచ్ చేపట్టి తనిఖీల్లో ఒక మారుతి సుజుకి బలెనో కారులో గంజాయి అక్రమ రవాణాను గుర్తించారు.. కేసును నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేశారు.. వారి నుంచి 2 కిలోల100 గ్రాముల ఎండు గంజాయి పట్టుకున్నారు.. నాలుగు మొబైల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను సీజ్ చేసిన గంజాయిని కారును, మొబైల్స్ ను తదుపరి విచారణ ప్రక్రియ కోసం పోలీసులకు అప్పగించారు.. ఈ దాడిలో సీఐ స్వప్న, ఎస్ఐ లు రామ్కుమార్, చారి, స్టాఫ్ సభ్యులు హమీద్, శివా, రాజన్న, భోమన్న, ఆశన్న, రాంబచన్, సాయిప్రసాద్ పాల్గొన్నారు..

# డబ్బా పాలు వద్దు తల్లిపాలే పిల్లలకు త్రాగించాలి



**రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 06 తెలంగాణ పత్రిక.**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగీర్ అంగన్వాడి కేంద్రంలో జాతీయ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎం ఎంపి యుపిఎస్ ఉపాధ్యాయులు,ఆశా లు, అంగన్వాడి టీచర్లు,గర్భిణీలు బాలింతలు,పిల్లల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన వెంటనే తల్లిపాలు తప్పనిసరిగా సాగించాలని అప్పుడే బిడ్డ చిరుగా హుషారుగా ఉంటారని తల్లిపాలు తాగిన బిడ్డ వ్యాధులకు గురికాకుండా ఉంటారని తల్లిపాలు అమృతం లాంటివని బిడ్డకు మొదట (ముర్రుపాలు) తల్లిపాలు తాగిన బిడ్డ ఎదుగుదల బాగుంటుందని తల్లిపాలు ఎప్పుడైనా ఎక్కడైనా తాగించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. ముర్రుపాలు పసుపు కలర్ లో జిగటగా ఉంటాయని తల్లిపాల వల్ల కలిగే లాభాలు ఈ సందర్భంగా వారు వివరించారు. తల్లిపాలు తాగించకుండా డబ్బా పాలు త్రాగించినట్లయితే వాటి వల్ల వచ్చే నష్టాలు ఎక్కువ అని తెలిపారు. డబ్బా పాలు మంచివి కాదని కల్తీ వాటర్ వల్ల వాంతులు మోషన్స్ కు పిల్లల గురయ్యే అవకాశం ఉందని తెలిపారు.బిడ్డ ఎదుగుదల కుంటు పడటం, బరువు తగ్గిపోవడం లాంటి సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు. బిడ్డ ఎదుగుదలకు పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు తప్పకుండా తల్లిపాలే త్రాగించాలని తెలిపారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 06)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్, 91 వ జయంతి సందర్భంగా అతని చిత్ర పటానికి పూల మాల వేసి స్వీట్స్ పంచడం జరిగినది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ విశ్వ బ్రాహ్మణ ముద్దు బిడ్డ ,తెలంగాణ సిద్ధాంత కర్త అని,తెలంగాణ సాధించడం లో ప్రొఫెసర్ జయశంకర్, పాత్ర మరువలేనిది అని ఆ మహా నియుని జన్మదిన వేడుక జరుపటం మన అందరికీ గర్వ కారణము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వుదారి నరసింహ చారి,బొగోజీ గంగాధర్ చారి,కనపర్తి హన్మాండ్లు,బోగో జి. భూమయ్య,అక్కపెల్లి శంకరయ్య,ఊదారి రమేష్,బుర్గుపెల్లి శ్రీనివాస్,నరసింగోజు హన్మండ్లు,మోగులో జి భక్కయ్య ,మొగులో జీ. రమేష్,మోగులో జి ఆంజనేయులు,కుంబోజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగాల గోదావరి నది స్నానఘట్టల వద్ద పరిశుభ్రత

**-భక్తులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తా.ఆలయ కమిటీ అధ్యక్షులు పుదారి రమేష్**

వెల్గటూర్ ఆగస్టు 06(తెలంగాణ పత్రిక )



వెల్గటూర్ మండలం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పుదారి రమేష్ ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ ఉన్న పరిసరాలను పంచాయతీ సిబ్బంది తో శుభ్రం చేయించారు. అనంతరం గోదావరి నది స్నాన ఘట్టల వద్ద ఉన్న చెత్త ను తొలిగించి, బ్లీచింగ్ చేయించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త గుమ్ముల వెంకటేష్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గడిలా భాస్కర్ నియామకం



ఎల్లారెడ్డి, ఆగస్టు6(తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులుగా సదాశివనగర్ మండలం కుప్రియల్ గ్రామానికి చెందిన గడిలా భాస్కర్ నియమితులయ్యారు.మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్ నియామక పత్రం అందజేశారు.తనకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించిన సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలందర్ రెడ్డి**

వెల్గటూర్ ఆగస్టు 06(తెలంగాణ పత్రిక)



వెల్గటూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదారి రమేష్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, కస్తూరి తిరుమలేష్, వెలగందుల సంతోష్, గుమ్ముల అజయ్, ధావుల శశి, రామిళ్ల లక్ష్మణ్, ఎనగందుల నరేష్, ఇంజాపూరి రాకేష్, ఒరగంటి రాజు పాల్గొన్నారు.

## స్వయంసేవకుల ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ పండుగ

కొడిమ్యాల, ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక):



కొడిమ్యాల మండల కేంద్రంలో స్వయంసేవకుల ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉప మండలాధికారి మంచాల శ్రీనివాస్ నేతృత్వంలో జరిగినవి ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు రాఖీలు కట్టించి, రాఖీ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, "మన స్వదేశీ సాంప్రదాయాల్లో రాఖీ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ఇది బంధుత్వ బంధాలను మరింత బలంగా మార్చే పర్వదినంగా నిలుస్తుంది," అని తెలిపారు. విద్యార్థుల్లో సాంప్రదాయాలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశించినదని తెలిపారు.కార్యక్రమంలో చేన్న దేవేందర్, కంచర్ల గంగాచారి,బల్ల అంజయ్య ఎర్రోజు శ్రీధర్,ఎల్లం పరమేశ్వర్,బైరి కార్తిక్. బోయిని మురళి తదితర స్వయంసేవకులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తిదాతకు జయహో



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఆగస్టు 6,

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సిద్ధాంతకర్త , ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91 వ జయంతి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు శ్రీ జయశంకర్ చిత్ర పటానికి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమమనంతరం శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుడుతూ శ్రీ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన తొలి ఉద్యమకారులు , తన తుది శ్వాస వరకు అహర్నిశలు తెలంగాణ కొరకై తపించిన మహానుభావులు జయశంకర్ ని ఆయన జీవితం ఎంతో ఆదర్శప్రాయమని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చెన్నం రాజు ,రాగం జంగయ్య యాదవ్ , దార్గుపల్లి నరేష్, అంజమ్మ , జగదీశ్ ,ఆకుల యాదగిరి, శామ్లెట్ శ్రీనివాస్ మధు,అజీమ్ ,ఖాదర్ ఖాన్ , వెంకట్ రెడ్డి ,సురేష్ ,తాహెర్ ,బురాన్ ,బాలామని తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ప్రొ.,జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**-తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు ఆచార్య జయశంకర్ సార్**

టేక్మాల్ ఆగస్టు 6: (తెలంగాణ పత్రిక)



టేక్మాల్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ విగ్రహం వద్ద ఘననివాళులు అర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు, స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ సార్ అని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప అకొనియాడారు.ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్ర చౌరస్తా లో పలు పార్టీల నాయకులు విద్యార్థులు కళాశాల ఆధ్యాపకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు , నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ సార్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, జిల్లా యువత కార్యదర్శి నాయకోటీ భాస్కర్,మాజీ ఎంపిటిసిలు కమ్మరి సిద్దయ్య ,సురేందర్ రెడ్డి, మాజీ మండల కోప్షన్ మెంబర్ మజార్.మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, నాయకులు సుబేధర్ సురేష్,మహేందర్ డా,,సాయి,ఎల్లుపేట రాజు, బొబ్బిలి సుధాకర్,సాయిలు,సత్యం,చంద్రశేఖర్,సుభాష్, సామెల్, యాదయ్య, విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల లో ఘనంగా జయశంకర్ సార్ 91వ జయంతి వేడుకలు

చిట్యాల , తెలంగాణ పత్రిక:



మండలం కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్ష కార్యదర్శి ఆధ్వర్యంలో జయశంకర్ సార్ 91వ జయంతి ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు రంగాచారి హాజరై మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన మహానుభావుడు ఆయన ఆలోచనలు పోరాటం మనకు మార్గదర్శకంగా నిలిచాయి, విద్యారంగంలో ఆయన చేసిన సేవలు అమోఘం ప్రజలకు హక్కుల కోసం ఆయన పోరాడారు జయశంకర్ సారు విశ్వబ్రాహ్మణ జాతిలో పుట్టడం మా అదృష్టంగా భావిస్తున్నాం విశ్వబ్రాహ్మణ సంగీయులు గ్రామ గ్రామాన జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని జయశంకర్ సార్ జయంతిని ప్రభుత్వం అధికార పూర్వకంగా జరపాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు మొగులోజు భగవత్ చారి వర్కింగ్ ప్రెసిడెంట్ పోతగంటి చంద్రమౌళి చారి ఉపాధ్యక్షులు సంతోష్ చారి ప్రధాన కార్యదర్శి చిలువుల రాజమౌళి చారి కోశాధికారి కలచర్ల కృష్ణమూర్తి టౌన్ ఉపాధ్యక్షులు చిలుముల రమణాచారి నాయకులు రమేష్ చారి కళ్యాణ్, శృంగారపు రామ్ కుమార్, కందాల స్వరూప, రాజేందర్ కిషోర్, రామ్, సురేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఎలైట్ డయాగ్నిక్ సెంటర్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్





సదాశివపేట,ఆగస్టు 6, ( తెలంగాణ పత్రిక )

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ వైద్యం నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లకుండా మన సదాశివపేట లోనే ఆధునికమైన పరికరాలతో ఏర్పాటు చేసిన కిరణ్ గౌడ్ భావన లను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రశంసించడం జరిగింది. పేదవారికి తక్కువ ధరకే వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం ఎలైట్ డయాగ్నస్టిక్స్ నిర్వాహకులు కిరణ్ గౌడ్ భావనలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, కాసాల బుచ్చిరెడ్డి, రాములు గౌడ్, సుధీర్ రెడ్డి, పెద్ద గొల్ల ఆంజనేయులు, భాస్కర్ గౌడ్, భరత్ గౌడ్, వీరేశం, మోబిన్, బరాడి శివ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బీసీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 6:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు దేశ రాజధాని ఢిల్లీలో బీసీల డిమాండ్లపై ధర్నాలు ఆందోళనలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడం పట్ల తెలంగాణ బీసీ హక్కుల సాధనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బుచ్చన్న యాదవ్ ఒక ప్రకటనలో బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగ రంగాలలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ 42 శాతం రిజర్వేషన్ ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపించి నెలలు గడిచిన దానిపై నేటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం చూస్తుంటే బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఎంత కపట ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. నేను బీసీ ప్రధానమంత్రిని అని చెప్పుకునే మోడీకి బీసీ డిమాండ్లు పట్టవా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని బిజెపి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు తెలంగాణ శాసనసభ, శాసనమండలి లో బీసీ బిల్లుకు మద్దతు పలికి కేంద్రంలో దానిని వ్యతిరేకం గా వ్యవహరించడంబిజెపి ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రి చేస్తామని ప్రగల్బాలు పలికిన బిజెపి నేతలు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే విషయంలో నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. రాష్ట్రం నుండి కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మిగతా ఎంపీలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వాన్ని, ఎంపీలను ఒప్పించి రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించాలని లేకుంటే బీసీ ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 13వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్లు పార్లమెంటులో బిల్లు పెట్టి అమలు చేసిందని కానీ బీసీల పట్ల మెతక వైఖరి వహించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి బీసీలకు రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంపై బీసీలంతా ఐక్యంగా ఉండి ప్రజా ఉద్యమా లు చేస్తామనికటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ హెచ్చరించారు.

# తెలంగాణలోనే అతి పెద్ద మట్టి గణపతికి ఇందూరులో అంకురార్పణ

**-54 అడుగుల మట్టి గణపతికి బీజేపీ ఎమ్మెల్యే దన్ పాల్ భూమిపూజ**

నిజామాబాద్ బ్యూరో - ఆగస్టు 6, (తెలంగాణ పత్రిక)



తెలంగాణలోనే అతి పెద్ద మట్టి గణపతికి ఇందూరులో అంకురార్పణ జరిగింది.. నిజామాబాద్ పోచమ్మ గల్లీలో 54 అడుగుల మట్టి గణపతి ప్రతిష్ఠాపన కోసం బీజేపీ నగర ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా భూమిపూజ చేశారు.. ఇందూర్ నగరంలోని పోచమ్మ గల్లీ రవితేజ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ మహా గణపతి నిర్మిస్తున్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దన్ పాల్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు మట్టి గణపతిని పూజించాలని కోరారు. 54 అడుగులతో తెలంగాణలో అతిపెద్ద మట్టి గణపతి నిర్మిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రవితేజ యూత్ సొసైటీని అభినదించారు.. బ్రిటిష్ పరిపాలనలో భారతీయులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో మొదలైన గణేష్ నవరాత్రులు నేడు హిందువులు జరుపుకునే పండుగలలో అతి పెద్ద పండుగగా చిన్న, పెద్ద అందరూ కలిసి జరుపుకోవడం హిందూ ధర్మానికి నిదర్శనం అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను హిందువులు ఉత్సాహంగా నియమ, నిష్టలతో జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, రవితేజ యూత్ సొసైటీ అధ్యక్షులు నీలగిరి రాజు, కన్వీనర్ కిరణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాయావర్ సాయిరాం, ఆనంద్, పవన్, పల్నాటి కార్తీక్, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బిజెపి ర్యాలీ

**-తహసీల్దార్,జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

టేక్మాల్ ఆగస్టు 6:- (తెలంగాణ పత్రిక)



టేక్మాల్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలనే దీర్ఘకాల డిమాండ్‌ను నెరవేర్చాలని కోరుతూ బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈరోజు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి, స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ముగిసింది.ర్యాలీ అనంతరం, బిజెపి నాయకులు తహసీల్దార్ మరియు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టేక్మాల్ మండలంలో ఉన్నత విద్య కోసం సరైన వసతులు లేకపోవడంతో,ఇక్కడి విద్యార్థులు ముఖ్యంగా బాలికలు,సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది వారికి ఆర్థికంగా,శారీరకంగా ఎన్నో ఇబ్బందులను కలిగిస్తోందని,చాలామంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు.టేక్మాల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని మా పిల్లలు మా కళ్ల ముందే చదువుకునే అవకాశం ఉంటు దీనివల్ల వారిపై నిఘా కూడా ఉంటుంది" అని నాయకులు తెలిపారు.ఈ డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకుని, రానున్న విద్యా సంవత్సరం నుంచే టేక్మాల్‌లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దిరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపెట్ రాజు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు నవీన్, ఉపాధ్యాక్షులు వినోద్ కుమార్, జనరల్ సెక్రటరీ సేనాపతి, సెక్రటరీ బాలరాజ్ గౌడ్, మండల నాయకులు అశోక్, వద్దె రాములు, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు మంగలి వెంకట్, బూత్ అధ్యక్షులుశ్రీకాంత్,లింగం,వీరేశం,సురేందర్,నాగరాజు,లక్ష్మీనారాయణ,నరేందర్రెడ్డి,రమేష్,శ్రీకాంత్,సుదర్శన్,పందరి,కొముర‌య్య,సామెల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జన్మదిన వేడుకలు

**ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటునాగారం లో06.08.2025 రోజు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జన్మదినం పురస్కరించుకొని ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్ సైన్సెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక అధ్యక్షత వహించి, జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ప్రాంత అస్తిత్వం కోసం చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. అనంతరం చరిత్ర విభాగాధిపతి సి హెచ్. వెంకటయ్య మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితమంతా ఆజన్మ బ్రహ్మచారిగా ఉండి తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని దార పోసి తెలంగాణ



రాష్ట్రాన్ని సాధించడంలో ప్రధాన పాత్ర వహించారని, నీళ్లు నిధులు నియామకాల కోసం వారు చేసిన కృషిని వివరించారు. తర్వాత తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేయించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్, డి. నవీన్, డాక్టర్,పి.జ్యోతి(



కోఆర్డినేటర్,) కనీస్ ఫాతిమా (ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్,) కె. సంపత్, పి. జీవవేణి, కె. రమేష్, జి. రాజశేఖర్, టి. భావన, పి. భాస్కర్, ఎం. శ్రీధర్, వి. భారతి, వి. శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన

**-పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ -**

**నర్సంపేట ఆగస్టు 6 తెలంగాణ పత్రిక**

భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కార్యాలయంలో సుష్మ స్వరాజ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అనంతరం వారు మాట్లాడుతూ....తెలంగాణ ప్రజలకు స్వరాజ్యం సాధించి పెట్టిన మహోన్నతులలో ప్రముఖులు, కేంద్ర మాజీ మంత్రి, పద్మ విభూషణ్, చిన్నమ్మ సుష్మా స్వరాజ్ కి వారి వర్ధంతి సందర్భంగా మా ఘన నివాళులు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మీ పోరాటం మరువం, తెలంగాణ ప్రజల గుండెల్లో మీ స్థానం పదిలం, తెలంగాణ చరిత్రలో మీ పాత్ర అమరం. తెలంగాణ రాష్ట్ర సాకారంలో కీలక భూమిక



పోషించిన చిన్నమ్మ.. అణువణువునా దేశభక్తిని నింపుకున్న అభినవ రాణి చెన్నమ్మ.. జాతీయ భావజాల ప్రకటనలో ఎన్నడూ వెనకాడని రాణిరుద్రమ్మ.. సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలికి వినమ్ర నివాళి అర్పించిన నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు ఈ కార్యక్రమం లో... పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, సుంకరి రవికుమార్, పోనుగోటి రవీంద్ర చారి, నర్సంపేట పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి బట్టు మదన్, మహిళ మోర్చా అధ్యక్షురాలు మార్తా సంధ్య రాణి,ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కార్యదర్శి మాస్ శివ, కోశాధికారి తౌటమ్ నిశాంత్, యువమోర్చ అధ్యక్షులు తప్పేట్ల సతీష్, వేల్పుల విక్రం, పోతురాజు కార్తీక్, హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# స్వయం ఉపాధి....మంచి జీవనోపాధి..

**-ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమంలో అమలులో భాగంగా...**

**-జిల్లా కలెక్టర్ రాజిర్షి షా**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 06:-**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని సోనాలా మండల్ కోటా కే గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజిర్షి షా పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభోత్సవానికి ముస్తాబైన పౌల్ట్రీ బ్యాక్ యార్డ్ మదర్ యూనిట్ షెడ్ మంచి జీవనోపాధి జిల్లా కలెక్టర్ రాజీర్ష షా పిడి డిఆర్ డిఓ కు ధన్యవాదాలు తెలిపిన స్వయం సహాయక సంఘంలోని గిరిజన మహిళ కుప్స శకుంతలా బాయి. ఇంద్ర మహిళా శక్తి లొ భాగంగా 2024 2025 ఆర్థిక సంవత్సరంలో సోనాల మండలంలోని కోట కే గ్రామంలోని వైష్ణవి గ్రామ సంఘం పరిధిలోని ఓం గణేశాయ స్వయం సహాయక సంఘంలోని సభ్యురాలు అయిన కుపసే శకుంతల బాయి ముందుకు రావడంతో గత సంవత్సరం జిల్లా కలెక్టర్ రాజీర్ష షా పిడి డిఆర్డి ఓ రాథోడ్ రవీందర్. ఆదిలాబాద్ కి పిలిపించి వారితో ప్రత్యక్షంగా మాట్లాడి ఇందిరా మహిళా శక్తిలో కార్యక్రమాలు అమల్లో భాగంగా నచ్చిన యూనిట్



వారికి తగువిధంగా పీఎం ఎఫ్ఎంఈ పి ఎం ఈ జి పి స్త్రీనిధి బ్యాంకు రుణాలతో యూనిట్ పెట్టుకోవడానికి కుప్సే పంచపులా భాయి తన భర్త మరిది సహకారంతో ఈ టీజీబీ సోనల బ్యాంక్ మేనేజర్ నరేంద్ర శర్మతో బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ మదర్ యూనిట్ ముందుకు రావడంతో. కుప్స పంచపుల బాయి జిల్లా పరిశ్రమల అధికారి పద్మభూషణ్ రాజ్ ఎనిమల్ హస్బెండ్రీ డాక్టర్ బాణావతి కిషన్ ను డిపిఆర్ ప్రిపేర్ చేసి టీజీబీ సోనాల బ్యాంకులో సబ్మిట్ చేయడంతో నరేంద్ర శర్మ పౌల్ట్రీ మదర్ యూనిట్ గ్రౌండ్ ఇండియన్ ప్రాసెస్ స్టార్ట్ చేశారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ పిడి డి ఆర్ డి ఓ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పౌల్ట్రీ బ్యాక్ యాడ్ మదర్ యూనిట్ స్థాపించడానికి ముందుకు వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నుంచి పౌల్ట్రీ షడ్ నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్ష షా ఆదేశాలు శాలతో కుప్స పంచపుల్ బాయి ఉపాధి హామీ ఏపీఓ జగదేరావుని కలిసి పౌల్ట్రీ షెడ్ నిర్మాణం కోసం మార్కోడు వేయించుకొని షెడ్ నిర్మాణం పూర్తి చేసుకొని. బుధవారం స్వయంగా జిల్లా కలెక్టర్ రాజిర్ష షా రాథోడ్ రవీందర్ జిల్లా జిఎం పద్మభూషణ్ రాజ్ డిపిఎం సుగంధ నరేంద్ర శర్మ ఏపీఎంలు మాధవ్ రతన్ సింగ్ ఈ జి ఎస్ జగదేవ్ డి ఆర్ పి శివశంకర్ సీసీ వివో ఏ సహాయ సహకారాలతో 8 లక్షల రూపాయలతో బ్యాక్ యాడ్ పౌల్ట్రీ మదర్ యూనిట్ స్థాపించి స్వయం ఉపాధి లభించినందుకు జిల్లా కలెక్టర్ గిరిజనులు ఎక్కువగా నివసించే గ్రామమైన సోనాల మండల కోటకి గ్రామంలో ప్రారంభోత్సవానికి వస్తున్న శుభ సందర్భంగా కుప్సీ శకుంతల జిల్లా కలెక్టర్లకు జిల్లా స్థాయి అధికారులకు బ్యాంక్ మేనేజర్ కు ఐకెపి డిపిఎం ఏపీఎం సీసీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## జానకి రామ్ రెడ్డి- కవిత వివాహ వార్షికోత్సవ సందర్భంగా నిరాశ్రయులకు భోజనాలు,దుస్తులను పంపిణీ

**-జిజేఆర్ యువసేన సభ్యులు**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 6:**

మిర్యాలగూడ పట్టణంలోని 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి కవిత దంపతులు 25 వసంతాలు పూర్తిచేసుకుని 26వ వార్షికోత్సవంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నిరాశ్రయులకు, నిరుపేదలకు జిజేఆర్ యువసేన సభ్యులు దుస్తులు భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోషల్ మీడియా కన్వీనర్ పాతూరు శరత్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో పెళ్లిరోజు వేడుకలు కానివ్వండి పుట్టినరోజు వేడుకలు



కానివ్వండి కేకులు కట్ చేసి క్యాండిల్స్ వెలిగించి బాంబులు పేల్చి హంగామా చేయడం ఫ్యాషన్ గా మారిపోయిన తరుణంలో ప్రియతమ ఎమ్మెల్యే అన్న బిఎల్ఆర్ ని ఆదర్శంగా తీసుకొని జిజేఆర్ యువసేన సభ్యులు దుస్తులు భోజనాలు పంపిణీ చేయడం నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అలాగే ఇంకా ముందు ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని మరొక్కసారి 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి దంపతులకు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిజేఆర్ యువసేన సభ్యులు దేప సైదిరెడ్డి శ్రీనివాస్ రాథోడ్ చినరాజు శంకర్ నవీన్ అరుణ్ అభిరామ్ కృష్ణా నాయక్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయం వచ్చే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

**-డి ఆర్ డి ఓ కౌసల్య దేవి**



**నర్సంపేట ఆగస్టు 6 తెలంగాణ పత్రిక**

దుగ్గొండి మండలంలోని బుధవారం రోజు డిఆర్డిఓ కౌసల్య దేవి చాపల బండ గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పనులలో భాగంగా పశువుల పాక నిర్మాణం పనులు నర్సరీ నిర్వాణ హార్టికల్చర్ కింద మామిడి తోటల పెంపకం పనులను పరిశీలించడం జరిగింది తర్వాత అడవి రంగాపురం గ్రామంలో



ఆయిల్ ఫామ్ తోటలను చూడడం జరిగింది. తర్వాత దుగ్గొండి మండల సమైక్య కార్యాలయంలో పుట్టగొడుగుల పెంపకం పైన జరుగుతున్న 10 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ఉపాధి హామీ నుండి అవకాశమున్న పండ్ల తోటలను పెంచుకొని రైతులు ఎక్కువ ఆదాయాన్ని పొందాలని తెలియజేయడం జరిగింది. మంజూరిలో ఉన్న పశువుల పాకలను తొందరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల ఎంపీడీవో అరుంధతి , ఏపిడి రేణుక దేవి, డిపిఎం సుజాత , ఏపీవో శ్రీనివాస్, ఇ సి రాజు,టి ఏ లు రాజు, భ ద్ర నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజమౌళి, ఫీల్డ్ అసిస్టెంట్ లు సుమలత, బాలు

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**-వెల్దుర్తి మండల తహశీల్దార్ బాల లక్ష్మి**



**వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,01 (తెలంగాణ పత్రిక):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ సార్ జయంతి పురస్కరించుకొని తహశీల్దార్ బాల లక్ష్మి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన జయశంకర్ సార్ సేవలు మరువలేని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, నర్సింగ్ యాదవ్, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



**తెలంగాణ పత్రిక ఆగస్టు 6,**

టేక్మాల్ మండలం కాదులూర్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా ఆదేశానుప్రకారం అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి, పన్నెండు లక్షల (1,20,0000) రుపాయలతో భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, పంచాయతీ రాజ్ శాఖ టేక్మాల్ మండల ఏఈ గోపాల్, గ్రామ అధ్యక్షులు నాయికోటి లక్ష్మి నారాయణ,సీనియర్ నాయకులు దుర్గాగౌడ్,టేక్మాల్ అంజయ్య,యూత్ అధ్యక్షులు నాయికోటి హరిప్రసాద్, వేల్పూగొండ సాయిబాబు,నాయికోటి నర్సింలు,ఎరుకల శ్రీనివాస్, బక్క సిద్దు,నాదరి రమేష్, వేల్పూగొండ రామగౌడ్, మేడబోయిన కిషన్, బాటల నర్సింలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 6 ( తెలంగాణ పత్రిక )**

గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా రంగంపల్లి టీవీఎస్ షో రూమ్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగిందనిమృతదేహాన్ని పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి గదిలో



భద్రపరిచామని మృతుడి ఆనవాళ్లు సుమారు 35-40 సంవత్సరాల వయస్సు కలిగి ఎరుపు వర్ణంలో ఉన్నాడని కుడి ఛాతి మీద త్రిశూలం దమరుకం పచ్చబొట్టు కలదు, ఎడమ భుజంపై త్రిశూలం, కుడి చేతి పై గిటార్, కత్తి, పూలతో కూడిన పచ్చబొట్లు కలవని మృతుడు నలుపు రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడు మృతుడికి సంబంధించిన సమాచారం తెలిసిన,సిఐ 8712656505 ఎస్ ఐ 8812656506 పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరని కోరారు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు

## చిన్నారులకు నులిపురుగుల నివారణ చర్యలు

**-డాక్టర్ విజయ్**

**మోట కొండూర్, తెలంగాణ పత్రిక:**

మండల పరిధిలో చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్, ఎంపీడీఓ ఆఫీస్ సూపరిండెంట్ యశోద , ఇన్చార్జి ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి , ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి అన్నారు. బుధవారం మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మండల టాస్క్ ఫోర్స్



సమావేశంలో వారు మాట్లాడారు. మోటకొండూర్ ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో,అంగన్వాడి కేంద్రాలలో 2953 మంది చిన్నారులు ఉన్నారన్నారు. ఈనెల 11న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1-19 సం. ల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని అందరి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ నరసింహ, సూపర్వైజర్ అంజుమ్, ఫార్మసిస్ట్ జగదీష్,ఆరోగ్య కార్యకర్తలు ధనమ్మ యాకయ్య, అంగన్వాడి టీచర్ రాణి, తదితర వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 06 :-**

తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాల సమస్యలు తెలుసుకోవడానికి వేదికగా ఆదిలాబాద్ లో క్యాంపు ఆఫీసు ఏర్పాటు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసం తలమడుగు, భీంపూర్, తాంసి మండలాలకు దూరం అవుతున్న



సందర్భంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గమనించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఆదిలాబాద్ పట్టణంలోని కైలాష్ నగర్ లో గల డిఆర్డిఎ గెస్ట్ హౌస్ ను బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గా కేటాయించాలని కోరి గురువారం రోజునా ఆదిలాబాద్ లో బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను మాజీ మంత్రి జోగు రామన్న తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ తాంసి, భీంపూర్, తలమడుగు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వారికి దగ్గరగా ఆదిలాబాద్ పట్టణంలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...ద

## వ్యవసాయ విద్యుత్ కోతలపై రోడ్డుపై రైతన్నల నిరసన

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 6**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధించడం వలన రైతులు కామారెడ్డి దుబ్బాక ప్రధాన రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న ఏఈ సంఘటన స్థలానికి చేరుకొని వారం రోజుల లోపల సమస్య



పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు అనంతరం రైతులు మాట్లాడుతా ఏఈ చెప్పినట్టు వారం రోజులో సమస్య పరిష్కరించకపోతే మళ్లీ పెద్ద ఎత్తున నిరసనకు దిగుతామని రైతులు తెలుపుతూ ఉదయం నాలుగు గంటలకు వచ్చిన కరెంటు సాయంత్రం నాలుగు గంటల వరకు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదనీ మధ్యలో కూడా దాదాపు 8 నుండి 10 సార్లు కరెంటు పోతుందని ఇవ్వాల్సిన సమయాన్ని కూడా నింపకుండా రైతులను ఎంతో తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నటువంటి ఈ ప్రభుత్వం పూర్తిగా రైతుల పట్ల వ్యతిరేకమైన విధానాలు అవలంబిస్తుందని ప్రభుత్వం తీరు మారకపోతే భవిష్యత్తులో రానున్న రోజులలో భారీ మూల్యం చెల్లించుకోవడం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పిఎస్ సిసి చైర్మన్ భూపతి సురేందర్, రాజుపేట మాజీ సర్పంచ్ అల్లెం సత్యం, కొత్తపల్లి మాజీ సర్పంచ్ నాగరాజు గౌడ్, శ్రీగాధ మాజీ ఉపసర్పంచ్ మహేష్, జిల్లా మాజి కోఆప్షన్ గౌసుద్దీన్, సత్యం, సుధాకర్ రావు, రమేష్, నరేష్, లింగం, సుదర్శన్, మండల కిషన్ రాజు, ఎల్లారెడ్డి తో పాటు నాలుగు గ్రామాల ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఏ అధికారిపై ఏసీబీ దాడులు

**-డ్రైవర్ ద్వారా రూ.22 వేల లంచం స్వీకారం ఆర్టీఏ అధికారి**

జగిత్యాల జిల్లా ఆగష్టు 06(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా తాటిపల్లి ఆర్‌టీఏ కార్యాలయంలో అవినీతి కల్లోలంగా బయటపడింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఆర్టీఏ అధికారి బద్రు నాయక్ తన అధికార స్థానాన్ని దుర్వినియోగం చేస్తూ ఒక వ్యక్తి నుంచి రూ. 22,000 లంచం స్వీకరించినట్లు నిర్ధారణ అయింది. ఈ వ్యవహారాన్ని గమనించిన అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు, సమాచారం మేరకు అప్రమత్తమై బుధవారం దాడులు నిర్వహించారు. లంచం మొత్తం ఆయన పర్సనల్ డ్రైవర్ ద్వారా తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు ముట్టడి చేశారు. నిఖార్సైన సాక్ష్యాలతో బద్రు నాయక్‌ను ప్రశ్నించి, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఆర్టీఏ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది. ప్రజలు, డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ల కోసం వరుసలో నిలబడే వారు అధికారుల అవినీతి మాయాజాలంలో చిక్కుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ అధికారులు పూర్తి విచారణ కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. మరిన్ని వివరాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# మధ్యాహ్నం భోజనం పథక వాగ్దానాలు నెరవేర్చాలని డిమాండ్

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 6



బుధవారం రోజున జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వర్కర్స్ గత సంవత్సరం కాలంగా వాళ్లకు బిల్లులు సక్రమంగా రావడం లేదు లేద వీలు అప్పులు చేసి మధ్యాహ్నం భోజనం కింద వాళ్ళ అప్పులు చేసిన డబ్బులతో పిల్లలకు భోజనం పెట్టడం జరుగుతుంది కాని గవర్నమెంట్ సంవత్సరం నుంచి అరకురగా డబ్బులు ఇస్తుంది జీతాలు సరిగ్గా రావడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో వాగ్దానం చేయడం జరిగింది 3000 నుంచి 10000 రూపాయల పెంచుతామని వాగ్దానం చేయడం జరిగింది కావున సకాలంలో వీళ్ళ జీతాలు చెల్లించి వాగ్దానం కూడా నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ఎమ్మెల్యే వినతి చేయడం జరిగింది దీంట్లో జగిత్యాల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్ పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగింది అలాగే దయచేసి వీళ్ళ జీతాలు
ఏ నెలది ఆ నెల చెల్లించాలని 3000 నుంచి 10000 ఆ బత్యాన్ని కూడా వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ,అలాగే అంగన్వాడికి సరఫరా చేసే కోడిగుడ్లను కూడా ప్రభుత్వమే సరపర విన్నవించడం జరిగింది మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఐకమత్యం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు

# త్రోవపై తలెత్తిన వివాదం.. వ్యక్తిపై దాడి

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 6



త్రోవ విషయంలో జరిగిన వివాదంలో ఒక వ్యక్తిపై దాడి చేసిన ఘటన జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే ఇప్పపెల్లి గ్రామానికి చెందిన ముస్కెం రాజం అనే వ్యక్తి గ్రామంలోని పంపు ప్రాంతంలో రైతులందరూ కలిసి రహదారికి మట్టిని పోసుకునే సమయంలో మోత్కూరి పెద్ద భూమయ్యతో వాగ్వాదానికి దిగాడు ఈ వాదన తీవ్ర రూపం దాల్చి రాజం భూమయ్యపై దాడికి పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు

# హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి, ప్రజాయుద్ధనౌక గద్దర్ 2 వ వర్ధంతి

తెలంగాణ పత్రిక. హుస్నాబాద్ 06



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి, ప్రజాయుద్ధనౌక గద్దర్ 2 వ వర్ధంతి వేడుకలను ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని గుర్తు చేశారు. ప్రజలందరి భాగస్వామ్యంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమవుతుందని గ్రహించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలందరికీ తెలియజేసి చైతన్య పరచారన్నారు. ఆయన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం త్యాగం చేశారని కొనియాడారు. మరోవైపు పీడిత అణగారిన వర్గాల ప్రజలను తన గేయాలతో చైతన్యపరిచి సామాజిక మార్పుకు దోహదం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ తన గేయాల ద్వారా ప్రజలను ఉత్తేజ ప్రచారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్ జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలని సూచించారు.

# ఆనందం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 6:



గోపాల్ రావు పేట్ గ్రామ సర్పంచ్ గా పనిచేసిన తాజా మాజీ కర్ర వెంకట సత్య ప్రసన్న రెడ్డి హయాంలో 2020 ఆగష్టు లో హరిత హారం లో భాగంగా నాడు నాటిన మొక్కలు నేడు ఎపు గా పెరిగాయి..పెరిగిన చెట్లు కొన్ని వేల పక్షుల కు ఆవాస యోగ్యంగా మారయని గ్రామస్తులకు ఆహ్లాదకరంగా ఉపయోగపడుతున్నాయని వాటిని చూసి సంతోషం వ్యక్తం చేసిన తాజా మాజీ సర్పంచ్ కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర వెంకట సత్య ప్రసన్న రెడ్డి.

# బ్యాంకుల నుండి ఋణం పొందండి తిరిగి చెల్లించండి

**-ఎస్బిఐ మేనేజర్ స్వానిత**

**-అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను పొందాలి: ఎస్ ఎస్ టి కౌన్సిలర్ మల్లేష్.**

గుండాల, తెలంగాణ పత్రిక:





మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఎస్బిఐ బ్యాంకు,సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో బ్యాంకుల పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగాఎస్బిఐ మేనేజర్ స్వానిత,ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ లు మాట్లాడుతూ ప్రైవేటు ఫైనాన్స్ ల ద్వారా డబ్బులు తీసుకోవద్దని అధిక వడ్డీలు వసూలు చేస్తాయి ఆర్థికంగా మీ కుటుంబాలు నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి బ్యాంకుల ద్వారా మాత్రమే రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించాలని ప్రతి ఒక ఖాతాదారులు ఆగిపోయిన ఖాతాలను కేవైసీ పత్రాలు బ్యాంకులో సమర్పించి రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.ఎస్ఎస్ టి ఎన్జీవో కౌన్సిలర్ పురుగుల మల్లేష్ మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన(20రూ.),ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(436రూ.)ఇన్సూరెన్సును చేయించుకోవాలని అలాగే 18సం.నుండి 40సం.మధ్య వయసు కలవారు అటల్ పెన్షన్ యోజన తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు ఉన్నాయని సైబర్ మోసాలకు గురి అయినట్లయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి తెలియపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది సాయికుమార్,సాంబ,ఎస్ ఎస్ టి కౌన్సిలర్ నోముల ప్రవీణ్,వివో ఏ పద్మ,మమత,రామచంద్రు,మహిళా సంఘం సభ్యులు గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు అమృతం

చెన్నూర్, తెలంగాణ పత్రిక, (మంచిర్యాల జిల్లా స్టాఫర్: తిరుపతి ) ఆగష్టు 6:



మంచిర్యాల జిల్లా లోని ఐసిడిఎస్ చెన్నూర్ ప్రాజెక్ట్, కిష్టంపేట సెక్టార్ లోని అక్కేపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి ప్రసంగిస్తు గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టత పై అవగాహన కల్పించారు. చిన్నపిల్లల బరువు ఎత్తును కొలతలు వేశారు. శిశువు పుట్టిన వెంటనే ముర్రపాలు పట్టించాలని, తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై వారు పలు సూచనలు చేశారు. వారం రోజులపాటు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ ఉమెన్స్ క్లబ్ విజయ, అక్షరాశ్యత నిపుణురాలు లిప్సిక, కిష్టంపేట సెక్టార్ లోని అంగన్వాడి ఉపాధ్యాయులు, అంగన్వాడీ సహాయకులు,గర్భిణీ స్త్రీలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో సంగారెడ్డి పట్టణం

సంగారెడ్డి ఆగస్టు 06 న్యూస్ ప్రతినిధి. (తెలంగాణ పత్రిక).



సంగారెడ్డి పట్టణ ప్రజలు సమస్యలపై పట్టించుకోని అధికారులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు. సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పర్యటన. సిపిఎం ఏరియా కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీలోని శ్రీనగర్, నలంద నగర్ లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కాలనీలో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు మున్సిపల్ అధికారులు కు విన్నవించిన పట్టించుకోవడంలేదని తెలిపారు. సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో సమస్యలతో సతమతమవుతూ ప్రొద్దున లేవగానే చేసే పనులను చేస్తున్నారు తప్ప మిగతా కాలనీలను పట్టించుకోవడంలేదని తెలిపారు ఇలాంటప్పుడు గ్రేడ్ వన్ మున్సిపల్ ఇలా అవుతుందని గ్రేడ్ 3 మున్సిపాలిటీగా పరిగణలోకి వస్తుందని సంగారెడ్డి మున్సిపల్ అధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి ప్రతి పట్టణంలో సంగారెడ్డి కాలనీలలో అన్ని తిరిగి చూడాలని ఒక్కొక్క కాలనీ ఒక రకంగా మారిపోతుందని ఇలాంటి అప్పుడు మున్సిపల్ అధికారులు పట్టించుకోని మురుగునీటి సమస్య, మంచినీటి సమస్య లో ఎన్ని సమస్యలతో సతమవుతున్న ప్రజలకు రోడ్లు లేని కాలనీలు కూడా ఉన్నాయి కనుక అలాంటప్పుడు మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా ఉంటే ఏమవుతుందని సిపిఎం నాయకులు తెలిపారు.

# యువత ను మత్తులో ముంచి జీవితాలను చిత్తు చేసే గంజాయిని తరిమేద్దాం

**-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 6:





విద్యార్థు లు, యువత గంజాయికి, డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ యువతకి పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్) కమిటి అధ్వర్యంలో తడకమళ్ళ గ్రామం లో ర్యాలీ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గంజాయి, డ్రగ్సు నిర్మూ లించాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్పు నిషేదించాలని అనేకమంది విద్యార్థులు యువత గంజా యికి డ్రగ్సుకు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. గంజాయి సేవించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను, శక్తిసామర్థ్యా లను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నా రని, గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుందని, యువత ను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ. వినియోగానికి అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా గంజాయి డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. నిరంతరం నిఘా పెట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాల న్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసికట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందని, డీవైఎఫ్ ఐ నిర్వహించే కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్పు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించి యువత ప్రాణాలను కాపాడాలన్నారు.జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వా లుఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతోనే యువత చెడు వ్యసానాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య నాయకులు జిల్లా నగేష్,పంగ అశోక్, జిల్లోజు శ్రీను, కుమ్మరి సైదులు, గుండా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడి బీసీల డిమాండ్స్ ఆమోదించాలి

**-పల్నాటి యాదయ్య**

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 06, తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ కేంద్రంలో జరిగిన బిసి హక్కుల సాధన సమితి సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దేశ రాజధాని ఢిల్లీలో బీసీ డిమాండ్స్ పై పోరాటాలు ధర్నాలు ఆందోళనలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం దారుణమని అన్నారు.స్థానిక సంస్థలలో ,విద్యా ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి నెలలు గడుస్తున్నా మొద్దు నిద్రలో ఉండడ మేంటన్నారు. బీసీ ప్రధానమంత్రిని అని చెప్పుకునే మోడీ బీసీల డిమాండ్స్ పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బిజెపి ఎమ్మెల్యేలుఎమ్మెల్సీలుశాసనసభలో,శాసనమండలిలో బిల్లులకుమద్దతు పలికి , కేంద్రంలో దానిని వ్యతిరేకించడం ద్వంద వైఖరికి నిదర్శనం కాదా అని అన్నారు. మేము అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించిన బిజెపి స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ పెంచే విషయంలో ఆడుతున్న నాటకంతో దాని బీసీ వ్యతిరేక నిజ స్వరూపం బయటపడుతున్నదన్నారు. రాష్ట్రం నుండి మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజయ్ ఎంపీలుగా ఉన్న అరవింద్ తో సహా మిగతా ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నలభై రెండు శాతం రిజర్వేషన్ బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించే విధంగా కృషి చేయకపోతే చరిత్రలో బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన హెచ్చరించారు. బీసీ డిమాండ్స్ పై ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని వారికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి అన్నారు బిసి సంఘం నాయకులు . ప్రభు లింగం. బాతరాజు నర్సింహ . నరేందర్ ఆర్ రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

జమ్మికుంట ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిదన్నారు. విద్యార్థి దశ నుంచే తెలం'గానం'ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన అన్నారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించారన్నారు. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్ అని, అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు జయంశకర్ అన్నారు. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసారన్నారు. తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నదని, ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి ప్రొఫెసర్ జయశంకర్ అని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్ లతో పాటు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాదికి రూ.300 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ లక్ష్యాన్ని సాధిస్తారా

-అందుకు ఎదురవుతున్న సవాళ్లేంటి..
-కేంద్రం అనుసరిస్తున్న ప్రణాళికలు ఏంటి.
-లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఢిల్లీ: దేశీయంగా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను 300 బిలియన్ల డాలర్ల ( రూ. 25 లక్షల కోట్ల) గరిష్టానికి చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం లోక్ సభలో ప్రశ్నించారు. సవాళ్లను అధిగమించేందుకు.. ఎలాంటి ప్రణాళికను అనుసరిస్తున్నారని అడిగారు. దీనికి కేంద్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ( ఐటీ ), ఎలక్ట్రానిక్స్ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు 2014-15లో ఎలక్ట్రానిక్



గూడ్స్ ఉత్పత్తులు రూ. 1.9 లక్షల కోట్లు గా ఉన్నాయని, 2024-25 నాటికి రూ. 11.3 లక్షల కోట్లకు చేరాయని, ఆరు రెట్లు పెరిగినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. 2014-15 నుంచి 2024-25 దాకా రూ. 3.3 లక్షల కోట్లకు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ఎగుమతి చేరిందని, 8 రెట్లకు పెరిగినట్లు పేర్కొన్నారు. గతంలో దేశంలో రెండు మొబైళ్ల తయారీ పరిశ్రమలు ఉండగా.. ఈ ఏడాదికి 300 యూనిట్లకు చేరాయని, సగటున మొబైల్ ఫోన్ల ఉత్పత్తి రూ. 5.5 లక్షల కోట్లకు చేరిందని వివరించారు. మొబైల్ ఫోన్ల ఎగుమతి రూ. 2 లక్షల కోట్లకు చేరిందని.. ఇది 127% రెట్టింపును అందుకుందని తెలిపారు. దేశీయంగా తయారీని పెంచడానికి.. వ్యూహాత్మక కార్యక్రమాలు చేపడుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఐటీ హార్డ్ వేర్ కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, ఎలక్ట్రానిక్ భాగాలు, సెమీ కండక్టర్ల తయారీని ప్రోత్సహించే పథకం, మేక్ ఇన్ ఇండియాకు ప్రాధాన్యత, ప్రాథమిక కస్టమ్ సుంకం పై మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. వంద శాతం ఎఫ్ డీఐ ని అనుమతించి.. దేశంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# తల్లిపాలతోనే పిల్లలకు వ్యాధి నిరోధకత డిప్యూటీ డెమో వరంగల్ అనిల్ కుమార్

నర్సంపేట ఆగస్టు 6 తెలంగాణ పత్రిక

తల్లిపాలతోనే పిల్లలకు వ్యాధి నిరోధకత శక్తి పెరుగుతుందని డిప్యూటీ డెమో అనిల్ కుమార్ తెలిపారు. నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి పల్లె దావఖానలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ... ప్రసవం అయిన గంటలోపు ముర్రుపాలు బిడ్డకు పట్టించాలన్నారు. తల్లిపాల వల్ల బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుందన్నారు. ఏడు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటుగా అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. తల్లిపాలు పిల్లల ఎదుగుదలకు, మానసిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన బాలింతలు బరువు తగ్గుతారు. గర్భాశయం సాధారణ



స్థితికి వచ్చి క్యాన్సర్లు రాకుండా ఉంటాయన్నారు. కాబట్టి ప్రతి బిడ్డ తన తల్లిపాలు తాగే హక్కును పొందేలా చూడాలన్నారు. ప్రతి ఏడాది తల్లిపాల ప్రాముఖ్యతపై ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడు వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ వసంత కుమారి, ఏ.ఎన్.ఎం సరిత, అంగన్వాడీ టీచర్లు ఎన్. రమాదేవి, సుమత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కృషి,వెలకట్టలేనిది : బానుక మల్లికార్జున్

-నివాళులు అర్పించిన ఓం ప్రకాశ్ యాదవ్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్06 తెలంగాణ పత్రిక :

న్యూ బోయినపల్లి జయనగర్ చౌరస్తా ఆటోయూనియన్,ఓం ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గం సభ్యుడు బానుక మల్లికార్జున్,బి.ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిలుగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు. ఈ సందర్భంగా భానుక మల్లికార్జున్ మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మహోన్నతమైన వ్యక్తి గా,తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని భానుక మల్లికార్జున్ ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ యాదవ్ మిత్ర మండలి బానుక మల్లికార్జున్, బి.ఎన్ శ్రీనివాసు ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్ యాదవ్,బి.ఎన్ శ్రీనివాస్,జి.శ్రీను ముదిరాజ్, పిట్టలరాజు ముదిరాజ్,శ్రీనివాస్ రెడ్డి,రవి గౌడ్,అశోక్,కుమార్,టీ.ఎన్ నరహరి,లీడర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం

-నేటినుంచే ఫల పంచామృత అభిషేకాలు, మంగళద్రవ్యాభిషేకాలు ప్రారంభం
- శుక్రవారం ఉదయం దేవాలయంలో మహాహారతి, ప్రత్యేక పూజలు, సాయంత్రం వరలక్ష్మి వ్రతం

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 6 :

కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఈనెల 7, 8 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతాభిషేకం,



మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం - వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగునీరు, పెండల్స్, కూలర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# బెల్ట్ షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

-పిడిఎస్యుఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్

హుజురాబాద్ ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాల్లోని వైన్ షాపుల నుంచి యథేచ్ఛగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అవుతోందని, దీనిపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా, పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అధిక ధరలు, నాణ్యతలేని ఆహారం అంగిడి కుమార్ మాట్లాడుతూ... బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్ళలో గంటల తరబడి మద్యం మద్యం సేవిస్తూ అమ్మకాలు జరుగుతున్నాయని దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం అమ్ముతూ ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారని, అంతేకాకుండా



నాణ్యతలేని తినుబండారాలు అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నారని ఆరోపించారు. వైన్ షాపుల లైసెన్స్‌లు రద్దు చేయాలి బెల్ట్ షాపులను నడుపుతున్న వైన్ షాపుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని ఆయన ఎక్సైజ్ శాఖను డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపుల యజమానులపైనా, వాటి నిర్వాహకులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జగన్ తదితరులు పాల్గొన్నారు. బెల్ట్ షాపుల దందాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అంగిడి కుమార్ హెచ్చరించారు.

# అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు

తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, ఆగష్టు 06. (రిపోర్టార్ వంకాయల కార్తీక్)

చందుర్తి మండలం దేవుని తండా గ్రామం లో అంగన్వాడీ కేంద్రం లో బుధవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3 సంవత్సరాల పాప నునవత్ శైలజ నరేష్ కూతురు అనన్య కు అంగన్వాడీ టీచర్ పరిమళ అక్షరాభ్యాసం చేసారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పరిమళ మాట్లాడుతూ,తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్య క్రమం ముఖ్యఉద్దేశం అని ఆమె



చెప్పారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రుపాలు)అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశు వును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కఅంగన్వాడీ టీచర్ పరిమళ,మరియు సిబ్బంది, ప్రైమరీ స్కూల్ టీచర్లు, రమేష్, సురేష్, ఏ ఎన్

## తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా తో సమానం

-సూపర్వైజర్ సిహెచ్.కుమారి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 6:



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని సీతారాంపురం సెక్టార్ సీతారాంపురం.. 2-2.. సిడిపిఓ మమత మేడం ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో సూపర్వైజర్ సిహెచ్ పద్మ లీలా కుమారి మాట్లాడుతూ గర్భిణీ ప్రసవించిన తర్వాత వచ్చే మురుపాలను బిడ్డకు గంటల్లోపు పట్టించాలని ఆ యొక్క ముర్రుపాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని ఆ యొక్క పాలు త్రాగించడం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా తో సమానం అన్నారు. అలాగే బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని తెలియజేశారు. గృహ సందర్శనలో ఆరు నెలల నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు.... ఆపై పిల్లలకు హైజినిక్ గురించి వివరిస్తూ హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమాదేవి,మీరాజ్ సుల్తానా,ఆయా పూర్ణిమ,ఏఎన్ఎం .శోభారాణి ఆశ వర్కర్. ప్రవీణ,అమృత లక్ష్మి గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తల్లులు ఇతరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించిన

-ఎస్ ఐ గోవర్ధన్

నల్లబెల్లి ఆగస్టు 6 తెలంగాణ పత్రిక



శ్రీవిద్యానికేతన్ హై స్కూల్ నల్లబెల్లి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై గోవర్ధన్ అవగాహన కల్పించడం జరిగింది. ప్రస్తుతం సమాజంలో ఆన్లైన్ మోసాలు, డేటా హ్యాకింగ్, ఫేక్ అకౌంట్లు వంటి సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని వివరించారు విద్యార్థులకు ఉపాధ్యాయులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ బలమైన పాస్వర్డ్ వాడకం అనుమానస్పద లింకులను క్లిక్ చేయకుండా తగిన జాగ్రత్తలు పాటించడం వ్యక్తిగత సమాచారాన్ని ఆన్లైన్ లో పంచుకోవద్దు ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులందరూ ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏవైనా అనుమానాస్పద చర్యలు ఎదురైతే 1930 నెంబర్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చివరగా సురక్షిత ఆన్లైన్ వినియోగం మన బాధ్యత అనే నినాదంతో ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

సంగారెడ్డి ఆగస్టు 06, న్యూస్ ప్రతినిధి, (తెలంగాణ పత్రిక)



సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమం ఘనంగా బుధవారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణకు సిద్ధాంతకర్త ప్రొపోసర్ జయశంకర్ జయంతి వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. గల్లి నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాన్ని తెలంగాణ వచ్చేవరకు నడిపినటువంటి వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ఆయన తెలిపారు. ఎన్నో అవమానాలకు భరించి తెలంగాణలో అన్యాయాల పట్ల ఉద్యమంలోకి దిగి అనేక ప్రాంతాల వారిని సంఘటితం చేసి తెలంగాణ వచ్చేవరకు ఊపిరి పోసుకొని తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సూర్య ప్రకాష్, డిప్యూటీ ఈ రఘునాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ లో తేజస్ ఆహార ప్రాసెసింగ్ యంత్రాల ప్రదర్శన

తెలంగాణ పత్రిక. హుస్నాబాద్ 06



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ లో తేజస్ ఆహార ప్రాసెసింగ్ యంత్రాల ప్రదర్శన కొనసాగుతోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనను మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సందర్శించారు. రెండు రోజులుగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ఐకెపి మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున సందర్శించడం జరిగిందని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. ఆహార ప్రాసెసింగ్ యంత్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షకు 35% సబ్సిడీతో అందిస్తున్నాయని వెల్లడించారు. అన్ని రకాల రెడీమేడ్ వంట సామాగ్రిని వినియోగిస్తున్న నేటి రోజుల్లో ఆహార యంత్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గ్రామాలలో ఉండే మహిళా సంఘాల సభ్యులు ఈ యంత్రాలను వినియోగిస్తే లాభదాయకంగా ఉంటుందనే ఉద్దేశంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో వీటి ప్రదర్శనను హుస్నాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసక్తి ఉన్న మహిళా సంఘాల సభ్యులు మంత్రి పిఏ మల్లేశం ను కలిస్తే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేస్తారన్నారు.

## జగ్గారెడ్డి కూతురు జయ రెడ్డి వివాహానికి లక్ష 25 వేల రూపాయల చీరను బహుకరించిన కాంగ్రెస్ యువ నాయకుడు పోలీస్ కృష్ణ

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు6)



టిపిసిసి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూతురు జయ రెడ్డి వివాహానికి లక్ష 25 వేల రూపాయల చీరను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పోలీస్ కృష్ణ బహుకరించారు , ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పోలీస్ కృష్ణ మాట్లాడుతూ నిర్మల జగ్గారెడ్డి తనకు అన్ని విధాలుగా వెన్ను తట్టి ప్రోత్సహించిన తనకు ఇబ్బందుల్లో కూడా సహకరించిన జగ్గారెడ్డి అని అన్నారు, దేశ రాజకీయాలలో జగ్గారెడ్డి ప్రజల్లో ప్రత్యేక అభిమానం ఉందని ఎంతోమందినీ ఇబ్బందుల్లో ఆదుకున్న మంచి వ్యక్తి జగ్గారెడ్డి అని తెలిపారు,

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## డిల్లీలో బీసీల ధర్నా లో పాల్గొన్న మానకొండూర్ బిసి నాయకులు




**కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 6:**

స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ ఉపాధి కల్పన రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమం విజయవంతమైంది. ఈ ధర్నాకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారీగా బీసీ నాయకులు భారీగా ఢిల్లీకి తరలి వచ్చారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆ నియోజకవర్గం నుంచి బీసీ నాయకులు హాజరయ్యారు. కోమటిరెడ్డి పద్మారెడ్డితోపాటు పోతుగంటి శ్రీనివాస్, తమ్మనవేణి రాములు యాదవ్, కానిగంటి మల్లికార్జున్, బుర్ర తిరుపతి గౌడ్, వాసాల తిరుపతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ



**దేవరుప్పుల, ఆగష్టు 6 (తెలంగాణ పత్రిక):**

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ మురళీధర్ అధ్యక్షన డాక్టర్ వెన్నెల జన్మ దినం పురస్కరించుకొని మండలంలోని సీతారాంపురం లోని అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి. రమేష్ నాయక్, కోశాధికారి సుందర్ ప్రతినిధులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, తీపిరశెట్టి లక్ష్మణ్, యాదగిరి గౌడ్, బుక్క శ్రీనివాస్, సావని సోమేష్, చారిటీ సభ్యులు నాగరాజు, ఆశ్రమ మేనేజర్ బ్రహ్మచారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ ని సన్మానించిన జర్నలిస్టులు

**ఆత్మకూర్ (యం), తెలంగాణ పత్రిక:**



మండల కేంద్రంలో ఇటీవల నూతన ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సిఐ ఎస్.లింగయ్య ను మండల జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మచ్చ రమేష్, టిఎంజెఎఫ్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్, టీజేయు అధ్యక్షులు గడ్డం నాగరాజు,మేడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీ ఎం జె ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**ఆత్మకూర్ (ఎం), తెలంగాణ పత్రిక:**



మండల కేంద్రంలోబుధవారం తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరంమండల కమిటీని రాష్ట్ర నాయకులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.టీ.ఎం.జె.ఎఫ్ మండల అధ్యక్షుడిగా మేడి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వస్తువుల నరేష్,ప్రధాన కార్యదర్శిగా మేడి స్వామి,కోశాధికారిగా మేడి అంజయ్య,కార్యదర్శిగా సంఘపాక సతీష్,సభ్యులు గడ్డం నాగరాజు లను

## డిజిటల్ మోసాలపై అవగాహన సదస్సు



**గంగాధర, ఆగష్టు 6 (తెలంగాణ పత్రిక):**

'సైబర్ జాగ్రూక్త దివస్' సందర్భంగా గంగాధర మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ ఇంటర్మీడియట్ కళాశాలలో బుధవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగాధర ఎస్సై వంశీకృష్ణ హాజరై మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ఇలాంటివి వాటిపైన అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపారం పెట్టుబడి మోసాలు, పార్ట్ టైం ఉద్యోగాల పేరిట మోసాలు, గుర్తింపు దొంగతనం, క్రెడిట్ కార్డుల దుర్వినియోగం, నకిలీ రుణ యాప్లు, రుణ మోసాలు, ఆన్లైన్ షాపింగ్ లో వస్తువులు డెలివరీ కాకపోవడం, ఇలా పలు మోసాల రూపాలను వివరించారు. ఆన్లైన్ భద్రతా చిట్కాలు గురించి విద్యార్థులకు సూచనలు చేశారు. డిజిటల్ ప్రపంచంలో మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం తక్షణమే ఆమోదించాలి

**-మనువాద విధానాల్లో భాగంగానే బీసీల పట్ల బిజెపి వివక్షత**

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**-చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసిన పార్టీ కార్యకర్తలు**

**నర్సంపేట ఆగస్టు 6 తెలంగాణ పత్రిక**

బిజెపి మనువాద విధానాల్లో భాగంగానే బీసీ రిజర్వేషన్ల చట్టంకు కేంద్రం మోకలడ్డుతున్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. బీసీలపై ఎంత మాత్రం ప్రేమ ఉన్న తక్షణమే తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లుకు తక్షణమే పార్లమెంటులో ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఎం సి పి ఐ (యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల పట్ల బిజెపి మోడీ కేంద్ర ప్రభుత్వ వైఖరిన నిరసిస్తూ వరంగల్ చౌరస్తాలో ఆందోళన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించకుండా అణచివేస్తూ దోచుకుంటున్నారని అందుకు బిజెపి పాలకులు అన్ని విధాల ప్రయత్నిస్తున్నదని మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నదని ఈ క్రమంలో జనాభాలో ఐదు



ఆరు శాతం లేని అగ్రవర్ణ కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి 50% పైగా ఉన్న బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని తీసుకురావడానికి అనేక అడ్డంకులు కల్పిస్తూ బీసీలకు తీరని అన్యాయాన్ని చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా చాలా వెనుకబడిపోతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం పొందలేకపోతున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనువిప్పు కలిగి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానించిన కేంద్ర ప్రభుత్వం కుంటి షాపులతో ఆమోదించకుండా రాజకీయ లబ్ధి కోసం దొంగ దొంగ అన్న చందంగా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆరోపించారు. బీసీలకు అన్ని రంగాల్లో జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటిస్తే అభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలపై వివక్షతను విడనాడి కుంటి సాకులు చెప్పకుండా తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం అమలయ్యే విధంగా తక్షణమే పార్లమెంట్లో ఆమోదించాలని లేకపోతే బీసీలంతా రాజకీయాలకు అతీతంగా బిజెపి మోడీ పాలనకు తగిన విధమైన గుణపాటాన్ని చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా నగర కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి మాలోతు ప్రత్యూష ఎగ్గని మల్లికార్జున్ బిఎల్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఐతం నాగేష్ పార్టీ నగర నాయకులు పరిమళ గోవర్ధన్ రాజు మహమ్మద్ మహబూబ్ పాషా మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య గణిపాక ఓదేలు హైమద్ రాయినేని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరిగా అమ్మాయి కనిపిస్తే నరబలి







**-ధర్మస్థల పుణ్యక్షేత్రం కేసులో విస్తుపోయే నిజాలు.**

**-వంధ ఎముకలు మూడు అస్తిపంజరాలు లభ్యము.**

**తెలంగాణ పత్రిక బ్యూరో (తెలంగాణ పత్రిక)**

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థల పుణ్యక్షేత్రం కేసులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి.ధర్మస్థల ప్రాంతంలో ఒంటరిగా ఏ అమ్మాయి కనిపించినా క్షుద్రపూజలు చేసి వారిని నరబలి ఇచ్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఆలయ ప్రాంతంలో ఏ యువతి ఒంటరిగా కనిపించిన జీవించే అవకాశం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్షుద్రపూజల కోసం కేవలం ఒంటరి అమ్మాయిలను టార్గెట్ చేసి నరబలి ఇచ్చేవారట.ఇలా నరబలి ఇచ్చిన తర్వాత ఆ శవాలను రహస్యంగా పూడ్చి పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది.ఇలా వందల మందికి పైగా మహిళలను నరబలి ఇచ్చి వారి జీవితాలను నాశనం చేశారని దర్యాప్తులో తెలుస్తోంది. చేతబడులు చేసి స్థానిక ప్రజలను భయానికి గురి చేసేవారట.దీంతో ఆ ప్రాంతానికి ఎక్కువగా ఎవరు వెళ్లిన దాఖలులు లేవు.ఎందరో అమ్మాయిలను ధర్మస్థల అటవీ ప్రాంతంలో పూడ్చి పెట్టారని ఇటీవల ఓ మాజీ పారిశుధ్య కార్మికుడు ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ ధర్మ స్థల కేసు దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది.సిట్ ఈ కేసుదర్యాప్తు వేగవంతం చేసింది.

**యువతి అనుమానాస్పద మృతితో...?**

కొన్నేళ్ల కిందట ఓ వైద్య విద్యార్థిని ధర్మస్థల క్షేత్రంలో అనుమానాస్పదంగా కనిపించకుండా పోయింది.దీంతో ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.కానీ పోలీసులు ఈ కేసును అసలు సీరియస్ గా తీసుకోలేదు. కనీసం కేసు కూడా ఫైల్ చేయలేదు. కాళ్లు అరిగిపోయేలా ఆ వైద్య విద్యార్థిని తల్లి పోలీసుల చుట్టూ తిరిగింది.చివరకు మాజీ పారిశుద్ధ్య కార్మికుడు లేఖతో ఈ ధర్మస్థల కేసు వెలుగులోకి వచ్చింది.ఈ పుణ్య క్షేత్రంలో ఎన్నో వందల మహిళలు, విద్యార్థినులు అదృశ్యమయ్యారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఒంటరిగా అమ్మాయిలు ఇక్కడికి వెళ్లాలంటే భయపడుతున్నారని వాదనలు కూడా వినిపిస్తున్నాయి.వీరిపై అత్యాచారం చేసి,బట్టలు లేకుండా, మృతదేహాలను ఈ నేత్రావతి నది ఒడ్డున పడేసినట్లు సమాచారం. ఇలా ఎందరో అమ్మాయిలు ఈ ధర్మస్థల కేసులో బలి అయినట్లు తెలుస్తోంది.

**తానే పూడ్చిపెట్టినట్లు..ఎస్పీకి లేక...!**

ధర్మస్థల పుణ్యక్షేత్రం ప్రాంతంలో పనిచేసే ఓ పారిశుద్ధ్య కార్మికుడు జిల్లా ఎస్పీకి లేఖ రాశారు.ఎందరో మహిళా మృతదేహాలను 1995-2014 సమయంలో తన చేతుల మీదుగా రహస్యంగానే పాతిపెట్టినట్లు మృతదేహాలు అన్నింటిని కూడా బలవంతంగా పాతిపెట్టాలని తనపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు.అతను ఇప్పుడు పోలీసులకు లేఖ ద్వారా తెలియజేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.ఈ కేసులో సిట్ దర్యాప్తు వేగవంతంగా జరుగుతోంది.ఇటీవల సిట్ జరిపిన తవ్వకాల్లో 13 ఏళ్ల బాలిక అస్థిపంజరంతో పాటు లో దుస్తులు, ఎముకలు లభించాయి.వీటిని ఫోరెన్సిక్ నిపుణులకు పంపించినట్లు సిట్ అధికారులు తెలిపారు.

**100 ఎముకలు 3 అస్తిపంజరాలు లభ్యం...!**

ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఆధ్వర్యంలో జరుపుతున్న తవ్వకాలలో ఇప్పటి వరకు 100 ఎముకలు లభ్యమయ్యాయి. మరో 3 అస్థిపంజరాలు లభ్యమయ్యాయనే ప్రచారాన్ని సిట్ తోసిపుచ్చింది. ఫిర్యాదుదారు చూపించిన 13 ప్రదేశాలకుగాను ఇప్పటి వరకు 12 ప్రదేశాల్లో తవ్వకాలు జరిపారు. బుధవారం 13వ ప్రదేశంలో తవ్వకాలు చేపట్టనున్నారు.అవసరమైతే మరిన్ని ప్రాంతాల్లోనూ తవ్వకాలకు సిద్ధంగా ఉన్నామని సిట్ వర్గాలు తెలిపాయి.6వ ప్రదేశంలోనూ,11వ ప్రదేశానికి 100 మీటర్ల దూరంలోని 11-ఏ ప్రదేశంలోనూ ఎముకలు లభించాయి. ఆ ఎముకలను ఫోరెన్సిక్ నిపుణులు పరీక్షిస్తున్నారు.11వ ప్రదేశంలో కాకుండా బంగ్లగుడ్డపై తవ్వకాలు జరపాలని ఫిర్యాదుదారు కోరిన నేపథ్యంలో అక్కడ(11-ఏ) జరిపిన తవ్వకాలలో ఒక అస్థిపంజరం లభించింది.అయితే,11-ఏ ప్రదేశంలో కనీసం మూడు అస్థిపంజరాలు లభించాయని బాధితుల తరఫు న్యాయవాదులు తెలిపారు.వాటిలో ఒకటి మహిళదని,అక్కడ చీర కూడా లభ్యమైందని చెప్పారు.అయితే, దీన్ని పోలీసులు తోసిపుచ్చారు.

## ఘనంగా జయశంకర్ సార్ జయంతి- గద్దర్ వర్ధంతి వేడుకలు



**దేవరుప్పుల,ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి, ప్రజాయుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రేణులు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాం అధ్యక్షతన జయశంకర్ సార్ చిత్రపటానికి, గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ధర్మారెడ్డి, సురేష్ బాబు , యాక స్వామి, వెంకన్న, గణేష్, నాగరాజు, రామచంద్రనాయక్, దశరథ, రమేష్, రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డ పెళ్లికి పుస్తె-మట్టెలు వితరణ



**ముస్తాబాద్ ఆగష్టు 06(తెలంగాణ పత్రిక):**

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన ఈరవేణి పుష్పల-కీ,,శే,,రవి ల రెండవ కుమార్తె రమ్య వివాహం శుక్రవారం రోజున ఉన్నందున వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న కోల కృష్ణగౌడ్ గూడెం వాస్తవ్యులు చిట్నేని వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా ఈరోజు పుస్తె-మట్టెలు వితరణ చేయటం జరిగింది.అడిగిన వెంటనే నిరుపేద కుటుంబాలకు అన్నిరకాలుగా సహాయం చేస్తున్న చిట్నేని వెంకటేశ్వరరావుకి,విద్యాసాగర్ రావుకి పోతుగల్ గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కిట్టు,నాని,శ్రీనివాస్ గౌడ్, కోడిముంజ శ్రీనివాస్,తారకేశ్వర్ రావు,కంచెం స్వామి,నిశ్వంత్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్

**హుజురాబాద్ ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)**



జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి వంశీ వర్షిని దంపతుల కూతురు కర్ణ వేదనం ఫంక్షన్ పట్టణంలోని వినాయక గార్డెన్ లో ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఎంత ఎదిగిన కన్నతల్లిని ఉన్న ఊరును మరచిపోవద్దని మా గ్రామానికి చెందిన తమ్ముడు లాంటి వ్యక్తి రాచపల్లి వంశీ తన కూతురు కర్ణ వేదనం కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం సంతోషంగా ఉందని నేను వెళ్లి ఆ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రమేష్ తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ నాయకులు జెకె నాయకులు జవ్వాజి చిరంజీవి, రాపర్తి అఖిల్ గౌడ్, కటుకోజ్వల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిది

**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 6**



తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి తల్లిపాలు బిడ్డకు దేవుడు ఇచ్చిన వరం లాంటిది, శ్రేయస్సు కరమైనది బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు త్రాగించాలి గంటలోపు వచ్చే పాలని ముర్రి పాలు అంటారు. ఈ పాలు బిడ్డలకు పట్టించడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బిడ్డని జీవితాంతం అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతాయి.బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు కేవలం తల్లిపాలు త్రాగించాలి ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారాన్ని అందించాలి గర్భిణిగా ఉన్నప్పటి నుండి తల్లి పోషక ఆహారాన్ని తీసుకోవాలి పాలు పండ్లు,గుడ్లు ఆకుకూరలు పప్పు ధాన్యాలు చిరుధాన్యాలు రోజువారి ఆహార విధానంలో ఉండే విధంగా చూసుకోవాలి అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించడమైనది . ఈ కార్యక్రమం భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ లత, హెల్త్ సూపర్వైజర్ టీ.భారతి, ఏ.ఎన్.ఎం అరుణ,ఆశ వర్కర్ సుజాత ,లక్ష్మి అంగన్వాడి టీచర్స్, బాలింతలు ,గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అస్తమించిన... అరుణ కిరణం..

మణుగూరు ఆగస్టు 6, తెలంగాణ పత్రిక.





రాజుల అరాచకాలకు విసుగుచెంది... ఎర్రజెండా చేతపట్టి... దొరలను ఎదిరించి... ఉద్యమ జీవితం ప్రారంభించిన అమరుడు కామ్రేడ్ అయోధ్య మణుగూరు మండలం రామాంజారం లో ప్రారంభమైన ఉద్యమ ప్రస్థానం... ఆయన తెగువ, పోరాట పటిమ జిల్లా, రాష్ట్ర స్థాయికి చేర్చాయి... అయోధ్య ముక్కుసూటి తనం... నిజాయితీ... ఆయన్ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసాయని తెలంగాణ రాష్ట్ర ఆంధ్రప్రభ దినపత్రిక జనరల్ మేనేజర్ మంగళవారం ఒక ప్రకటనలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య తాను ఎదుగుతూ... ఎంతో మందిని పోరుబాట లోకి తెచ్చి. కమ్యూనిస్టు పార్టీని బూర్గంపాడు నియోజకవర్గ పరిధిలో తిరుగులేని శక్తి గా మార్చిన మహనీయుడు కామ్రేడ్ అయోధ్య అని కొనియాడారు. నాలుగు దశాబ్దాలుగా మణుగూరు ప్రాంతంలో ఎర్రజెండా అభ్యర్థులను ఎమ్మెల్యేలు గా, ఎంపీ లు గెలిపించి ఘన చరిత్ర ఆయనకే దక్కిందని తెలిపారు.ఎవరు గెలవలన్నా అయోధ్య సపోర్ట్ అనివార్యంగా అవసరం. ఎదిగిన కొద్దీ ఒదగమని... తాను పాటిస్తూ, ఇతరుల కు ఆదర్శంగా నిలిచారని అన్నారు. అదేవిధంగా నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పరితపించిన అమరజీవి అయోధ్య. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వొచ్చినా వెనుకడుగు వేయకుండా, నిస్వార్థంగా ముందుకు సాగుతూ నేటి తరానికి మార్గదర్శకులుగా అయోధ్య నిలిచారని అన్నారు. పసునూరి రమేష్ తన జర్నలిస్ట్ జీవితం లో చాలామంది నాయకులను, ప్రజాప్రతినిధులను చూసానని, కానీ కరుడుగట్టిన అయోధ్య లాంటి నాయకుణ్ణి మాత్రం చూడలేదు అని అన్నారు.

మణుగూరు ప్రాంత అభివృద్ధి కి ఆయన చేసిన మేలు ఈ గడ్డ ఎన్నటికీ మారువదని అన్నారు. నియోజకవర్గ పరిధిలో అయోధ్య పెరు తెలియని పల్లె లేదంటే అతిశయోక్తి లేదు అని పేర్కొన్నారు. అలాగే కమ్యూనిస్టు యోధుడు అయోధ్య తన మా కుటుంబానికి ఆత్మీయులు, మాకు ఆదర్శప్రాయులు అని గుర్తు చేశారు. కామ్రేడ్ అయోధ్య నేడు సూర్యాపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలియగానే తీవ్ర మనస్తాపానికి గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. వారి మరణ వార్త కలచివేసిందని, వారి అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ సందర్భంగా తెలిపారు.

# నిషేధం మాటున విక్రయాలు...

-మనిషి జీవితంలో భాగమైన ప్లాస్టిక్

-ప్రజల్లో కొరవడిన చైతన్యం

-యదేచ్ఛగా కొనసాగుతున్న వాడకం

-తూతు మంత్ర దాడులతో

-సరిపెడుతున్న అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 6 తెలంగాణ పత్రిక





పర్యావరణానికి పెనుభూతంగా మరి నా ప్లాస్టిక్ భూతా0 పై నియంత్రణ కోరవడింది. యదేచ్ఛగా విక్రయలు... విచ్చలవిడిగా వినియోగం జరుగుతుంది. అవగాహన రహిత్యముతో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను మురికి కాలువలో పడి వేస్తున్నారు. దీంతో నీరు వెళ్లక ఎక్కడికి అక్కడ నిల్వ ఉండి రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. స్వచ్ఛభారత్,స్వచ్ఛ తెలంగాణ ప్లాస్టిక్ వ్యర్థాలే నిరోధకాలుగా మారాయి.అధికారులు మాత్రం మొక్కుబడిగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. నిబంధనలు గాలికి 100 మైక్రోన్ల కంటే ఎక్కువ ఉండే ప్లాస్టిక్ ని వినియోగించాలని కేంద్ర పర్యావరణ అన్ని రాష్ట్రాలకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100 లోపు మైక్రాన్ కలిగి ఉన్న ప్లాస్టిక్ ని ఉత్పత్తి చేయడం, విక్రయించడం వాడడం నేరం. ప్లాస్టిక్ వస్తువులను తయారు చేసే సంస్థలు పేరు,చిరునామా,పరిమాణం, తప్పనిసరిగా ముద్రయించాలి. నిబంధనలు ఉల్లంఘించడం ఉత్పత్తి సంస్థకు లక్ష రూపాయలు జరిమానా విధించడంతో పాటు ఐదు సంవత్సరాలు జైలు ఉంటుంది. గతంలో ఇలాంటివి పంచాయతీ పాలకవర్గంలో జిల్లాలో అన్ని పట్టణ,పల్లెల లో విస్తృతంగా ప్రచారం చేశారు. మొదట్లో అడపాదడపా తనిఖీలు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రాల నుండి గ్రామీణ ప్రాంతాల వరకు హోల్సేల్ గా బైకులపై ఆటోలపై వచ్చి విక్రయించి వెళ్తున్నారు. అధికారుల కళ్ళ ముందే షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న పట్టించుకునే స్థితిలో అధికారులు లేరు. సంవత్సరానికి జిల్లా స్థాయి నుండి మండల గ్రామాల స్థాయి వరకు కోట్లల్లో బిజినెస్ నడుస్తున్న అధికారుల కు కనీసం చీమకుట్టినట్టైనా కూడా లేదు. ప్రజల ఆరోగ్యం వాయు కాలుష్యానికి మొదటి కారణం 1. 100 మైక్రాములు కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ మ్యానుఫ్యాక్షన్ ఉత్తరాలు ఉన్న ఎక్కడ అమలు కావడం లేదు. 2.అతి తక్కువ మందం పల్చగా ఉండే ప్లాస్టిక్ వస్తువులు అంత త్వరగా భూమిలో పోవని ఇది పూర్తిగా భూమిలో కరిగి పోవాలంటే వందల సంవత్సరాల పడుతుందని పరిశోధనలో తేలింది. 3.నిషేధ ప్లాస్టిక్ నిప్పి పెడితే దాని నుంచి వచ్చే పొగ వాయు కాలుష్యానికి మొదటి కారణమవుతుంది. 4. షేర్డో రసాయనన్నుంచి వీటిని తయారు చేయడంతో ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదకరమైన వీటిలో ఉన్నట్లు అధ్యయాలు చెబుతున్నాయి. కానీ అధికారులు నియంత్రించడంలో విఫలమయ్యారు. 5. ప్లాస్టిక్ వేద్దాలు పశువుల తిని మృత్యువాత పాడుతున్నాయి. జిల్లా,మండలాల్లో ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. 6. ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్యాలు ఎన్నో ఉన్నా షాపులు వాళ్ళు తక్కువ రేటుకు వస్తున్నాయని వీటినే విక్రయిస్తూ వాడుతున్నారు. నిషేధిత వస్తువులు ప్లాస్టిక్ ప్లేట్లు,గ్లాసులో, స్పూన్లు, ప్లాస్టిక్ కప్స్, స్ట్రాలు, స్వీట్ బాక్సు, ఫుడ్ ప్యాకింగ్ కవర్, ప్లాస్టిక్ గ్రిల్స్, ప్లాస్టిక్ జెండాలు,లాలీపాప్స్, చాక్లెట్స్కవర్స్, ప్లాస్టర్స్, ధర్మకోల్ 100 లోపు మైక్రానల్ లోపు పివిసి బ్యానర్లు, ప్లాస్టిక్ ఇన్విటేషన్ కార్డ్స్ ఇవన్నీ నిషేధ జాబితాలోనే ఉన్నాయి.. ప్లాస్టిక్ కవర్లు తిని మృత్యువాత పడుతున్న మూగజీవాలు.. ప్రజలు ఎడాపెడా వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లను రోడ్డుపై పడేయడంతో ఆవులు, గేదలు, వాటిని ఆహారంగా తీసుకుని మృత్యువాత పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజలు ప్లాస్టిక్ కవర్లో తినుబండారాలు పండ్లు ఇతర ఆహార పదార్థాలతో రోడ్లపై పడేస్తుండడంతో పశుగ్రాసం దొరకని స్థితిలో పశువులు ఆ ప్లాస్టిక్ కవర్లు తింటున్నాయి. ఈ ప్లాస్టిక్ కడుపులోకి వెళ్ళిన తర్వాత విషం గా మారి శరీరమంతా వ్యాపించి అపరస్కారక స్థితి లో వెళ్లి వారం పది రోజుల్లో మరణిస్తున్నాయి. గతంలో చంద్రుగొండ ప్రధాన సెంటర్లో ఒక ఆవు రోడ్డుపై పడి తీవ్ర అవస్థ పడుతున్న సమయంలో స్థానికులు గుర్తించి ఆవు ను వెటర్నరీ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించి కడుపులో ఉన్న ప్లాస్టిక్ ని చూసి ఆశ్చర్యపోయారు. కొన్ని ఆవులు, గేదలు కూడా చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ మూగ జీవల కడుపులోకి వెళ్లిన ప్లాస్టిక్ అరగకుండా కనితిలా మారి క్రమంగా శరీరమంతా విషయమై మృత్యువాత పడుతున్నట్లు పశువైద్య పరీక్షల్లో వెళ్లడవుతుంది..

# ముత్యాలమ్మ గుడికి రోడ్డులేక...భక్తుల తంటాలు

-ఊకల్ గ్రామస్తుల ఆవేదన...ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్

పాలకుర్తి,రాయపర్తి(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ గుడికి రహదారి లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతీ సంవత్సరం ముత్యాలమ్మకు మొక్కులు తీర్చేందుకు వేలాదిగా భక్తులు తరలివస్తున్నప్పటికీ, ఆలయానికి వెళ్లే మార్గం లేకపోవడంతో విడుదల పడుతూ లేస్తూ నడవాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు సమస్య వల్ల కొంతమంది గుడి దగ్గరికి కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది.ఇన్నేళ్లుగా పాలకులు మారినా మా పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో కూడ రహదారి పై పట్టించుకోకపోవడంతో ఎన్నో కష్టాలు ఎదురవుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.ప్రస్తుత పాలకుర్తి ఎమ్మెల్యేకు రహదారి సమస్యను తెలియజేయగా,త్వరలో రహదారి వేస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటికీ ఆ రోడ్డు గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్న భూమిని వెలికి తీసి, రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఎప్పుడు మాకీ బాధల నుంచి విముక్తి..? ఎప్పుడు మా అమ్మవారి దర్శనానికి సులభంగా వెళ్లగలుగుతాం..? అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థుల మండిపడుతున్నారు.రోడ్డు సమస్య తీరకపోతే స్థానిక సంస్థల ఎలక్షన్ లో పాలకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

భీమారం ఆగస్టు 6 తెలంగాణ పత్రిక:



భీమారం మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ లో బుధవారం రోజున ఆచార్యులు కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల్లో సీనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణ, ఆర్ ఐ అనుష ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుక లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యతను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని. తెలంగాణ సిద్ధాంతకర్త స్వరాష్ట్ర విభజల వ్యాప్తి కోసం జీవితాన్ని అర్పించిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత.మన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై కొమ్ము రాజన్న యాదవ్, కడారి రాజేష్ ,కృష్ణమూర్తి గౌడ్, సంతోష్, మహిళలు తదితరులు మరియు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళి

-తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి

పాలకుర్తి, తొర్రూరు (తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :





తెలంగాణ ఆత్మగౌరవానికి పునాది వేసిన మహానేత, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో బలపరిచిన జయశంకర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, రామ సహాయం కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయశంకర్ సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ సాధనకు ఆయన చూపిన మార్గమే మాకు ప్రేరణ అని నాయకులు వ్యాఖ్యానించారు

## మంచ్యతండా లిఫ్ట్ సమస్యలపై స్పందించిన మంత్రి ఉత్తమ్

-సమస్యలను వివరించిన బాబు నాయక్

-సమస్య పరిష్కారం కోసం ఇ ఇ ని అదేశించిన మంత్రి

మఠంపల్లి, ఆగస్టు 6(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలో గల మఠంపల్లి మండలం మంచ్యతండా లిఫ్ట్ సమస్య పై మంగళవారం హైదరాబాద్ లో జరిగిన సమీక్ష సమావేశంలో మంచ్యతండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాలోతు బాబు నాయక్ మాట్లాడుతూ మంచ్యతండా లిఫ్ట్ పూర్తిగా శిదిలావస్థలో ఉందని మోటార్లు, పైపు లైన్లు పనిచేయడం లేదని దీనివల్ల రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని మంత్రి ఉత్తమ్ చొరవతీసుకొని లిఫ్ట్ ను మరమ్మత్తులు చేయించి గిరిజన రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది. సమస్య పై స్పందించిన మంత్రి ఉత్తమ్ లిఫ్ట్ కు వెంటనే మరమ్మత్తులు చేయాలని ఇరిగేషన్ ఇ ఇ ని అదేశించడం జరిగింది. ఈ విషయం పై బుధవారం ఇరిగేషన్ ఇ ఇ ని బాబునాయక్ సంప్రదించగా హైదరాబాద్ నుండి లిఫ్ట్ కు సంబంధించిన మెటీరియల్ ను తీసుకొని తమ సిబ్బంది బయలుదేరారని తెలిపినట్లు ఎన్నో సంవత్సరాలనుండి మరుగున పడిన లిఫ్ట్ మరమత్తులకు నోచుకోనే విధంగా చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీనాయక్ కు తమ తండా ప్రజలు రుణపడి ఉంటామన్నారు.

## గ్రామీణ ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పిల పాత్ర ముఖ్యమైనది

-తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

-దేగల అంజయ్య యాదవ్.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఆగస్టు 6.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. ఆర్ఎంపీ,పీఎంపీలకు విధివిధానాలు ప్రకటించి గ్రామాల్లో వైద్యం చేసేందుకు గుర్తింపు సర్టిఫికెట్ జారీ చేయడానికి కృషి చేస్తున్న ఈ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వలిగొండ మండల మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు దేగల అంజయ్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పిల పాత్ర ముఖ్యమైనదన్నారు. గత ప్రభుత్వ హాయంలో వీరిసేవలను పట్టించుకోక పోవడం విచారకరమన్నారు.గతంలో చాలామందికి పరీక్షలు నిర్వహించి కూడా సర్టిఫికెట్లు ప్రధానం చేయలేదన్నారు.తమకు విధించిన నియమాల ప్రకారమే వైద్యాన్ని అందిస్తామన్నారు ఈ ప్రభుత్వం తమను గుర్తించి వైద్య సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వృత్తి పై ఎంతో మంది జీవనోపాధి పొందుతూ.అనేక గ్రామాలలో ప్రజల ప్రాణాలనుకాపాడుతున్నామన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ వైద్యులకు అండగా నిలిచిన నేత అని గుర్తు చేశారు ప్రజా పాలన ప్రభుత్వములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్న సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు

## అయోధ్య చారి ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

మణుగూరు ఆగస్టు 6, తెలంగాణ పత్రిక.



సిపిఐ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరం. అని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాలెం వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పినపాక నియోజకవర్గం మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అయోధ్య చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వారి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు. నాలుగు దశాబ్దాల పాటు ప్రజాహక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన అయోధ్య ఇక లేరు అన్న విషయాన్ని నమ్మలేకపోతున్నానని అన్నారు. అయోధ్య తో వ్యక్తిగతంగా చాలా అనుబంధం ఉందని, ఆయన మరణం నన్ను తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని ధైర్యంగా తట్టుకుని ముందుకు సాగాలని సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఆమనగల్ లో గద్దర్ రెండవ వర్ధంతి వేడుకలు



ఆమనగల్లు ఆగస్టు 6 తెలంగాణ పత్రిక

ప్రజా కవి గాయకుడు గద్దర్ రెండవ వర్ధంతి వేడుకలను ఆమనగల్లు లో కల్వకుర్తి విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ లక్ష్మణ శర్మ మరియుమెడికల్ షాప్ రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో కల్వకుర్తి గద్దర్ విగ్రహ కమిటీ కన్వీనర్ లక్ష్మణ్ శర్మ మాట్లాడుతూ అణగారిన ప్రజల హక్కులను పాటగ ప్రజల బతుకు బాటగా తన అట పాటల ద్వారా నిరంతరం ప్రజలను చైతన్య0 చేశాడన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు వరుసలో నిలబడి కొట్లాడిన వ్యక్తి గద్దర్అని తెలిపారు. ప్రజా కవి నేడు మన మధ్యన లేక పోవడం మన తెలుగు సమాజానికి తీరనిలోటన్నారు. గద్దర్ ఆశయాలను, ఆలోచనలను ప్రజలోకి తీసుక వెళ్లాలని వారు కోరారు. కల్వకుర్తి పట్టణంలో త్వరలో ఆవిష్కరణ చేయబోతున్న గద్దర్ విగ్రహ ఆవిష్కరణ సభకు మీరందరూ సహకరించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కగోపాలు కవి గాయకులు. బిక్షపతి, బొజ్జన్న సుధాకర్, రజితక్క, సాత్రి నరసింహ, శేఖర్, సుకుమార్, రవి, యాదయ్ మిడ్జిల్ శంకర్, రామస్వామి, మేస్త్రి వెంకటయ్య. సువర్ణ.టి. రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అపన్న హస్తం

మల్లాపూర్ ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట్ గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో చనిపోయిన మిత్రుడు బొల్లి అరుణ్ కుమార్ కుటుంబ సభ్యులకు 2004-2005 సంవత్సరం లో మొగిలిపేట జడ్పి ఉన్నత పాఠశాల లో కలిసి చదివిన 10 వ తరగతి బ్యాచ్ మిత్రులం అందరూ కలిసి రూపాయలు 45,500/-ఆర్థిక సహాయం చేశారు. తమ స్నేహితునీతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులను పలువురు అభినందించారు.

## జయశంకర్ జయంతి వేడుకలు



భీమారం ఆగస్టు 6 తెలంగాణ పత్రిక

భీమారం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఆచార్య జయశంకర్ వేడుకలు కొత్తపెల్లి గ్రామ కార్యదర్శి వసుంధర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వసుంధర మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన సాధనకై అహర్నిశలు అలుపెరుగం పోరాటం చేశాడని తెలంగాణ ప్రజలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్ర సాధన ఒక కలగా ఉండే అలాంటి కలను నిజం చేసేందుకు తన జీవితం సైతం త్యాగం చేసిన గొప్ప ఉద్యమ నాయకుడని తెలంగాణ జాతిపిత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ద

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మార్చాల విద్యార్థి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)




నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన అభిలాష్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ, ఫిజికల్ డైరెక్టర్ యాదయ్య గౌడ్ తెలిపారు. ఈనెల 7వ తేదీన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జనగామ జిల్లాలో జరగనున్నాయి. మార్చాల జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి అభిలాష్ ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## మల్లాపూర్ లో తల్లిపాల వారోత్సవాలు

మల్లాపూర్ ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా శ్రీమంతాలు అక్షర అభ్యాసాలు అన్నప్రాసనలు చేయడం జరిగింది. ఇ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ ఎంపీడీవో శశి కుమార్ డాక్టర్ వాహిని హెల్త్ సూపర్వైజర్లు ఏ న్ ఏం లు జిపి కార్యదర్శి శ్రీనివాస్ మరియు అంగన్వాడీలు ఆశాలు పాల్గొన్నారు.

## పాటతో సందేశం ఇచ్చి, ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే జారే

తెలంగాణ పత్రిక/దమ్మపేట, ఆగష్టు 06:



ఢిల్లీ జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న మహాధర్నాకు బీసీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు తెలంగాణ పాటు వివిధ రాష్ట్రాల నుంచి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బుధవారం ఇట్టి మహా ధర్నాలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ సందేశాత్మక పాటను ఆలపించి, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ ధర్నాతో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా బీసీలకు మద్దతు ఇస్తుంది అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ బీసీ సంఘాలు ఎమ్మెల్యే జారేకి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## బీసీ రిజర్వేషన్ లు పోరుబాటలో వైరా ఎమ్మెల్యే

ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 06



ఢిల్లీ జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ పోరుబాట దీక్షలో ఎమ్మెల్యే రామ్ రాందాస్ నాయక్ మూడు రోజులు పాటు దీక్షలు చేయగా నేడు చివరి రోజు కొనసాగుతారు బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రపతి ఆమోదం చేయాలని ఈ ధర్నా విజయవంతం కావాలని కోరారు బీసీలకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని కోరారు వైరా ఎమ్మెల్యే తో పాటు పలు బీసీ నాయకులు పార్టీ కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు

## రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

-జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య రెడ్డీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు06 సంగారెడ్డి జిల్లా





రిసర్వే ప్రాజెక్టులో అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయాలి భవిత కేంద్రానికి ప్రత్యేక అవసరాల కొరకు అందోల్ ఆర్డిఓ కార్యాలయం భవిత సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్ భూముల రి సర్వే పైలట్ ప్రాజెక్టుతో భూ సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య అన్నారు. బుధవారం అందోల్ ఆర్డీవో కార్యాలయాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా అధికారి ఐనేష్ తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య రెడ్డీ మాట్లాడుతూ భూముల రి సర్వే కోసం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని ఆందోల్ డివిజన్ వట్పల్లి మండల పరిధిలోని షాహేద్ నగర్ (గట్టుపల్లి) గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. రిసర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తుది రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. పహానీలు, మోకాపై ఉన్న రైతుల వివరాలు, ల్యాండ్ అక్యుపేషన్ ప్రక్రియ భూముల రీమార్కులు వంటి అంశాలపై మినిట్ స్థాయిలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పైలట్ ప్రాజెక్టు ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు . భవిష్యత్తులో భూముల విషయంలో ఉన్న సందిగ్ధతకు ఈ రిసర్వే ప్రాజెక్టు ఒక తుది నివేదికల నిలవాలని కలెక్టర్ సూచించారు. రిసర్వే కు సంబంధించిన అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయడం, భూహక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు అందోల్ భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అందోల్ ఆర్డీవో కార్యాలయం సందర్శన అనంతరం కలెక్టర్ ప్రావిణ్య అందోల్ లోని భవిత కేంద్రాన్ని సందర్శించారు . ఈ సందర్శనలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు భవిత కేంద్రంలోని పిల్లలకు అందిస్తున్న , వైద్య ,విద్య, రవాణా, పునరావా స పరికరాల వంటి సౌకర్యాల వివరాలను సమీక్షించారు. బోధనా విధానాన్ని,విద్యార్థుల హాజరు రిజిస్టబు పట్టికను , ఆహార నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భవిత కేంద్రానికి విద్యార్థులు రెగ్యులర్ గా హాజరయ్యేలా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మాధురి. జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్ , ఆందోల్ ఆర్డీవో పాండు, ఆందోల్ తాసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఐ ఈ ఆర్ పి అధికారి విజయ చారి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

-ముఖ్య కార్యకర్తలతో మండల అధ్యక్షుడు పురమల్ల మనోహర్ భేటీ

గంగాధర, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):



గంగాధర మండలం మధురానగర్ లోని ఎమ్మెల్యే ప్రజా కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురమల్ల మనోహర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురమల్ల మనోహర్ మాట్లాడుతూ "రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయాన్ని సునిశ్చితం చేయాలనే లక్ష్యంతో గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతను పెంపొందించేందుకు కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమం ప్రారంభించాం అని తెలిపారు. కార్యకర్తలంతా సమన్వయంతో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ జెండాను ప్రతి గ్రామంలో ఎగురవేయాలని కోరారు . ఇది కేవలం ఓ కార్యక్రమం మాత్రమే కాదు, పార్టీపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచే చైతన్య యాత్ర" అని అన్నారు. అనంతరం గ్రామాల వారీగా షెడ్యూల్లు విడుదల చేశారు తేది:-10-8-2025 రోజున మధురానగర్, గంగాధర, నారాయణపూర్, నాగిరెడ్డిపూర్ లక్ష్మీదేవి పల్లి,చెర్లపల్లి(ఎన్) తేది:-11-8-2025 రోజున ముప్పిడిపల్లి,సర్వారెడ్డిపల్లి, కోట్లనరసింహులపల్లి, బూరుగుపల్లి లింగంపల్లి, ర్యాలపల్లి,చెర్లపల్లి(ఆర్) తేది:-12-8-2025 రోజున కొండయ్యపల్లి,కాచిరెడ్డిపల్లి, వెంకటయ్యపల్లి, ఇస్లాంపూర్ మంగపేట, గోపాల్రావుపల్లి మల్లాపూర్.తేది:-13-8-2025 రోజున కొండన్నపల్లి,కురిక్యాల ఉప్పరమల్యాల,రంగారావుపల్లి తాడిజెర్రి, కాసారం, వెంకంపల్లి తేది:-14-8-2025 రోజున హిమ్మత్ నగర్, గట్టుభుత్కూర్ గర్షకుర్తి,చిన్న ఆచంపల్లి, పెద్ద ఆచంపల్లి, ఒద్యారం లలో కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్‌కు గుడ్‌బై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మురిపిరాల యాదవులు

పాలకుర్తి,తొర్రూరు,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :





బీఆర్ఎస్ పార్టీపై విరక్తి వ్యక్తం చేస్తూ మహబూబాబాద్ జిల్లా రాయపర్తి మండలంలోని మురిపిరాల గ్రామానికి చెందిన యాదవ కులానికి చెందిన 20 మంది యువకులు, రైతులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో జరిగిన సమావేశంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో వారు అధికారికంగా పార్టీ కండువాలు కప్పుకొని కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలు ఉన్నాం,కానీ మాకు కనీస అభివృద్ధి చేయలేదు, గ్రామ సమస్యలను పట్టించుకోలేదు,నాయకుల వైఖరి వల్ల మేం నిరాశకు లోనయ్యాం,ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీలోనే భవిష్యత్ ఉందని గుర్తించాం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారిని స్వాగతించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...బీసీలకు 42 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, బీసీల ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది,కొత్తగా పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం లభిస్తుంది అని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభివృద్ధి యాత్రలో భాగస్వాములుగా మారిన వారికి అన్ని రకాల అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల నమ్మకం పెరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని గ్రామాల నుంచి నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌ను ఆశ్రయిస్తారని మేం విశ్వసిస్తున్నాం అని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

-ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా దేవి

కల్లూరు ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)





తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి అన్నారు. కల్లూరు వ్యవసాయ మార్కెట్ నందు బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి మరియు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నీరజా మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్మరించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా, వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని ఏఎంసీ చైర్మన్ అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, వారి ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, కృష్ణారెడ్డి, పెద్ద బోయిన శ్రీనివాసరావు, తురాబ్ అలీ, తాళ్లూరి రమేష్, రాచబోయిన శ్రీను, బైర్ల కాంతారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫుడ్స్ ప్రెసిడెంట్ గా జనక్ ప్రసాద్, ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన

-సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రాజెక్ట్ సెక్రెటరీ, జెట్టి మోహన్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక)




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ ఫుడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఐ న్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ %బ%ప్రభుత్వం ఏర్పడ్డాక గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ కార్మికులకు పెద్దపీట వేస్తూ వస్తున్నారని అనుబంధ ఐన్ టి యు సి ఒక బలమైన శక్తిగా ఎదిగింది అనడానికి ఈ విజయం ఒక నిదర్శనమని కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్న నాయకులు జనక్ ప్రసాద్,కి పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వికేఓసి అసిస్టెంట్ సెక్రటరీ బూరుగు సతీష్, జాయింట్ సెక్రెటరీ జోగు ప్రదీప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కసనబోయిన రామ్మూర్తి వాడపల్లి రమేష్ బాబు మన్నె వెంకటేశ్వర్లు శ్రీనివాస్ నాగేందర్ తదితర కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## "జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు!

ఎల్లారెడ్డి,ఆగస్టు6(తెలంగాణ పత్రిక):



తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని సదాశివనగర్ ఎంపీడీఓ సంతోష్ కుమార్,తహసిల్దార్ సత్యనారాయణ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ,తహసిల్దార్ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అర్పించిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు.తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలను చైతన్య పరుస్తూ అహర్నిషలు శ్రమించారని గుర్తు చేశారు.ఆయన సేవలను స్మరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్ రెడ్డి,ఆర్ఐ సాహిత్య,ఆయా కార్యాలయ సిబ్బందిలు పాల్గొన్నారు.

# ఏఎన్ఎం కు నీతి ఆయోగ్ సంపూర్ణ అభియాన్ అవార్డు

**- అభినందనలు తెలిపిన పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది**

పినపాక, ఆగష్టు 06(తెలంగాణ పత్రిక)

పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పినపాక సబ్ సెంటర్ ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న పార్వతి కి జాతీయ నీతి అయోగ్ అవార్డు లభించింది.ఈ అవార్డు సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ చేతుల అందుకోవడం జరిగిందని ఏఎన్ఎం పార్వతి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఎల్ దుర్గా భవాని , డాక్టర్ కే మదు , ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏఎన్ఎం పార్వతిని అభినందించారు. కేక్ కట్ చేయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి ఒక్కరు కూడా నిబద్ధతగా పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందజేయవలసిందిగా డాక్టర్ దుర్గాభవాని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.వో హనుమంతు, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఏఎన్ఎమ్స్, ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ లు,హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.



# సైబర్ జాగ్రుకత దివాస్

జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 6(తెలంగాణ పత్రిక)

సైబర్ జాగ్రకత దివాస్ సందర్భంగా -జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉందండండి సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్ ఐపిఎస్ గారి ఆదేశాలనుసారం జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సూచనల మేరకు ఈ రోజు తేది: 06.08.2025 ఆగస్టు నెల మొదటి బుధవారాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అన్నారు సైబర్ సెల్ డీఎస్పీ ఎన్ వేణుగోపాల్ రెడ్డి జహీరాబాద్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యాపారాలలో పెట్టుబడి మోసాలు పార్ట్ టైం జాబ్ స్కామ్స్ ఐడెంటిటీ థెఫ్ట్ అక్రమ క్రెడిట్ కార్డ్ వాడకంలోన్ మోసాలు నకిలీ లోన్ యాప్స్ %ద% ఆర్థిక ఉచ్చులు ప్రకటన మోసాలు ఆన్‌లైన్‌లో వస్తువులు సేవలు అందకపోవడం ఆన్‌లైన్ భద్రత చిట్కాలు డిజిటల్ ప్రపంచంలో మీరే మీ రక్షకులు అనే అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విద్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. ఏ పోలీసు అధికారి ఎంక్వైరీ పేరుతో నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరాని డిజిటల్ అరెస్ట్ అని కాల్స్ వస్తే నమ్మరాదని అన్నారు అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలని సూచించారు. అమాయక ప్రజల బాలహీనతే సైబర్ నేరాగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని అన్నారు ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని యన్.సి.ఆర్.బి. పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు. సైబర్ జాగ్రుకత దివాస్ కార్యక్రమంలో ఆచార్య డిగ్రీ కళాశాల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొనగా విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ మరియు రాత పరీక్ష నిర్వహించి విజేతలుగా నిలిచిన కె వెంకటేశ్ ఎం నాగేశ్వరి మరియు నవ్యశ్రీ లకు ప్రశంసా పత్రాలు మరియు శీల్డులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్ చిరాగపల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హరికుమార్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. హాజరయ్యారు



## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్

బుదవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, స్టోర్స్ రూమ్ తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకోవాలని దానిని సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలనిఉపాధ్యాయులు, వంట ఏజెన్సీనిర్వాహకులను ఆదేశించారు. భోజనం మంచిగా ఉంటుందా ?లేదా ? అని విద్యార్థులను ప్రశ్నించగా బాగా ఉంటుందని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఫుడ్ కమిటీ చాలా కీలక పాత్ర పోషించాలని, తప్పనిసరిగా కమిటీ సభ్యులు భోజనం తిని మంచిగా ఉందని నిర్ధారణ చేసిన తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన సూచించారు. రోజూవారీ మధ్యాహ్న భోజనం రుచి చూసి టేస్ట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.





# రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశీలి జయశంకర్

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,ఆగస్టు 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ అని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యావంతుడైన ఆయన తెలంగాణ సమాజానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చెలించి అన్ని దశల తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని తన రచనలు, ప్రసంగాల ద్వారా తెలంగాణ సమాజాన్ని తట్టి లేపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మార్గదర్శక నిలిచారని ఆయన అడుగుజాడల్లో తెలంగాణ సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టీఎన్జీవో, టీజీవో నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 6( తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం ఝరసంఘం మండలం ఏడాకులపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది గ్రామానికి చెందిన గొర్రె కంటి శంకరమ్మ అనే మహిళ బుధవారం ఉదయం ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలినట్లు తెలిసింది ప్రమాదంలో శంకరమ్మ తో పాటు ఆమె కుమారులు ప్రభు విట్టల్ లకు తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు నాయకులతో కలిసి ఆసుపత్రి కి చేరుకుని ప్రమాద వివరాలు కుటుంబ సభ్యులను గ్రామస్తులను అడిగి తెలుసుకునారు డాక్టర్ ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అంబులెన్స్ లలో జిల్లా ఆసుపత్రి కి తరలించారు ఎమ్మెల్యే డాక్టర్ లతో మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అన్నారు త్వరగా కోలుకుంటారు అని అధైర్యపడొద్దు అని అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని తెలిపారు నంతరం ఆసుపత్రి లో అనారోగ్యంతో బాధపడుతున్నవారితో మాట్లాడుతూ వారికి అందుతున్న చికిత్స వివరాల్ని అడిగి తెలుసుకున్నారు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు మరియు సిబ్బంది సూచించారు ఎమ్మెల్యే గారితో పాటుగా ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి ప్రభు పటేల్ నాయకులు నరేష్ రెడ్డి శంకర్ నవీన్ తదితరులు ఉన్నారు



### ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91 వ జయంతి వేడుకలులో..

## బోర్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్

**-ఆచార్య జయశంకర్ సార్ కు నివాళులర్పించిన సీఎం రావు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్ 06 తెలంగాణ పత్రిక :

న్యూ బోయినపల్లి జయనగర్ చౌరస్తా ఆటోయూనియన్,ఓం ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ బోర్డ్ ఆరవ వార్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ హాజరై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాండు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పాటుపడిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని పాండు యాదవ్ కొనియాడారు.స్వరాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని పాండు యాదవ్ గుర్తు చేస్తూ ఆచార్య జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని పాండు యాదవ్ కోరారు.ఈ సందర్భంగా ఓం ప్రకాష్ యాదవ్ మిత్ర మండలి సభ్యులు మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీఎం రావు, ఓం ప్రకాష్ యాదవ్, జి.శ్రీను ముదిరాజ్, పిట్టలరాజు ముదిరాజ్,శ్రీనివాస్ రెడ్డి,రవి గౌడ్,అశోక్, కుమార్,టీ.ఎన్ నరహరి తదితరులు పాల్గొన్నారు..





## వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

పినపాక, ఆగష్టు 06(తెలంగాణ పత్రిక)

పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఇల్లు కూలిపోయిన పేదరాలకి ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే పినపాక మండల పరిధిలోని తెలగ బయ్యారం గ్రామానికి చెందిన కల్లాకుల లక్ష్మీకాంతమ్మ ఇల్లు ఇటీవల కూలిపోవడం జరిగిందని తెలుసుని అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో 3000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వర్తక సంఘం ఆధ్వర్యంలో పేదలకు సేవ చేయడం గొప్ప విషయమని లక్ష్మీకాంతమ్మ తెలిపారు ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు లక్ష్మణ్, కరుణాకర్, గీతా సాయి, డాక్టర్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు



# టై,బెల్టుల పంపిణీ

మోత్కూర్, తెలంగాణ పత్రిక:

మోత్కూరు పట్టణానికి చెందిన పోచం స్వామి జన్మదినం సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై,బెల్టులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోళ్ళ హనుమంతు మాట్లాడుతూ టై, బెల్టులు పంపిణీ చేయడం హర్షనియమని స్వామి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తీపి రెడ్డి గోపాల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఎస్.ఎన్.చారి, ప్రముఖ రచయిత్రి పోచం సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం,అరుణ,సౌజన్య,కావ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవించారూ

**-కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్,కాపు సీతాలక్ష్మి**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీట్ షాప్ రమణ షేట్, సూరిబాబు, ఖాజా భక్ష్, పూర్ణచందర్, షణ్ముఖ సాయి, శ్రావణ్ కుమార్, ఉపేంద్ర, నాగరాజు, రాణమ్మ, వరలక్ష్మి, ఇందిరమ్మ, నిర్మల, భారతి, లక్ష్మి, సత్యవతి, నరసమ్మ, శాంతి, చిన్నారులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**-భీమారం మండల అధ్యక్షుడు గర్రెపల్లి సత్యనారాయణ**



భీమారం జులై 6 తెలంగాణ పత్రిక :

భీమారం మండల కేంద్రంలో బుధవారం రోజున తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు భీమారం ప్రెస్ క్లబ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా భీమారం మండల అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరు పొందిన ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో జన్మించారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని ధారబోసి ఆజన్మ బ్రహ్మచారిగా ఉండిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి రమేష్ చారి, నాంపల్లి రమేష్ చారి, మంత్రి గజానంద్ చారి, నూతి నాగరాజు చారి, పూసాల రుద్రశర్మ తదితర కుల బాంధవులు పాల్గొన్నారు.

## తెలంగాణా సిద్ధాంతకర్త ప్రో జయశంకర్‌కి నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 6(తెలంగాణ పత్రిక)

తెలంగాణా సిద్ధాంతకర్త ప్రో జయశంకర్ జయంతి సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం పార్టీ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వై నరోత్తం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు అసమానతలను ఎత్తిచూపుతూ తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజాలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్ నాయకులు మాణిక్ ప్రభుగౌడ్ శికారి గోపాల్ చల్లా శ్రీనివాస్ రెడ్డి సి.యం.విష్ణువర్ధన్ రెడ్డి బాల్ రాజ్,చెంగల్ జైపాల్ పెంటన్న నర్సింహారెడ్డి కీరు కే దినాకర్ బిక్కు రాథోడ్,సంగన్న, తదితరులు పాల్గొన్నారు



## ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే మాణిక్ రావు




జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు6(తెలంగాణ పత్రిక)
నేడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహనీయులు ఆచార్య జయశంకర్ గారి జయంతి సందర్భంగా గౌరవ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు క్యాంపు కార్యాలయంలో ప్రో జయశంకర్ సార్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన మహోన్నత ఉద్యమ శిఖరం తెలంగాణ సిద్ధాంతకర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్ మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా తులసి దాస్ మాజీ సర్పంచ్ లు చిన్న రెడ్డి ఓంకార్ నాయకులు మోహన్ శ్రీనివాస్ ఫయాజ్ అశోక్ రెడ్డి శేఖర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు పోతున్న ప్లేట్ లెట్స్ మిషిన్ ను ప్రారంభించరా

-రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి ,ఆగస్టు 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న బాధితుల కోసం 40 లక్షల రూపాయలతో సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ సపరేషన్ మిషన్ తీసుకురావడం జరిగిందని దానిని ఇప్పటివరకు ఉపయోగించడం లేదని, ఈ సపరేషన్ కు కావలసిన కిట్స్ లేకపోవడంతో ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే డెంగ్యూ వ్యాధి బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 40 లక్షలను వెచ్చించి తీసుకువచ్చిన ఈ మిషన్ వినియోగించాలని ఆలోచన ప్రభుత్వ వైద్యశాల అధికారులకు లేదని ప్రజాధనం దుర్వినియోగం అవడమే కాకుండా పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి దీనిని వినియోగంలోకి తీసుకువచ్చి డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను కాపాడాలని అన్నారు ప్రతి సంవత్సరం కామారెడ్డి జిల్లాలో డెంగ్యూ వ్యాధితో మృతి చెందడం జరుగుతుందని ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యశాలలో బాధితులు ఉన్నారని అన్నారు. సకాలంలో ప్లేట్ లెట్స్ దొరకక నిజామాబాద్ హైదరాబాద్ కి వెళ్లాల్సిన పరిస్థితులు జిల్లా కేంద్రంలో నెలకొని ఉన్నాయని తెలియజేశారు.

## అమృతమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన

-మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



బోయినపల్లి(తెలంగాణ పత్రిక, ఆగష్టు, 06)
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వేసిరెడ్డి రాజేందర్ రెడ్డి, తల్లి నిన్నటి రోజున స్వర్గస్తులైనారు అమృతమ్మ, ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ . వారి వెంట బిఆర్ఎస్ మాజీ ఎంపీపీ మాధవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ గుంటి శంకర్, పార్టీ సీనియర్ నాయకులు మాధవ రెడ్డి, సోషల్ మీడియా కమల్ గౌడ్, మంత్రి మధు శివ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

- బీజేపీ నేత తల్లోజు ఆచారి..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 6 గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ ఆఫీసు ముట్టడి బుధవారం బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆచారి స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో ర్యాలీ గా శివాజీ చౌక్ లో ఏర్పాటు చేసిన సభలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆచారి మాట్లాడుతూ అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన హామీలు రైతులకు రైతు బంధు 15 వేలు, వృద్ధులకు 4 వేల పెన్షన్, వికలాంగుల కు 6 పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెబుతామని అన్నారు.బిజెపి నాయకులు,మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, నాయకులు దుర్గాప్రసాద్, రాఘవేందర్ గౌడ్,శేఖర్ రెడ్డి,బోడ నరసింహా, పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్, రాం భూపాల్ రెడ్డి,రామచంద్రారెడ్డి,శ్యామ్ ,గుండోజు గంగాధర్,వివేకానంద, నరేష్ గౌడ్ , సురేందర్ గౌడ్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆపన్నహస్తం అందించిన వి. వి. రావుపేట్ గల్ఫ్ సంఘం

మల్లాపూర్ ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామానికి చెందిన బోడ నవీన్ మెదడులో రక్తం గడ్డకట్టడం వల్ల హైదరాబాదులో చికిత్స పొందుతున్న . విషయం తెలుసుకొని. వి. వి. రావుపేట్ గల్ఫ్ సంఘం సభ్యులకు చెప్పగా . మన ఊరు తో పాటు మన చుట్టుపక్కల గ్రామాలలో కూడా. మనం సహాయం చేద్దాం అని ముందుకు వచ్చి. అక్షరాల 11000 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల రవి. మీసాల చంద్రశేఖర్. మొత్తూరి రాజేందర్ గౌడ్ పెసరుల మల్లేష్ పాల్గొన్నారు

# చుండూరు మాలలను ముక్క ముక్కలు గా నరికి మూటలు

-కట్టి కాలువలో పడేసిన రెడ్డి దొరల ఘాతుకాని కి
-ఆగస్టు..6న బరువెక్కిన హృదయంతో బాధపడం తప్ప.
-దళిత సంఘాల బహుజన నాయకుడు. కాశెల్లి సైమన్
కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక )




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కారంచేడు చేమూ రెడ్డిల కుంటి తక్కువ అని మాదిగలను నరికి నదులలో పడేసిన బాధపడం తప్ప మా దళిత వర్గాలలో చలనం లేని విషయాన్ని చూసి గుండె బాదుకోవడం తప్ప. రెడ్ల కంటే,కమ్మల కంటే చేమూ తక్కువ అంటూ శ్రీకాకుళం జిల్లాలో లక్ష్మీ పేటలో కాపులు మాలలను ఉదయం ఫక్తులో నుండి లేవక ముందే ఇండ్ల మీద పడి కత్తులు బరిసెలు , గొడ్డళ్ల తో నరికి చంపిన మా దళితులలో చైతన్య లేని తనం చూసి బాధపడడం తప్ప.బొందల కాడ విలపించడం తప్ప.రాజ్యాధికారం రానంత కాలం ఈ లాంటి దాడులు జరుగుతునే ఉంటాయి.ఎందుకంటే రాజ్యాధికారం ఉన్న వర్గాల చేతుల్లో అన్ని ప్రభుత్వ శాఖలు బంధీ అయి ఉంటాయి.అందుకే ఎంత మంది దళితులను చంపిన ఈ చట్ట సభలు వాళ్లకు చుట్టాలు గానే ఉంటాయి.ఆ రోజులను గుర్తు చేసుకుంటూ ఆ ఫోటోలను పంపించడం తప్ప.జైభీమ్ .జై దళిత.కాశెల్లి.సుమన్ ఆలిండియా దలిత్ రైట్స్ ఫెడరేషన్.రాష్ట్ర కార్యదర్శి

# ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా చూడాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:




ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ అమలుపై ఎంపీడీవోలకు , మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శులకు, బిల్ల కలెక్టర్లు మరియు పోస్టల్ డిపార్ట్మెంటకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెన్షన్ కు అర్హత ఉన్న వారందరికీ ప్రతి నెల పెన్షన్ ఇప్పించే విధంగా కృషి చేయాలని అనహరులను గుర్తించి పెన్షన్ నుండి తొలగించాలని అలాగే ముఖచిత్రం ద్వారా పెన్షన్ ఇవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా టీజీ సెర్ప్ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ -ల సంపత్ రావు చేయూత పెన్షన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డిపిఓ దేవ్ రాజ్, ఆదనపు డి ఆర్ డి ఓ గొట్టె శ్రీనివాస్, ములుగు మున్సిపాల్ కమీషనర్ సంపత్, టీజీ ఆన్లైన్ ప్రతినిధి రాజు, జిల్లాలోని ఎంపీడీవోలు, సెర్ప్ డిపిఎంలు, ఏ పి ఎం లు, సి సీలు, పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు.

## నులి పురుగు నివారణ పై అవగాహన కల్పించాలి

కామారెడ్డి, ఆగస్టు 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవ సమావేశము ను జిల్లా అధికారులతో నిర్వహించడం జరిగింది. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం 2025 సంవత్సరంకుగాను ఈ నెల ఆగస్టు 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి జాతీయ నులిపురుగుల దినోత్సవం నాడు అనగా ఆగస్టు 11వ తేదీన కామారెడ్డి జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలు అందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని మరియు వారి తల్లిదండ్రులు 1 నుంచి 19 సంవత్సరాల గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించేలా చర్యలు తీసుకోవాలని, నులిపురుగుల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన పెంచాలని ఇట్టి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులకు సూచించారు.

## ఘనంగా మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు

-ప్రొఫెసర్ జయశంకర్ సేవలు ఆదర్శం- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్
తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ ఆగస్టు 6:



తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది కొనియాడారు.తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలని, ప్రొఫెసర్ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేశాడని తెలిపారు.నేటి యువతరానికి ఆయన ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఈ మేనేజర్,అకౌంటెంట్లు ప్రవీణ్ %c% కల్పన,వార్డ్ అధికారులు ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా

-అమృ పాలు అమృతంతో సమానం
-బిడ్డకు తల్లి ముర్రుపాలు సంజీవిని లాంటివి
-తల్లిపాల వారోత్సవంలో..తహసీల్దార్ జాలి సునీతా రెడ్డి
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి. ఆగస్ట్,6 (తెలంగాణ పత్రిక):



బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అని, జీవితాంతం బిడ్డను పలు వ్యాధుల నుంచి తల్లిపాలు రక్షిస్తాయని మొగుళ్ళపల్లి తహసీల్దార్ జాలి సునీతా రెడ్డి చెప్పారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా..మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు రజిత, వెన్నెల, శ్రీమత, సప్న , ఆశా వర్కర్లు సుమలత, స్వప్న మరియు తల్లులతో కలిసి తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల తహసీల్దార్ జాలి సునీతా రెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలు మనదేశంలో పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు తాగుతున్న పసికందులు కేవలం 4 శాతం మాత్రమేనని ఇదే పోరుగున్న బంగ్లాదేశ్లో 92 శాతం అని గుర్తు చేశారు. ప్రపంచంలో తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేదని, తల్లిపాలు అత్యంత విశిష్టమైనవన్నారు. బిడ్డకు తల్లిపాలు పడితే అటు బిడ్డ, ఇటు తల్లి, అనేక వ్యాధుల నుంచి విముక్తులవుతారని చెప్పారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి నుంచి వచ్చే ముర్రుపాలు అమృతంతో సమానమని, బిడ్డను భవిష్యత్తులో షుగర్, అధిక బరువు, ఆస్తమా, వంటి రోగాల నుంచి కాపాడుతాయన్నారు. తల్లిపాలు బిడ్డ ఎంత ఎక్కువ కాలం తాగితే అంత బాగా తెలివితేటలు వృద్ధి చెందుతాయని వివరించారు, తల్లిపాలు ముద్దు..డబ్బా పాలు వద్దు అని చెప్పారు.

# వరద ముంపు ప్రాంతాలను సందర్శించిన మునిసిపల్ కమీషనర్

-జమ్మికుంట కమీషనర్ మహమ్మద్ అయాజ్..
జమ్మికుంట ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)




జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీలలో ముంపు ప్రాంతాలను బుధవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు.ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ గతంలో హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన తుడి రవిచందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హౌసింగ్ బోర్డు కాలనీ లో నాలాపై అక్రమంగా కబ్జా చేసిన వారికి టౌన్ ప్లానింగ్ అధికారులచే నోటీసులు జారి చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో వినాయక నిమజ్జనం పనులను బుధవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. రానున్న వినయక నిమజ్జనానికి అవసరమగు క్రేన్లను వెళ్ళే దారులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ లు నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, దీపిక, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యే రామారావు ను సన్మానించిన జర్నలిస్టులు

-సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రామారావు కృషి అభినందనీయం: ఏనుగు వెంకటేశ్వరావు
తెలంగాణ పత్రిక ఆగష్టు 6 ఖమ్మం స్టాపర్/ వైరా



వైరా ఎమ్మెల్యే మాలోత్ రామారావు తన విధులు నిర్వహిస్తూ సమాజ సేవా కార్యక్రమాలలో ఆయన చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ప్రజాపక్షం బ్యూరో టీ యు డబ్ల్యూ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు అన్నారు. తల్లాడ లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం అర్బన్ లో జరిగిన అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోత్ రామారావు ను తల్లాడ మరియు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. టీ యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు, తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, బహదూర్ సీతారాముల మరియు గౌరవ అధ్యక్షులు టికే ప్రసన్న తో కలిసి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఏనుగు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు ప్రజా సేవలో తమ వంతు సహాయంగా కృత్రిమ కాళ్లు ఏర్పాటు విషయంలో ఎంతో చొరవగా చూపుతు ,ఎంతోమంది వికలాంగులకు అండగా నిలబడి వారు నడిచే విధంగా కాళ్లు ఏర్పాటు చేయడంలో తన వంతు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# యల్లమ్మబండలో రౌడీషీటర్ హత్య... ఐదుగురు అరెస్ట్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ :

స్క్రాప్ వ్యాపార లావాదేవీలు, అప్పుల వ్యవహారాల్లో చోటుచేసుకున్న ఘర్షణ చివరకు హత్య దాకా దారితీసింది. ముషీరాబాద్‌కు చెందిన రౌడీషీటర్ మహబూబ్ (40)ను దారుణంగా హతమార్చిన కేసులో జగద్గిరిగుట్ట పోలీసులు నాలుగు గంటల్లోనే నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**హోటల్ లోపలే హత్య**

2025, ఆగస్టు 5 న సాయంత్రం 4 గంటల సమయంలో, యల్లమ్మబండలోని గూడ్ వీల్ హోటల్ వద్ద సయ్యద్ ఫాజెల్ (48)తో పాటు ఆరుగురు వ్యక్తులు మహబూబ్‌తో గొడవ పడ్డారు. వాదనలు తీవ్రరూపం దాల్చడంతో, తెల్ల షర్ట్, తెల్ల ప్యాంటు వేసిన వ్యక్తి ఒక కత్తితో మహబూబ్ తలపై కొట్టి కుప్పకూలేలా చేశాడు. అదే సమయంలో మరో ముగ్గురు కత్తులతో దాడి చేశారు. తీవ్ర గాయాలతో మహబూబ్ అక్కడికక్కడే మృతి చెందాడు.

**పూర్తిగా పథకం ప్రకారం హత్య**

పోలీసుల దర్యాప్తులో నిందితులు ముందుగానే హత్య కోసం పథకం వేసినట్లు వెల్లడైంది. మహబూబ్ దగ్గర సయ్యద్ ఫాజెల్‌కు రూ. 11 లక్షలు అప్పుగా ఉండగా, తిరిగి చెల్లించడంలో జాప్యం కావడంతో హత్యకు కుట్ర పన్నారని పోలీసులు తెలిపారు. సయ్యద్ జహంగీర్, షేక్ కరీం, షేక్ అమీర్ కలిసి హత్యను ఎలా చేయాలో అమలు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను బుధవారం ఆగస్టు 6న అల్విన్ కాలనీ లోని ఆర్,ఆర్,ఆర్ వైన్స్ వద్ద అరెస్టు చేశారు.



**మృతుడు క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ కలవాడు**

హత్యకు గురైన మహబూబ్ ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా గుర్తింపు పొందాడు. అతనిపై 12 కేసులు నమోదయ్యాయి. వీటిలో పటాన్ చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక హత్య కేసు, ఆయుధాల చట్టం ప్రకారం, 506 %ఖాజ% సెక్షన్ కేసులు, బాండ్ ఓవర్ కేసులు ఉన్నాయన్నారు.

**నిందితుల వివరాలు.. నివాసం ఉంటున్న ప్రాంతం**

సయ్యద్ ఫాజెల్ (48) స్క్రాప్ వ్యాపారి, సయ్యద్ జహంగీర్ (23) వ్యాపారి, షేక్ కరీం (23) ఆటో డ్రైవర్, షేక్ అమీర్ (23) ఆటో డ్రైవర్, నిందితులు యల్లమ్మబండ, బోరబండ పరిధిలో నివాసముంటున్నారని తెలిపారు.



**నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు**

మొత్తంగా స్వాధీనం చేసుకున్న వస్తువులు నాలుగు మొబైల్ ఫోన్లు, మూడు కత్తులు,1 గడ్డి కత్తి, 2 కూరగాయల కత్తులు, ఒక ప్యాసింజర్ ఆటో ను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన బాలానగర్ డివిజన్ ఏసిపి పి. నరేష్ రెడ్డి, ఎస్ హెచ్ ఓ నర్సింహ, డీఐ నరేంద్ర రెడ్డిల ఆధ్వర్యంలోని పోలీస్ స్టాఫ్‌కు, ఎస్ ఓ టీ బలానగర్ టీమ్ కి పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

# తెలంగాణ జాతిపిత, ఉద్యమ కెరటం చిత్రపటానికి నివాళులర్పించిన

**-ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి**

నర్సంపేట ఆగస్టు 6 తెలంగాణ పత్రిక

ఆశ్చర్య జయశంకర్ జన్మదిన పుష్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు - నిధులు - నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ తెలంగాణ జాతిపిత, ఉద్యమ కెరట చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎస్సై రావుల రణధీర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి. ఈ సందర్భంగా ఎస్సై రణధీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్ల-నిధులు-నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన తెలంగాణ ఉద్యమ మాష్టారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్. 1934, ఆగస్ట్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతారావు దంపతులకి జయశంకర్ జన్మించారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం గల వీరు తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని అన్నారు. బెనారస్ యూనివర్శిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో



పీహెచ్‌డీ పూర్తి చేసారు. 1975 నుంచి 1979 వరకు సీకేయం కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా సేవలు అందించారు తెలిపారు.పాఠశాల దశలోనే నాయకుడిగా ఎదిగిన వీరు 'ఇడ్లీ సాంబర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేసారు. 1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారు. 1954లో విశాలాంధ్ర ప్రతిపాదనని ఎండగట్టిన ధీశాలి. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. ఆతరవాత 1995లో మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారని. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించిన మహనీయుడని అన్నారు. మావనరులు మాకు ఉన్నాయి, మా వనరులపై మాకు పూర్తి అధికారం కావాలి" అని నొక్కి తెలంగాణ స్టూడెంట్ విద్యా మేధావులను ఏకం చేసి ఘనమెత్తారని అన్నారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి" అంటూ విన్నవించారు. తెలంగాణలో అభివృద్ధి నత్తనడకన కొనసాగుతూ ఉంది. నీళ్లలో మన వాటా తేలిన తర్వాత జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుందని కలబడి నిలబడి ఉద్యమించాలని మనకు నేర్పిన ఘనతని పేర్కొన్నారు. స్వయం పాలనలో శ్వాసిస్తాం, ఇతరుల పాలనలో యాచిస్తూ ఉన్నామని. నిజాం నవాబు కాలంలో ఇక్కడ గొలుసు కట్టు చెరువులు ఉండేవి. కావాలని వాటిని ఆంధ్ర పాలకులు నాశనం చేసారని. తెలంగాణ వస్తే ఈ చెరువులను పునరుద్ధరించాలి అని పలు సమావేశాల్లో చెప్పారని అటువంటి మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సుశీల, విజయలక్ష్మి, మహేష్, సంధ్య, రాణి, రజిని, సంధ్యారాణి, హమ్మద్, కరుణ, కిరణ్ కుమార్, లీలావతి, విద్యార్థులు.స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 6 ( తెలంగాణ పత్రిక)

అంగన్వాడీ కేంద్రాలలో ప్రాజెక్ట్ సిడిపిఒ అలేఖ్య ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్ వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో రామగుండం జనగామ సెక్టార్ లోని ఐబీ కాలనీ అంగన్వాడీ కేంద్రం లో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనంతరం సూపర్ వైజర్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ కు వెంటనే ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలల వరకు బిడ్డ కు ఎలాంటి ద్రవపదార్థాలు ఇవ్వకూడదనీ, ఒకవేళ ఇచ్చినట్లయితే బిడ్డ కు నీళ్ల విరోచనాలు, న్యూమోనియా, శ్వాసకోశ జబ్బులతో ఇబ్బంది పడుతు ఊబకాయానికి లోనవడం జరుగుతుందన్నారు. బిడ్డ కు తల్లి పాలు ఇవ్వకపోవడం వల్ల తల్లులకు రొమ్ము, అండాశయం క్యాన్సర్ బారిన పడడం జరుగుతుందని, బిడ్డ కు తప్పకుండా తల్లి పాలు పట్టించాలని తెలిపారు. ఆరు నెలల తరువాత బిడ్డ కు అన్న ప్రాసన చేపించి, అనుబంధ ఆహారం తో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు తప్పకుండ ఇవ్వాలని



బాలింతలకు అవగాహన కల్పించారు.తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నమని తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలిపారు గర్భవతులు సీజనల్ గా దొరికే విటమిన్ సి కలిగిన పోషకాహారం ఆకుకూరలు, పండ్లు. పాలు, గుడ్డు, వేరుశనగలు, బెల్లం తీసుకోవడం వల్ల రక్తం పెరుగుతుందని ప్రతిరోజు ఆహారంతో పాటు వాట్ని తీసుకోవడం అలవర్చుకోవాలని వారు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని అంగన్వాడీ సూపర్ వైజర్ సరస్వతి తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు యొక్క చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని సూపర్ వైజర్ సరస్వతి స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు. అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి అరుణ సరోజ మంజుల ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి కోసం నిరుపేద కుటుంబం ఎదురుచూపులు

**-దరఖాస్తు చేసుకున్నప్పటికీ వీరికి ఇల్లు కేటాయించబడలేదు.**

**-నిరుపేదలైన మాకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుంది.**

జమ్మికుంట ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మండలంలోని జగ్గయ్య పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల రంగమ్మపల్లి లో సాదువా పద్మ -సాదువ స్వామి లకు వీరికి ఒక కుమారుడు వీరు గత కొన్ని సంవత్సరాలుగా కూలినాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వీరికి ఇల్లు కేటాయించబడలేదు.



ఈ సందర్భంగా సాదువా పద్మ దంపతులు మీడియాతో తమ గోడును వెలబుచ్చుకున్నారు. ప్రభుత్వాలు మారిన పూరిగుడిసెలో ఉంటున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడని, నిరుపేదలైన మాకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని, రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు తమవని, పూరి గుడిసెలో ప్లాస్టిక్ కవర్ కప్పుకొని జీవిస్తున్నామని, చీకటి పడితే విష సర్పాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ టై బెల్టులు అందజేత..

తెలంగాణ పత్రిక ఆగస్టు 6 ఖమ్మం స్టాపర్/వైరా

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీ కాలనీలో ఉన్న ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో 42 మంది పిల్లలకు బెల్టులు టైలు నోట్ బుక్స్ డ్రస్సులను అందించారు తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండో తరగతి మూడో తరగతి చదువుతున్న పిల్లలను దత్తత తీసుకొని వీటిని అందించారు దాతలు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వాసుదేవ శాస్త్రి పిల్లలకి డ్రస్సులు ఎరేజర్స్ పెన్సిల్స్ ను అందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ చింతలపూడి వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు ఎల్లప్పుడూ చదివే లక్ష్యంగా ముందుకు సాగాలి

**-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 6( తెలంగాణ పత్రిక)



వీణవంక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సైబర్ జాగృత దివాస్ ని పురస్కరించుకుని,వీణవంక పోలీసులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ... వీణవంక కేజీబీవీ విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్ అవేర్నెస్, కమ్యూనికేషన్ స్కిల్స్ లకు సంబంధించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు రేపటి తరాలకు కాబోయే భావితరాల వారసులని, విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనలో, లక్ష్యాన్ని చేదించడానికి, చాలా కష్టపడి చదవాలని, ప్రస్తుత పరిస్థితులలో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, ప్రపంచ స్థాయిలో అన్ని రంగాల్లో ఆరితేరి, చదువుకున్న పాఠశాలకు, పుట్టినగ్రామానికి,తల్లిదండ్రులను మంచి పేర్లు తెచ్చి పెట్టే విధంగా, ఉన్నత స్థాయిలో నిలవాలని,ఏదైనా సమస్య వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎవరికి భయపడవద్దని, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, చదివే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి,ఆగస్ట్, 6 (తెలంగాణ పత్రిక):

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు కాంగ్రెస్ నాయకులు వైనాల శోభన్ బాబు మరియు 16 వ వార్డు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కొయ్యడ రమేష్ గారు మరియు వారితో పాటు దాదాపు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



నేరేడుచర్ల: ఆగస్టు 6 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయక కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఇట్టి కార్యక్రమం కు నేరేడుచర్ల బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు ముఖ్య అతిధులుగా పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అంకంపేట గ్రామంలో జన్మించి , తెలుగు ఉర్దూ హిందీ ఇంగ్లీష్ ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆ జన్మ బ్రహ్మచారిగా జీవించారని ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టా పొంది తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటులో తెలంగాణ ఏర్పాటులో విన్నుముకంగా నిలిచిన జయశంకర్ యువతకు ఎంతో ఆదర్శమని తెలంగాణ ప్రజల కోసం జయశంకర్ కన్నా కలలను పార్టీలకతీతంగా ఆశయాలు సాధించాలని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలోసీలోజు సురేంద్ర చారి, వజ్రాల లింగా చారి, కటకం సత్యనారాయణ చారి, కటకం వెంకన్న చారి, భాస్కరాచారి, లక్ష్మయ్య చారి, శివ, సైదాచారి, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం కేసు నమోదు

ఊరుకొండ ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో మహిళా అదృశ్యం జరిగిన సంఘటన జికినాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జకినాలపల్లి గ్రామానికి చెందిన వివాహిత మహిళా మారతమ్మ ఈనెల 1వ తేదీ నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై కృష్ణదేవ తెలిపారు.

## మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గంగారం మండల రైతులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, ములుగు నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, మర్రిగూడెం గ్రామ పంచాయతీ కేంద్రంలో యూరియా సొసైటీ సెంటర్ నందు, రైతులు తమకు యూరియా కష్టాలు లేకుండా అందుబాటులో సొసైటీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు యూరియా సరఫరా చేస్తూ.. రైతులకు సకాలంలో యూరియా అందించినందుకు గాను మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య, ధనసరి కమలహాసన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్, గిరగాని ప్రవీణ్, పెద్దఎల్లాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

## వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



వినాయక చవితి రానున్న సందర్భంగా బాచుపల్లి లో 1వ డివిజన్ క్రాంతి నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహించనున్న వినాయక నవరాత్రి ఉత్సవాల మండపం పూజ కార్యక్రమంలో అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యాక్రమంలో NMC ఉపాధ్యక్షులు. వై రాజి రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు కోటేశ్వర రావు, రాఘవేంద్ర రెడ్డి, బుగ్గారెడ్డి, శ్రీధర్, రాజసుర, నవీన్, ప్రభాకర్, వంశీ, నరేశ్, హరిబాబు, సురేష్, చైతన్య కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ,డాం సైట్ ఏ పోచంపాడ్

తెలంగాణ పత్రిక ఆగస్టు 6 ధర్మారం

శ్రీ T. శ్రీనివాసరావు గుప్తసూపరింటెండింగ్ ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్ పోచంపాడ్ ప్రకటన లో తెలిపారు రైతులకు, ప్రజాప్రతినిధులకు,ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాకు మరియు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు తెలియజేయునది ఏమనగా , శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోనీ వానాకాలం పంటకు సాగునీరు అందించే ప్రణాళిక పై తెలంగాణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో –రాష్ట్రస్థాయి సమీకృత నీటి ప్రణాళిక యాజమాన్య కమిటీ సమావేశ (SCIWAM )నిర్ణయం ప్రకారం ఈ నెల ఏడవ తారీఖు (07.08.2025) అనగా రేపటి నుండి కాకతీయ మరియు లక్ష్మీకాల్వలకు సాగు నీరు విడుదల ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది

## గ్రామ ప్రజలకి చెత్తతో ఇబ్బంది

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 06



మండల పరిధి బీసీ కాలనీ లో గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు చంద్రుడు పౌర్ణమినాడు ఉదయిస్తూ, అమావాస్యనాడు అస్తమించడం లా 15 రోజులకు ఒకసారి చెత్త బండి రావడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామపంచాయతీ సిబ్బందికి రోజు చెత్త ట్రాక్టర్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, చెత్త ను తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే రోడ్లు పై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని , శానిటైజేషన్ చెయ్యాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శంకర్

-అనారోగ్యంతో బాధపడుతున్న రాములుకు రూ.2.50 లక్షల సహాయం

-లింగంధనలో వాసికి ఎమ్మెల్యే మానవతా హస్తం

షాద్ నగర్:తెలంగాణ పత్రిక)



(కేశంపేట మండలం లోని లింగంధన వాసి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న లింగంధన గ్రామానికి చెందిన ముత్యాల రాములు అనే వ్యక్తికి ఆర్థిక సహాయం అందిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మానవతా హస్తం అందించారు.రాములు (తండ్రి పోషయ్య) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా, వైద్యానికి అవసరమైన ఖర్చులను భరించలేని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయాన్ని గ్రామ నాయకులు గుర్తించి, స్థానిక ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తీసుకెళ్లారు.విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శంకర్, ప్రభుత్వ పథకం ద్వారా రూ.2,50,000 మంజూరు చేయించి, బాధితునికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధితునికి అధికార పత్రంతో అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండెల రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిళ్ళ ప్రతాప్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లికంటి బాలయ్య, సీనియర్ నాయకులు నాగిళ్ళ పురుషోత్తం, మాజీ వార్డు సభ్యుడు గొడుగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.అత్యవసర సమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే శంకర్‌కు రాములు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణ స్పందన కనబర్చే నేతగా శంకర్‌ను అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతపై హర్షం వ్యక్తం చేశారు.

## జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర.

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 6( తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన యోధుడు ప్రో.కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రో.జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులార్పించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. మరియు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన

-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట ఆగస్టు 6 తెలంగాణ పత్రిక




కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ సభ్యులు కీ!!శే!! బూర ఆగయ్య గౌడ్ పెద్ద కుమారుడు నేడు ఉదయం భూపతిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన బూర అశోక్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, సామల ప్రశాంత్, వీరన్న, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు..

## నెక్కొండ, పర్వతగిరి తహసీల్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

-రేపటి లోగా భారతి దరఖాస్తు లు పరిష్కరించాలి

వరంగల్ జిల్లా ఆగస్టు 6, తెలంగాణ పత్రిక



భూ భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం నెక్కొండ, పర్వతగిరి మండల తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి, భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. భూభారతి దరఖాస్తులు పరిశీలించుటకు గడువు ఆగస్టు 15 గా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు భూభారతి సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం అటెండెన్స్ పరిశీలించి కార్యాలయంలో పర్సనల్ రిజిస్టర్స్ మూమెంట్ రిజిస్టర్ నిర్వహించాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ తాసిల్దార్లకు సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలు వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారా నీళ్లు, వరంగల్ నర్సంపేట్ డి ఎ వో లు, ఫణి కుమార్, డిటిడిఓ సౌజన్య, నెక్కొండ తహసిల్దార్ రాజకుమార్, పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి తదితరులు వారి వెంట ఉన్నారు.

## సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య రోడ్డు ప్రమాదంలో మృతి

-హైదరాబాద్ ఆస్పత్రిలో చూపించుకునేందుకు సూర్యాపేటకు వెళ్ళినట్లు సమాచారం

-సూర్యాపేటలో తన కుమార్తె నివాసంలో బస చేసి ఉదయాన్నే హైదరాబాద్ వెళ్తానని ఆసుపత్రిలో చూపించుకొని వస్తానని సిపిఐ నేత పుల్లారెడ్డి తో చెప్పిన అయోధ్య

-సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి సూర్యపేట నుంచి హైదరాబాద్ వెళ ుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు

వినపాక, ఆగష్టు 06(తెలంగాణ పత్రిక )






మణుగూరు ప్రజా పోరాటాలలో అయోధ్య పాత్ర మరువలేనిది మరపురానిది నిత్యం సమస్యలతోనే అయిన జీవితం, నాలుగు దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాలలో పరుగులు పెట్టారు. మణుగూరు అభివృద్ధిలో భద్రాద్రి పవర్ ప్లాంట్ భూములు కోల్పోయిన అభాగ్యులకు అండగా అయోధ్య పోరాటాలు సిపిఐ పార్టీ ఉద్యమానికి పురుడు పోసింది. నిత్యం ఎర్రజెండా వస్త్రంతో ప్రజా సమస్యల లో ముందుండి ప్రజల పక్షాన న్యాయం కలిగే విధంగా ప్రభుత్వాన్ని అధికారులను నిలదీయడంలో వివరించడంలో ఈ ప్రాంతాన గొప్ప కమ్యూనిస్టు నేతగా ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా మృత్యువుతో ఎదిరిస్తూనే చివరకు ఆయన పుట్టి పెరిగిన సూర్యపేట లోనే బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్ ప్రయాణంలో కారు యాక్సిడెంట్ లో మరణించడం దురదృష్టకరం రాష్ట్ర సిపిఐ ఉద్యమానికి తీరని లోటు మణుగూరు కమ్యూనిస్టు ఉద్యమంలో సింగరేణి కార్మికులతో ఏఐటీయూసీ యూనియన్ కు దశాబ్దాల తరబడి ఒక పెద్ద దిక్కుగా వ్యవహరించారు అయోధ్య మరణా విషయాన్ని మణుగూరు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ సిద్ధాంతకర్త, తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

-వేములవాడ బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో

వేములవాడ, ఆగస్ట్, 06, తెలంగాణ పత్రిక.



తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఎక్కడ పెళ్లి చేసుకుంటే కుటుంబానికే పరిమితం ఆయితనో నా ఆశయం తెలంగాణ స్వరాష్ట్ర సాధన,ప్రత్యేక రాష్ట్రం అనీ చెప్పి తన జీవితాన్నే త్యాగంచేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అనీ నాయకులు స్మరించుకున్నారు.స్వరాష్ట్రం కోసం పరితపించిన జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరకాలం శాశ్వతంగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అనీ ఆయనను కొనియాడారు. బాల్య దశలోనే 1969 తోలి దశ ఉద్యమంలో జైలుకు వెళ్లి ఆనాడు ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అనే నినాదంతో జయశంకర్ తన ఉద్యమాన్ని మొదలుపెట్టి, కెసిఆర్ సభల ద్వారా ప్రజలను తెలంగాణ అస్థిత్వం కోరకు,ఆత్మగౌరవ పోరాటానికి జాగృతం చేయడానికి పార్టి వెంట ఉండి శాంతియుతంగా,ప్రజాస్వామ్య పద్ధతిలో స్వరాష్ట్రం సిద్ధించడానికి అనేక మార్గాలను అనుసరించడానికి దోహదం చేశారు జయశంకర్.ఒక మామూలు కార్యకర్తగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని ఈరోజు స్మరించుకుంటూ ఆయన జయంతి వేడుకలు పార్టీ ఆధ్వర్యంలో జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, నాయకులు కుమ్మరి శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, కృపాల్, వెంకట్ రెడ్డి, పోతు అనిల్ కుమార్, ఉమర్, దేవరాజు, సందీప్, పర్వేజ్, హరీష్ గౌడ్, దమ్మ భాస్కర్, రాకేష్ , పందుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## శివసాగర్ సాబ్లే వాఫ్రే బీడీ యాజమాన్యం తో చర్చిలు, విఫలం

-బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధ రాములు

కామారెడ్డి, ఆగస్టు 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





శివ సాగర్ బీడీ కంపెనీ యజమాన్యం కార్మికులకు నేలకు 26,రోజుల చేతినిండా పని ఇప్పించాలని,జిల్లా లేబర్ కమిషనర్ కి, కంపనీ జనరల్ మేనేజర్ కి పినప్పత్రం అందజేసినట్లు "తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ అధ్యక్షులు సిద్ధ రాములు విలేకరులకు తెలిపారు శివసాగర్, సాబ్లేవాఫ్రే బీడీ కంపనీ నిజామాబాదు శివాజీ నగర్ హెడ్ ఆఫీసు పరిధిలో ,నిజామాబాదు జిల్లా జగిత్యాల జిల్లా, నిర్మల్ జిల్లా, సిరిసిల్ల జిల్లా, కామారెడ్డి జిల్లా, మెదక్ జిల్లా తదితర జిల్లాలో, పనిచేయు, వేలాది మంది బీడీ కార్మికులకు, ప్యాకర్లకు,టేకేదార్లకు ,నేలకు 26,రోజుల పని లేదు, నెలలో కేవలం 9,రోజులు కంపెనీ పని కల్పించడం ద్వారా, వేలాది మంది కార్మికులు, కార్మిక కుటుంబంలు,అర్ద ఆకలి తో పస్తులుంటున్నారు,ఇట్టి విషయం మా "తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ" అందోళనాలు సేసి కంపెనీ కి అనేక సార్లు విన్నవించినా ఫలితం లేదు, అందువల్ల, జెన్నెపల్లి,లో రెండు సెంటర్లు, నందిపేట్, డిచ్‌పల్లి, కామారెడ్డి, బిక్కనూర్, కచపూర్ తదితర బీడీ సెంటర్లు, ఆందోళన చేసి ఫలితం లేనందున ,సెంటర్ బంద్ చేశారు, వీరి న్యాయ మైన సమస్యలు పరిష్కారం చేయాలని కంపనీ యాజమాన్యం కు ,ఒత్తిడి చేయగా, ఈ రోజు కంపెనీ జనరల్ మేనేజర్, ధర్మేంద్ర గాంధీ, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ను చర్చలు పిలవడం జరిగింది, ఈ చర్చలో, కంపెనీ జనరల్ మేనేజర్, శ్రీ ధర్మేంద్ర గాంధీ, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, జిల్లా నాయకులు, సైయ్యద్, తెలంగాణ బహుజన బీడీ టేకేదార్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు, మంత్రి సుదర్శన్, జ్ఞానేశ్వర్,నర్సిములు, రామ్,సతీష్, లక్షన్, మరియు, బీడీ టేకేదార్లు, పాల్గొన్నారు, దాదాపు గంట పాటు, జరిగిన చర్చలలో, కార్మికు కొన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని అవి,ఎమిటి అంటే, ఖాలి అయిన కార్మికుల ,స్దానం లో కొత్త వారికి పి,యప్,నెంబర్లు ఇవ్వడానికి అంగీకరించారు, మరియు ,నడుస్తున్న పనిదినల్లో ఏదైనా సమస్యలతో ఆరోజు బీడీ గంప రాకుంటే,ఆపనిని ఇంకో రోజు ఇస్తామని, నాన్యమైన తునికాకు ఇస్తామని, ఒప్పుకున్నాడు, కాని,పని దినాలు పెంపు దల విషయంలో, సాయంత్రం వరకు కంపెనీ యాజమాన్యం తో చర్చించి, పని దినాలు పెంపుదల కు కృషి చేస్తామని, కంపనీ జనరల్ మేనేజర్, శ్రీ ధర్మేంద్ర గాంధీ, ఈ చర్చలో హామీ ఇచ్చారు, మా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ, కంపెనీ జనరల్ మేనేజర్ గారికి, పనిదినా పెంచే వరకు, సెంటర్లు బంద్ కొనసాగుతుంది, అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది, సాయంత్రం, వరకు కంపెనీ నుండి ఎలాంటి స్పందన లేనందున, ఈ సాయంత్రం, నిజామాబాదు అసిస్టెంట్ లేబర్ కమిషన్ గారికి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, వినతిపత్రం ఇవ్వడం జరిగింది, లేబర్ ఆదికారి,తక్షణమే స్పందించి, ఈ సమస్యలను కంపెనీ యాజమాన్యం తన దగ్గర కు చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేస్తానని హామి ఇచ్చారు, ఇప్పటికీ క్తై పై యాజమాన్యం కార్మికుల సమస్యలు సానుకూలంగా స్పందించి పరిష్కారం చేయాలని లేనిచో మా తో కల్సివచ్చే కార్మిక సంఘాల తో ఎలాంటి పోరాటం చేయడానికై సిద్దంగా వున్న మని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ప్రకటించింది.

## బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించాలి..ఢిల్లీ జంతర్ మంతర్ లో మహాధర్నా

-మహా ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



స్వాతంత్ర భారతదేశంలో బహుజన వర్గాలకు విద్య, ఉద్యోగం, రాజకీయం ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, నాయకత్వం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా బీసీ కుల జన గణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించి తమ చిత్తశుద్ధిని కాపాడుకోవాలన్నారు. రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో బుధవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ పెద్దలు, ఏఐసీసీ తెలంగాణ ఇన్ ఛార్జ్ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, కార్పొరేషన్ చైర్మన్ లు, బీసీ సంఘాల నాయకులు, ఇండియా కూటమి ఎంపీ లతో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యతిధిగా హాజరయ్యారన్నారు.

# ఆర్టీసీ బస్ డ్రైవర్ నిర్లక్ష్యంతో మహిళకు తీవ్ర గాయాలు

కామారెడ్డి, ఆగస్టు 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సు నడుపుతూ సడన్ బ్రేక్ వేయడంతో ఒక మహిళ తీవ్ర గాయాలకు గురైన సంఘటన కామారెడ్డి జిల్లాలో జరిగింది ఈ సంఘటన జరిగి రెండు రోజులైనా డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లని ఆర్టీసీ ఇన్స్పెక్టర్. కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏపీ 25, జెడ్ 0018 నెంబర్ గల బస్సు మెదక్ నుండి కామారెడ్డి డిపోకు వస్తుండగా కొండాపూర్ గ్రామానికి చెందిన సాకలి విజయ కొండాపూర్ గ్రామం నుండి చిన్న మల్లారెడ్డి గ్రామానికి వెళ్తుంది, బస్సు ఎక్కి టికెట్ కూడా తీసుకుంది. డ్రైవర్ నిర్లక్ష్యంతో సడన్ బ్రేక్ వేయడంతో కండక్టర్ సీటు



వెనకాల నిలబడ్డ విజయ ఒకేసారి బస్సు మెట్లపై పడి తీవ్ర గాయాలు కావడం జరిగిందని, బస్సులో ఉన్న గ్రామస్తులు బస్ క్రింద పడకుండా చూడడం జరిగిందని, గ్రామస్తులు తనకు తెలపడంతో వచ్చి అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్కు తీసుకురడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేట్ హాస్పిటల్కు తీసుక వెళ్లాలని %ఇ%చెప్పడంతో, అఖిల హాస్పిటల్కు తీసుకురడం జరిగిందని విజయ కొడుకు సూరజ్ తెలిపారు. ఇట్టి విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి నిన్న చెప్పుదామని వెళ్తుంటే వెళ్లనీయకుండా అడ్డుకున్నారని, ఇంత ఘోరమైన పరిస్థితి ఎవరికి కూడా రావద్దని నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన డ్రైవర్ కండక్టర్ పైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నాను అన్నారు.

# వనప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట ఆగస్టు 6 తెలంగాణ పత్రిక

యునెస్కో ఇండియా వైస్ ప్రెసిడెంట్, వనప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి పుట్టినరోజు సందర్భంగా గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్ బాబు-స్వప్న దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ని శాలువాతో సత్కరించిన గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ యాజమాన్యం..అనంతరం పుష్పగుచ్ఛం అందించి, కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసి, మొక్కలను నాటిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్



ప్రెసిడెంట్ మాదాసి రవి కుమార్, బీరం భరత్ రెడ్డి, చైల్డ్ లైన్ ఆర్గనైజర్ బెజ్జంకి ప్రభాకర్, వినియోగదారుల మండలి అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వచ్ఛంద సంస్థ



వెంకటస్వామి, ఆంగోతు బాలు, ఆంగోతు వీరన్న, సామల ప్రశాంత్, మచ్చకంటి మనోజ్, గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా కలెక్టర్ ను అభినందించిన హౌసింగ్ కార్పొరేషన్ సెక్రటరీ వీపీ గౌతమ్

బిక్నూర్ టౌన్, ఆగస్ట్ 06 ( తెలంగాణ పత్రిక)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిలో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మరియు జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రటరీ మరియు ఎండి వీపీ గౌతమ్. బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతం బిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామంను హౌసింగ్ అధికారులతో మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి జిల్లాలోని బిక్నూరు మండలకేంద్రంలో ఫిల్టర్ రూఫ్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను మరియు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను, దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపు అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని, దశలవారీగా నిర్మాణం జరిగిన కొద్దీ బిల్లులు వెంటనే లబ్ధిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని, ఇందిరమ్మ లబ్ధిదారులచే ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం మరియు ఇతర మెటీరియల్, బిల్లుల చెల్లింపులలో ఎక్కడ సమస్య రాకుండా క్లస్టర్ వారిగా అధికారులను నియమించి అధికారులతో సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల



నిర్మాణంలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు మరియు ఇండ్ల నిర్మాణంలో పాలుపంచుకుంటున్న అన్ని స్థాయిల అధికారులకు అభినందనలు తెలిపారు. బిక్నూర్ మండల కేంద్రంలో ఫిల్టర్ రూఫ్ పద్ధతిలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ హౌసును చూడడం జరిగిందని, మామూలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కంటే ఈ పద్ధతిలో నిర్మించుకోవడం వలన నిర్మాణ వ్యయం తగ్గడమే కాకుండా ఇల్లు వేసవి కాలంలో చల్లగా మరియు శీతాకాలంలో వెచ్చగా ఉంటుందని లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, మేస్త్రి లను తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో చూపించాలన్నారు. ఇసుక అనేది ప్రభుత్వ ఆస్తి అని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు ఇసుక సరఫరా చేసిన అది చట్ట విరుద్ధం అని అలాంటి వారిపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇలాంటి సమస్య ఇసుక రాకుండా హౌసింగ్ అధికారులు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక రవాణా కొరకు ట్రాక్టర్లకు, లేబర్స్ లబ్ధిదారులు చార్జీలు చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎక్కువ వారం లబ్ధిదారుల పైన పడకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ కంకర, రాడ్లు, సిమెంటు, ఇటుకలు సరఫరా అయ్యేలా చూడాలని, మేస్త్రీలు అధిక మొత్తంలో నిర్మాణ చార్జీలు తీసుకోకుండా చూడాలని అన్నారు. హౌసింగ్ ఇంజనీర్లు ప్రతిరోజు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి లబ్ధిదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ నాణ్యతగా ఇల్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. వారం వారం లబ్ధిదారులకు బిల్లును చెల్లించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మట్టి గట్టిగా ఉంటుందని అన్ని ప్రాంతాలలో నిర్మాణానికి పిల్లర్స్ అవసరం లేవని అన్నారు. ప్లింత్ భీమ్ మాత్రమే వేసుకోవాలి తప్ప కాలమ్స్ మరియు పిల్లర్స్ వేసుకోవాలని లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అనర్హులు ఎంపిక అయితే వారు ఏ స్థాయిలో ఇల్లు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆపివేసి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా12090 లక్ష్యంతో 11883 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 5721 ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు 2182 ఇండ్లు బేస్మెంట్ లెవల్ వరకు, 66 ఇండ్లు రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తికాగా 1 ఇల్లు నిర్మాణం పూర్తయింది. 2111 ఇండ్లకు నిర్మాణ దశను బట్టి బిల్లులు చెల్లించడం జరిగింది. 431 మంది నిరుపేద లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకునేందుకు ఐకెపి మహిళా సంఘాల ద్వారా లింకేజీ రుణం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో వీణ, హౌసింగ్ డిఇ సుభాష్, ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి

వాంకిడి ఆగస్ట్ 6 (తెలంగాణ పత్రిక):-

ఆయన ఒక జిల్లా పాలనాధికారి. ఎప్పుడు క్షణం తీరిక లేకుండా అధికారులతో మీటింగ్ లతో బిజీగా గడపే ఆయన , ఈరోజు అన్ని పక్కకు పెట్టి ఓ పాఠశాలలో కొంచం సేపు పాఠాలు చెప్పే పంతులయ్యగా మారారు. ఏకంగా జిల్లా పాలనాధికారి పాఠాలు చెబుతుంటే ఆ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వాంకిడి మండలంలోని ఖిరిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా పాలనాధికారి వెంకటేష్ దోత్రె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల కార్యాలయంలో వెళ్ళి ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిష్టర్లను, మధ్యాహ్న భోజన మరియు ఇతర రిజిష్టర్లను ఆయన తనిఖీ చేశారు. ఉపాధ్యాయులందరు సమయానికి పాఠశాలకు హాజరు కావాలని,పదవ తరగతి విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల ప్రాంగణము శుభ్రము గా ఉంచాలని (మెనూ) వంటకాల జాబితా అమలు చేయాలని ప్రధానో పాధ్యాయునికి ఆయన సూచించారు. అనంతరం పాలనాధికారి తన హోదాను మరిచిపోయి, గురువుగా మారి స్వయంగా పుస్తకం చేతిలో తీసుకోని పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి మరి తెలుసుకున్నారు. అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు చెబుతుంటే పాలనాధికారి మురిసిపోయారు. అందరు





రోజు పాఠశాలకు వచ్చి శ్రద్ధగా చదువుకోవాలని పాఠశాలకు మండలానికి పేరు తీసుకురావాలని, ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలను ఉంటే తెలియజేయాలి అని అన్నారు. మధ్యాహ్న భోజనం వండేటప్పుడు శుభ్రత పాటించాలని, విద్యార్థులకు రుచికరమైన వంటలను వండాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సలహాలు ఇచ్చారు. ఆయనతోపాటు జిల్లా నోడల్ అధికారి ఉదయ్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రమోద్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు ఇతరులు ఉన్నారు.

## నూతన ఎస్సై ని, ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన, కొత్తగూడ టి యు ఐ జే యు మండల కార్యవర్గం

-కలిసి పని చేసి ,సమస్యల పరిష్కరానికి కృషి చేద్దాం

-సమాజ వికాసానికి తోడ్పడదాం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ప్రజల సమస్యలను వెలికితీసి, వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లు, సమస్యల పరిష్కారం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే మేము కలిసి పనిచేద్దాం అని, మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కొత్తగూడ ఎస్ఐ రాజు కుమార్, ఎంపిడిఓ రోజా రాణి లు అన్నారు. నూతనంగా కొత్తగూడ ఎస్ఐ గా, ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన రాజు కుమార్, రోజా రాణి లను, టియు డబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అద్యక్షుడు షేక్ సల్మాన్ పాషా ఆద్వర్యంలో, ఆ..సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా



కలిసారు. ఈ సందర్భంగా ఈ అధికారులనును శాలువతో మరియు పూల మొక్క బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్ .ఐ ,ఎంపిడిఓ జర్నలిస్ట్ సంఘం నాయకులతో పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల



అద్యక్షుడు షేక్ సల్మాన్ పాషా తో పాటు, జిల్లా నాయకులు శెట్టి పరుశురాం, ఉపాధ్యక్షుడు గోగు విజయ్ కుమార్, దేసు వేంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ముఖ్య సలాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజు కుమార్, శ్రీహరి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిర ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి



ఎల్లారెడ్డి, ఆగస్టు6(తెలంగాణ పత్రిక):

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతమయ్యేలా చూడాలని పీడీ విజయ్ పాల్ రెడ్డి కోరారు.సదాశివనగర్ మండలం మోడేగం గ్రామంలో ఇళ్లనిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు.ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఎలాంటి అవకతవకలు జరిగితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని కోరారు.కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ సుభాష్,ఎంపీడీఓ సంతోష్ కుమార్,తహసిల్దార్ సత్యనారాయణ,హౌసింగ్ ఏఈ సుచిత్ర,పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్ష కొనసాగుతుండగా అకస్మాత్తుగా కుప్పకూలిన బద్రి నాయక్

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని శ్రీ రాముల భూమాచారి మరియు బద్రి నాయక్ గత 22 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా బద్రి నాయక్ కుప్పకూలాడు. వెంటనే రిలే నిరాహార దీక్షలో ఉన్న సభ్యులందరూ ప్రథమ చికిత్స కోసం సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. సామాజిక వేత్త శ్రీరాముల భూమాచారి



మాట్లాడుతూ 22 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష కు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని,భారీ వాహనాల రాకపోకల సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కరించే దాకా రిలే నిరాహార దీక్ష ఇలాగే కొనసాగుతుందని తెలిపారు.

# రైల్వే శాఖ మంత్రి ని కలిసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

-భూపాలపల్లికి రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రికి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 6 (తెలంగాణ పత్రిక):

న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వర్యులు అశ్వినీ వైష్ణవ్ నీ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి, ఎంపీ కడియం కావ్య.,వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డ. స్టేషన్ గణపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి,వర్ధన్నపేట శాసనసభ్యులు కె.నాగరాజు.ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య.



మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి నీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లికి రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా కొత్త రైల్వే స్టేషన్ మరియు రైల్వే లైను ద్వారా పరిశ్రమలు ఏర్పాటకి అవకాశం ఏర్పడుతుందని, బొగ్గు గనులకి నిలయమైన లిభూపాలపల్లికి కొత్త రైల్వేలైన్ అవసరం ఎంతగానో ఉందని బొగ్గు రవాణా,వ్యవసాయ ఉత్పత్తుల రవాణా,రహదారి ప్రమాదాల నివారణకు దోహదపడుతుందనీ అన్నారు. ఈ అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే తగిన నిర్ణయాలు తీసుకుంటాను" అని హామీ ఇచ్చారు.

# కామ్రేడ్ అయోధ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

-సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి అయోధ్య నేడు ఉదయం సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని, వారి మృతికి సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి తరపున నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఎలాంటి రాజకీయ కల్మషం లేకుండా పార్టీ పై ఎనలేని ప్రేమను కలిగి నిత్యం పార్టీ, ప్రజల కష్టాలను తీర్చడానికి కుటుంబం కన్నా సమాజ శ్రేయస్సే ముఖ్యమని భావించి నిరంతరం ప్రజలతో కలిసి పోరాటాలు చేసిన మహానేత అని అన్నారు. అలాంటి నాయకుడిని కోల్పోవడం కేవలం కుటుంబ సభ్యులకు మాత్రమే లోటు కాకుండా పార్టీకి, ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. వారికీ జిల్లా సమితి తరపున జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు.

# వేములవాడలో కల్తీ మద్యం గుట్టు రట్టు

**-ఇద్దరు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**

వేములవాడ, ఆగస్టు, 06, తెలంగాణ పత్రిక.



వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో కల్తీ మద్యం తయారీ వ్యవహారాన్ని ఎక్సైజ్ పోలీసులు భగ్నం చేశారు.బ్రాండెడ్ మద్యం సీసాలను సేకరించి వాటిలో నీళ్లు, చీప్ లిక్కర్ నింపి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఇద్దరు నిందితులు గత ఆరు నెలలుగా ఈ కల్తీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్టు ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు.స్థానిక సమాచారం మేరకు నిందితుల ఇంటిపై దాడి నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులు పెద్దఎత్తున ఖాళీ మద్యం సీసాలు, కల్తీ లిక్కర్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు.ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ఆరోగ్యానికి హానికరమైన కల్తీ మద్యం విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు మీడియా సమావేశంలో హెచ్చరించారు.

# శ్రీ సంకట విమోచన వీరాంజనేయ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



వీరాంజనేయ స్వామి దయతో నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి అన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి శ్రీ వెంకటేశ్వర కాలనీ(వెస్ట్) లో శ్రీ సంకట విమోచన వీరాంజనేయ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, జనరల్ సెక్రటరీ సతీష్ చక్రవర్తి, నార్లకంటి దుర్గయ్య, విశాల్, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, పెద్దింటి సాయిలు, సందీప్ గౌడ్, రోహిత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠకు భక్తుల తరలి రాక

**-వసంత విహార్ కాలనీలో పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణ**



బడంగ్‌పేట్, ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక):

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ వసంత విహార్ ఫేస్-1 కాలనీలో నిర్మిత శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. పూజా కార్యక్రమాల్లో మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పటోళ్ల సబిత ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంది.ఈ, కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యేను కాలనీ ప్రతినిధులు శాలువా, బొకే, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆర్. రామ్ రెడ్డి, పెద్దభావి ఆనంద్ రెడ్డి, పెద్దభావి శ్రీనివాస్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, భీమిడి జంగారెడ్డి, మహేందర్, నరేందర్, గట్టు మహిపాల్ పాల్గొన్నారు.కాలనీల అధ్యక్షులు కర్ణకోట నరేష్, అమడపురం కృష్ణ గౌడ్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, గిరిబాబు, యెన్నం కిష్టా రెడ్డి (కాలనీ అధ్యక్షుడు), వై. భీమ్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి), అమడపురం రాజు గౌడ్, టి. మనీ, శ్రీ హర్ష, నారీమల్ల శ్రీనివాస్, పర్వతయ్య, శ్రీనివాస్ రెడ్డి, నారా శ్రీశైలం, పవన్ కుమార్, తిరుపతయ్య, కిట్టు, శివ, రమేష్ బాబు, బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, రామ్ రెడ్డి, తిరుమలయ్య, వెంకట్, చారి, హేమ్లా నాయక్, శేఖర్ తదితరులు హాజరయ్యారు.పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ పూజలు, పూర్ణాహుతితో ముగిశాయి.

# సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలి



కోదాడ : ఆగస్టు 06 (తెలంగాణ పత్రిక )



ఇంటర్మీడియట్ చదివే సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండి స్నేహపూర్వకంగా మెలగాలని కోదాడ పట్టణానికి చెందిన ఎస్ ఆర్ ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. కాలేజ్ కు చెందిన గర్ల్ క్యాంపస్ లో బుధవారం జూనియర్ ఇంటర్ విద్యార్థులకు సీనియర్ ఇంటర్ విద్యార్థులు ఫ్రెషర్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసి కొత్తగా కాలేజ్ లో ప్రవేశించే విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సీనియర్స్, జూనియర్స్ మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేందుకు ఫ్రెషర్ పార్టీ లు తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ(జీ వీ), పలువురు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం

కరీంనగర్ టౌన్, రాపాక శంకర్, ఆగస్టు6(తెలంగాణ పత్రిక)





కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఈనెల 7, 8 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7:30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6:30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతోఅలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగునీరు, పెండల్స్, కూలర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాల గోడ పోస్టర్ ఆవిష్కరణ

పాలకవీడు మండలం : ఆగస్టు 6 తెలంగాణ పత్రిక



పాలక వీడు మండలం మూసి ఒడ్డు సింగారం లో కంఠమహేశ్వర సురమాంబ గుడి ముందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జై గౌడ్ సంఘం జాతీయ ఉప అధ్యక్షులు నారగోని శంకర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ గోడ పోస్టర్ని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ కళ్ళు గీస్తే ఏమొస్తుంది కొడితే గోల్కొండ కిల్లాని కొట్టాల నే లక్ష్యంతో కేవలం 12 మంది సైన్యంతో మొదలుపెట్టి 12వేల సైన్యాన్ని తయారు చేసుకొని మొగులు సామ్రాజ్యాన్ని అష్టగతం చేసుకొని గోల్కొండ కిల్లాని 7 నర నెలల పాటు ఏలి 21 కోటల్ని కట్టించి ఘనత సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ అని కొనియాడారు జై గౌడ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తారీకున హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న మన్నారు నీ ఉత్సవాలకి అన్ని రాష్ట్రాల గౌడ ప్రజా ప్రతినిధుల తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు గౌడ బంధువులందరూ తప్పకుండాహాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ జై గౌడ్ సంగం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు రామకృష్ణ గౌడ్ జై గౌడ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్ జై గౌడ సంఘం హుజూర్నగర్ టౌన్ యూత్ అధ్యక్షులు నారగోని రఘురామకృష్ణ గౌడ్ నేరేడుచర్ల మండలయూత్ అధ్యక్షులు కాసాని నాగరాజు గౌడ్ పెద్ద గౌడు కాకునూరి సైదులు గౌడ్ రావుల కోటయ్య గౌడ్ రావుల కొండల గౌడ్ పులి వెంకన్న గౌడ్ కందిమల్ల కోటయ్య గౌడ్ చిత్తలూరి సోమరాజుగౌడ్ అంతటి సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో మహిళకు గాయాలు

కామారెడ్డి జిల్లా, ఆగస్ట్ 06 (తెలంగాణ పత్రిక)



బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో సడన్ బ్రేక్ వేయడంతో ఓ మహిళకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఈ సంఘటన జరిగి రెండు రోజులైనా డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లని ఆర్టీసీ ఇన్స్పెక్టర్. కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు %ూా, 25ౖ% 0018 నెంబర్ గల బస్సు మెదక్ నుండి కామారెడ్డి డిపోకు వస్తుండగా కొండాపూర్ గ్రామానికి చెందిన సాకలి విజయ కొండాపూర్ గ్రామం నుండి చిన్న మల్లారెడ్డి గ్రామానికి వెళ్తుంది, బస్సు ఎక్కి టికెట్ కూడా తీసుకుంది. డ్రైవర్ నిర్లక్ష్యంతో సడన్ బ్రేక్ వేయడంతో కండక్టర్ సీటు వెనకాల నిలబడ్డ విజయ ఒకేసారి బస్సు మెట్లపై పడి తీవ్ర గాయాలు కావడం జరిగిందని, బస్సులోఉన్న వారి గ్రామస్తులు బస్ క్రింద పడకుండా చూడడం జరిగిందని, వారి గ్రామసులు తనకు తెలపడంతో వచ్చి అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్కు తీసుకురడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేట్ హాస్పిటల్కు తీసుక వెళ్లాలని చెప్పడంతో, అఖిల హాస్పిటల్కు తీసుకురడం జరిగిందని విజయ కొడుకు సూరజ్ తెలిపారు. ఇట్టి విషయాన్ని డిపో మేనేజర్ గారి దృష్టికి నిన్న చెప్పుదామని వెళ్తుంటే వెళ్లనీయకుండా అడ్డుకున్నారని, ఇంత ఘోరమైన పరిస్థితి ఎవరికి కూడా రావద్దని నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన డ్రైవర్ కండక్టర్ పైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నాను అన్నారు.

# గోవును పూజిద్దాం గోవు హత్యను ఖండిద్దాం

**-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి.**

నర్సంపేట ఆగస్టు 6 తెలంగాణ పత్రిక



ఉరుగ్వే అనే దేశం లో సగటున ప్రతి పౌరుని వద్ద 4 ఆవులు ఉన్నాయి.వ్యవసాయం దృష్ట్యా ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఆ దేశం నిలుస్తుంది.అది కేవలం 33 లక్షల జనాభా గల దేశం కానీ వారి వద్ద 1 కోటి 20 లక్షల ఆవులు వుంటాయి. ప్రతి ఒక్క ఆవు చెవికి ఎలక్ట్రానిక్ చిప్ బిగించి ఉంటుంది. దాని కారణంగా ఆ ఆవు ఎక్కడ ఉందో గమనించ వచ్చు. ఆ దేశం లో రైతు యంత్రం ద్వారా పంటను కోస్తు ఉండగా ఆ యంత్రం మరో పక్కన ఆ ధాన్యం యొక్క పరిమాణం స్క్రీన్ పై కనిపిస్తుంది. ఆ పరిమాణం ఆధారంగా రైతు ప్రతి చదరపు మీటరు కు ఎంత పంట పండిందో స్వయంగా విశ్లేషణ చేసుకుంటాడు. 2005 వ సంవత్సరంలో 33 లక్షల జనాభా గల దేశం 99 లక్షల మంది కి సరిపడేంత పంట పండించింది. నేటి రోజున 2 కోట్ల 80 లక్షల మంది కి సరిపడేంత పంటను తీస్తుంది. ఉరుగ్వే దేశం యొక్క ఈ ప్రగతి వెనుక పశు పోషకులు రైతుల శతాబ్దాల తరబడి చేసిన పరిశోధన ఉన్నది.వ్యవసాయాన్ని గమనించడం కోసం 500 మంది వ్యవసాయ రంగ నిపుణులు పనిలో ఉన్నారు వీరు డ్రోన్స్ సెటలైట్ ద్వారా రైతులను గమనిస్తూ ఉంటారు వారు సూచించిన ప్రకారమే రైతులు తమ పనులు కొనసాగిస్తుంటారు. అనగా పాలు పెరుగు నెయ్యి వెన్న తో పాటు వారి జనాభా కు ఎన్నో రేట్లు పంటలు పండించడం, అందుకే పాలు పెరుగు నెయ్యి వెన్న ధాన్యాలు ఎగుమతి చేయబడతాయి ప్రతి రైతు లక్షల్లో ఆదాయం పొందుతాడు.. ఒక రైతు కనీస ఆదాయం ప్రతి నెలకు 120000 రూ.అనగా సంవత్సరానికి 190000 డాలర్లు ఆ దేశం యొక్క జాతీయ చిహ్నం సూర్యుడు, జాతీయ ప్రగతి చిహ్నం ఆవు గుర్రం, ఉరుగ్వే లో ఆవును చంపితే వెంటనే మరణ శిక్ష అనే చట్టం.. ఈ ఆవును ప్రేమించే దేశం అభినందనీయమై నది.. ముఖ్యమైన విషయమేమిటంటే ఈ గో సంపదంతా భారతీయ సంతతికి చెందినది, వీటిని 'ఇండియన్ కౌ ' అని సంబోధిస్తూ ఉంటారు. బాధాకరమైన విషయమేమంటే భారత దేశం లో గో హత్య జరుగుతుంది కానీ ఉరుగ్వే లో గో హత్యకు మరణ శిక్ష అనే చట్టం ఉంది.... మనం వ్యవసాయ దేశమైన ఉరుగ్వే నుండి ఏమైనా నేర్చుకోవచ్చా? సురభి గో మాతకు వందనాలు..జై గోమాత ...జైజై గోమాత....ఈ దేశ విధానం చూసైనా మన దేశం

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది పుట్టినరోజు వేడుకలు

**-యువత బిఆర్ ఎస్ కు మద్దతుగా నిలబడాలి**

**-నల్లబెల్లి బస్టాండ్ సెంటర్ లో బిఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పెద్దన్న బర్త్ డే సంబరాలు**

**-టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసిన మాజీ జడ్పీటీసీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి**

నల్లబెల్లి ఆగస్టు 6 తెలంగాణ పత్రిక





తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట అభివృద్ధి ప్రదాత, నల్లబెల్లి ముద్దుబిడ్డ తెలంగాణ భవిష్యత్ కు సూచిక, వర్తమాన రాజకీయాలకుఅతీతుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నల్లబెల్లి బస్టాండ్ సెంటర్ లో మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే విఫలం చెందిందని రాబోయే ప్రభుత్వం బిఆర్ ఎస్ పార్టీ దే అన్నారు.. ఇందుకు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టి బుద్ది చెప్పాలన్నారు.. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి ,మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జ్ ఇంగ్లీ శివాజీ,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, యూత్ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు..

# దీక్షలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 6 (తెలంగాణ పత్రిక)

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం రోజున వన్ వాయిస్ వన్ విజన్ యునైటెడ్ బీసీ ధ్వనితో 42% బీసీ కోటా కోసం కాంగ్రెస్ పార్టీ పోరుబాట అనే నినాదంతో నిర్వహిస్తున్న సామూహిక నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తో అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ శాసనసభ్యులు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.